
గురువులు

# త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి చరిత్ర



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

“ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్” ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


“ మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి “

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

LIBRARY
ACADEMY OF SANSKRIT RESEARCH
MELKOTE-571 431

శ్రీమతే రామానుజాయనమః

# శ్రీ శ్రీ శ్రీ
# త్రిదండి శ్రీమన్నారాయణరామానుజ జీయరుస్వామివారి పవిత్ర జీవిత చరిత్రము

(గురువంశమహాకావ్యే షష్ఠస్సర్గః)

గ్రంథకర్తా

**శతావధాని**

**శ్రీ ఉ. వే. శ్రీమాన్ శిరిశనగళ్ కృష్ణమాచార్యులు**

సంస్కృతపాఠశాలా మాజీ ప్రధానాధ్యాపకులు

కోరట్ల

ప్రకాశకులు —

**శ్రీమదుభయవేదాంతాచార్యపీఠము**

**1982**

మూల్యము :- రూ. 5-00

55

# కృతజ్ఞతానుసంధానము

క ఉత్తమశ్లోక గుణానువాదాత్
పుమాన్ విరజ్యేత వినా పశుఘ్నాత్

(పుణ్యపురుషుల కథలకు కరుగని హృదయము కటికవానికి మాత్రమే కలదు.)

ఉత్తమపురుషులసచ్చరిత్రను వర్ణించుకావ్యము మహా కావ్యముగా పరిగణింపబడును. రత్నములకు కాంతివలనను, పువ్వునకు పరిమళమువలనను వెల చెల్లునట్లు పురుషుల కుత్తమగుణములవలననే లోకమున నాదర మతిశయించుచుండును. గుణములకు నుత్తమత్వమనగా నవి ఐహికాముష్మికాభ్యుదయమున కాలంబన మగుటయే. అట్టివి- ఉత్తమకులమున బుట్టుట, తులసికి పరిమళమువలె నవి సహజగుణములగుట, స్వార్థములేని పరార్థప్రీతి, అతిమానుష సత్కార్యముల నారంభించి విఘ్నములకు భీతిల్లి విడువక కొసవరకు సాధించి విడచుట, దీనులయెడ దయ. ఆధ్యాత్మికవిద్య నుతానభ్యసించి యితరులను ప్రేరేపించి సమస్త సహాయసంపత్తిలో నధ్యయనము చేయించుట, స్వయముగ ప్రవర్తించువారికి సకల సౌకర్యములను కలిగించుట, అందరితేరినవారినాదరించుట గోబ్రాహ్మణ హితార్థమై ప్రవర్తించుట, భగవద్భాగవత కైంకర్య నిరతి, అధర్మమును నిర్మూలించుట, ధర్మమును స్థాపించుట, తానవలంబించిన సంప్రదాయాభివృద్ధికై తన జీవితము నంకితమొనర్చుట, మనోవాక్కాయముల కేకరూపత, మృదుస్మిత పూర్వభాషిత్వము. అన్యకాంతల యందు మాతృభావము, అసత్యమున జుగుప్స, సత్యనిరతి, మట్టిబంగారులపట్ల సమదృష్టి, నిష్కలబ్రహ్మచర్యము, ఆజన్మగార్హస్థ్యము, బాహ్యాభ్యంతర శుచిత్వము, విషయవిరక్తి, ఉత్తమాశ్రమపత్తి మొదలగునవి.

ఇట్టి మహాత్ము లేకోటికో యొక్కరుండుట యరుదు. ఉన్నను పండితులసూయపడక వారి సద్గుణములను లోకమున కెఱింగించుట దుర్లభము ఎఱింగింపదలచినను ఉచితరీతిని నిబంధించుట దుశ్శకము.

ఇట్టి లోకోత్తరులగు మహాత్ముల సచ్చరిత్రను ఉన్నదాని నున్నట్లు లోకమునకెఱుకపరచినచో దాని నాదర్శముగా నుంచు కొని బుద్ధిమంతులెందరో తరించుట కవకాశమేర్పడును,

మన భాగ్యవశమున నిట్టి మహాత్ములు మన సమకాలీనులై యవతరించి మనతో కలసి మెలసి వర్తించు భాగ్యము మనకబ్బినది. వారి సచ్చరిత్ర నింతకాలమునకు పై రీతిని యథార్థముగా వర్ణించు కవిపుంగవులను బడయగలిగితిమి. వారికి మనమెంతో కృతజ్ఞులమై యున్నాము. ఈ సత్యమునంతయు నీ సత్కావ్యమును పఠించు భాగ్యశాలలు గమనించి యానందింపక మానరు.

శతావధాని శ్రీ. ఉ. వే. శ్రీమాన్‌శిరిశనగళ్ కృష్ణమాచార్య స్వామివారి గ్రంథమును పరిశీలనకును ఆమోదమునకును శ్రీరంగం శ్రీశ్రీశ్రీ జీయరుస్వామివారికిని శ్రీమాన్ కవిరత్న గు. రామాను జాచార్యస్వామి వారికిని పంపించి నన్నును పరిశీలించి పీఠికను వ్రాయనాదేశించిరి. నేనీగ్రంథము నామూలాగ్రము చదివి కొంత భాగము శ్రీమాన్ జీయరుస్వామి వారికి వినిపించితిని. ఇందు స్వభావోక్తులేగాని అతిశయోక్తియొక్కటియును లేకుండుటచే నేను ఆమాత్రమైనను వినిపించుటకు సాహసించుట, శ్రీవారు వినుట తట స్థించినది. వారును శ్రీ శతావధానిస్వామివారి యథార్థోక్తికిని శైలి కిని నాతోపాటుగ విని సంతోషించిరి. నేను వెంటనే శ్రీ శతావధాని స్వామివారికి ఆంధ్రానువాదమొనరించిన యీ యాఠవసర్గను మాత్రము అచ్చువేయు ప్రయత్నము చేయుదురని తెలుపుచు వ్రాత ప్రతిని వారికి పంపితిని. వారనతికాలములోనే శ్లోకములకాం ధ్రానువాదమొనరించి అచ్చునకు వీలుగా వ్రాసిపంపిరి.

ఈ గ్రంథము పలుమారులు ప్రచురింప బడవలసివచ్చునని తలంచి వెల స్వల్పముగా నుంచబడినది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వామివారి ప్రియశిష్యులు భక్తులు. అందరును యీ సద్గ్రంథమును బడసి నిత్యానుసంధాన మొన రింతురని నేను గట్టిగ నమ్ముచున్నాను.

ఇందు శ్రీవారి చరిత్రలోని మొదటిభాగము. వ్రాయుసరికి వారి చరిత్ర ఎంతవరకు లోకప్రసిద్ధిని గాంచిన అంతమాత్రమే రచింపబడి ప్రకటించబడినది. రెండవ భాగమిప్పుడు నూతనముగా రచించబడి ఇందులో చేర్చబడినది. ఈకవిపుంగవుల రచనలోగల వైలక్షణ్యమేమనగా వీరు వారి స్వగృహమున నుండియే, దగ్గరనుండి సావధానముగా చూచినవారికన్నను అతి విశదముగా శ్రీవారి సమస్త సత్కార్యములను ఒక్కవిషయము నైనను విడువక శ్రీవాల్మీకి తన కుటీరము నందుండియే బ్రహ్మయొక్క వరబలముచే శ్రీరామ చరిత్రము నంతను 'హసితం భాషితంచైవ' అనునట్లు ఎట్లు సవిస్తరముగా వర్ణించెనో అటులనే వీరును శ్రీవారి చరిత్రను వర్ణించుట మహదాశ్చర్య సంధాయక విషయము. 'రవికాంచని దానిని కవికాంచు' నను లోకోక్తి వీరిపట్ల నిత్యసత్యమై విలసిల్లుచున్నది. నాకీరచన ఎంతగనో ఆశ్చర్యజనకమగుచున్నది. శ్రీశ్రీశ్రీ జీయరుస్వామివారి జననావధి పరమపదదశవరకును సవిస్తర చరిత్ర నెఱుంగ గోరు వారి కింతకు మించిన ఆధార గ్రంథమెచ్చటను లభించదు. ఈ గ్రంథము శ్రద్ధాభక్తి పురస్సరముగా నిత్యపారాయణ గావించదగినది. దీనిని సమగ్రముగ ననుసంధించి యుపగత మొనరించుకొనువారి ప్రవృత్తి సత్వరమాధ్యాత్మికమార్గమును బట్టి లోకకళ్యాణపరముగ పరివర్తించుననుట కేమియును సందేహము లేదని నాదృఢ విశ్వాసము.

ధన్యోఽయం మహాకవిపుంగవః

ఇట్లు
భాగవతవిధేయుడు
గోపాలదాసుడు

THE ACADEMY OF SANSKRIT RESEARCH
...431.
(KARNATAKA STATE)
Accn. No. ........................

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ శ్రీ శ్రీ

# త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామినాం చరిత్రే

## ప్రథమ భాగః

శ్రీమతే రామానుజాయనమః



# శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య
# త్రిదండి శ్రీమన్నారాయణరామానుజ జీయరుస్వామి
# చరిత్రము

శ్రీమత్త్రిదణ్డినారా
యణరామానుజ సంయమీన్ద్ర వృత్తమ్।
వృత్తం పురతః కృత్వా
కావ్యం రచయామ్యద్య *సుబహువృత్తమ్॥

పూర్వం శ్రీగురు వంశకావ్యమఖిలం శ్రీసౌమ్యజామాతృస
చ్చారిత్రాంత మశేషలోకవిదితం తత్పంచసర్గాత్మకం।
శ్రీనారాయణరామసోదరయుతే ర్దివ్యప్రభావాత్మకం
షష్ఠం సర్గ మథో లిఖామి మహతా ప్రేమ్ణా చ సంప్రేరితః॥

శ్రీనారాయణరామసోదరమునే రంశావతారాత్మతాం
జ్ఞాత్వా తద్విభవాత్తదీయచరితం ప్రత్యక్షతస్సర్వతః
దృష్ట్వాకించిదిదంవదామి గురువంశాఖ్యే చకావ్యేఽధునా
సర్వంవక్తు మశక్యమేవమహతాంవృత్తంతులోకాతిగమ్॥

పూర్వాచార్యపరంపరాసుచరితం పూర్వార్యసూక్తిక్రమాత్
కావ్యేస్మిన్ విషయీకృతం నహి మయా దృష్టం విశిష్టంత్విదమ్
ప్రత్యక్షీకృతమక్షరాక్షర మతస్తథ్యం చ పథ్యం హి నః
నైవాత్రాతిశయోక్తిరస్తి చరితే స్యాన్న్యూనసూక్తిః పరమ్॥

---

* సుబహువృత్తమ్=సుందరబహుళచ్ఛందోవృత్తసహితమ్.

# శ్రీమన్నారాయణరామానుజ జీయరుస్వామివారి చరిత్రము 3

ప్రత్యక్షముగా జరిగిన శ్రీత్రిదండి శ్రీమన్నారాయణరామానుజ జీయరుస్వామివారి చరిత్రను ప్రేమచే ననేకఛందోవృత్తముల తోఁ గావ్యరూపముగా రచించుచున్నాము. 1

పూర్వము గురువంశ మహాకావ్యము శ్రీశఠగోపుల మొదలు వరవరముని చరిత్రవరకు నైదుసర్గలతో వ్రాయబడినది. అది యందరికి తెలిసినవిషయము. ప్రస్తుతము శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వామివారి చరిత్రతో గూడిన యారవసర్గము స్వామి పైఁగల భక్తిచేఁ బ్రేరితుడనై వ్రాయుచున్నాను. 2

శ్రీమన్నారాయణరామానుజ జీయరు స్వామివారిని వారి వైభవమువలన వంశావతారముగా నెరింగి వారిచరిత్ర నంతట ప్రత్యక్షముగా జూచి యిప్పుడీచరిత్రమును గురువంశకావ్యములో కొంతవ్రాయుచున్నాను, లోకాతీతమైన మహాత్ముల చరిత్రముల సంపూర్ణముగా నుడువుట కసాధ్యముకదా. 3

ఈకావ్యమున పూర్వార్యచరిత్రము పెద్దలువ్రాసిన గ్రంథములలోని సూక్తులవలన గ్రహించి వ్రాయబడినది గాని చూచి కాదు: ఇది యట్లుకాక ప్రతివిషయము చక్కగాచూచి వ్రాయబడినది. కావున దీనికి వైలక్షణ్యము కలదు. మఱికిది సత్యమైనది, హితకరమైనది. 4

శ్రీసౌమ్యజామాతృమునీన్ద్రశిష్యాః
పశ్చాత్త్వధీతామలసూత్రభాష్యాః ।
మతప్రచారం సుజనై రదూష్యాః
ముదావ్యతన్వన్పరితో గతేర్ష్యాః ॥ 5

వానాద్రిరామానుజసూరి ముఖ్యాః
యతిప్రవీరా స్త్వితరే గృహస్థాః ।
విద్వద్వరా వాదిభయంకరాద్యా
యతీశసిద్ధాన్త నిబద్ధదీక్షాః ॥ 6

విశిష్టాద్వైత సిద్ధాన్త బద్ధకౌతూహలాః పరం ।
రురుధుర్దుర్మతవ్యాప్తిం ప్రతివాదిభయంకరాః ॥ 7

వరవరమునిశిష్యా స్స్వ స్వవంశక్రమేణ
గురుపదమధిరూఢాః కుర్వతేస్మ ప్రచారమ్ ।
నిగమశిఖరయుగ్మజ్ఞాననిష్ఠావరిష్ఠాః
కతిపయదివసేషు స్వార్థముత్సృజ్య పూర్వమ్॥ 8

తదన్యేఽపి మఠాధీశా విశిష్టాద్వైత పారగాః ।
విద్వాంసస్తత్రతత్రస్థా వితేను ర్మతపద్ధతిమ్ ॥ 9

కాలే గతే కలేర్దోషా దభవన్ భారతావనౌ ।
పరమార్థదృశా హీనాః *పరమార్థేహయా జనాః ॥ 10

ఆచార్యవంశ్యాః క్రమశోఽనభిజ్ఞా
స్స్వాచార మాత్మీయమతప్రచారమ్ ।
పరిత్యజంతః పరితశ్చరంత
స్స్వీకుర్వతే స్వా*ర్థధియా పరార్థమ్ ॥ 11

---

* పరమార్థేహయా=ఉత్కృష్టప్రయత్నే నేతి విరోధపరిహారః.

శ్రీ మణవాళమహామునుల యనంతరము వారి శిష్యులు శ్రీభాష్యమును చక్కగా నభ్యసించి సుజనులచే గౌరవింపబడుచు పరస్పరమసూయాభావములు లేక విశిష్టాద్వైత మత ప్రచారమును జేయుచుండిరి. 5

అందులో వానమామలై రామానుజజీయరు మొదలగు యతీశ్వరులు, మరికొందరు శ్రీప్రతివాదిభయంకరం అణ్ణన్ మొదలగువారు గృహస్థులు. వీరందరు మహావిద్వాంసులు శ్రీభగవద్రామానుజ సిద్ధాన్తమును నిలుపుటయందు దీక్షను బూనినవారు. 6

వీరు ప్రతివాదులకు భయంకరులై విశిష్టాద్వైతసిద్ధాన్తమున బద్ధకుతూహలులై దుర్మతములు వ్యాపించకుండ నడ్డగించిరి. 7

గృహస్థులైన వరవరమునిశిష్యులు కొంతకాలమువరకు నుభయవేదాన్తముల నధికరించి జ్ఞానానుష్ఠానసంపన్నులై వంశపరంపరగా నాచార్యపీఠముల నలంకరించుచు స్వార్థమును వదలి మత ప్రచారము నొనరించుచుండిరి. 8

యతులైనవారు విద్వాంసులై విశిష్టాద్వైత సిద్ధాన్తమును సంపూర్ణముగా నెరింగినవారే మఠాధిపతులై రామానుజ మతవ్యాప్తి నొనరించుచుండిరి. 9

కొంతకాలము గడచిన పిమ్మట కలి దోషమువలన భారత భూమిపై జనులు విశేషముగా ద్రవ్యార్జనా తత్పరులై పరమార్థ దృష్టి లేనివారైరి. 10

ఆచార్యవంశములలోఁ బుట్టినవారు కాలక్రమముగా విద్యావిహీనులై తమకాచారమైన మత ప్రచారమును వదలి కేవల స్వార్థమునకై పరుల ద్రవ్యమును స్వీకరించుచుండిరి. 11

కమఠా ఇవ తే మఠాధిపా
స్స్వమఠాకుంచితవృత్తయోఽభవన్ ।
కలిదోషమషీమలీమసే
సుజనే నాస్తికతా స్థితాఽభవత్ ॥ 12

ప్రభుతా సమతాఽను సంగతా
జనతాయాం గురుశిష్యవృత్తితా ।
క్వ గతా ను పదార్యసమ్మతా
మతసంబంధవిశేషనిశ్చితా ॥ 13

యోగిన శ్శాస్త్రవిజ్ఞానయోనినశ్చ దివం గతాః ।
తద్వంశ్యా రాజకీయాగ్రోద్యోగినో భోగినోఽభవన్ ॥ 14

లక్ష్మీపతి స్స్వమతలోప మవేక్ష్య శేషం
స్వాత్మావిశేష మిదమహ తమాదిశేషమ్ ।
బద్ధా న్సముద్ధర పున ర్భువి జాయమానో
మానోచిత [illegible] చిదీశ్వర తత్త్వ విత్త్వమ్ ॥ 15

షర్రై కదా బాహ్యకుదృష్టివాదైః
శూన్యీకృతే మామకభూతియుగ్మే ।
రామానుజార్యాభిధయాఽవతీర్ణో
మాం చక్రిథాఽవాప్తవిభూతియుగ్మమ్ ॥ 16

పునరపి కలిదోషాద్దూషితే వేదమార్గే
వరవరముని రూప స్సంప్రదాయప్రవృత్తః ।
సువిశదమతనో త్త్రయ్యంతయుగ్మప్రచారాత్
శ్రుతివిదిత విశిష్టాద్వైత సిద్ధాన్త వృద్ధిమ్ ॥ 17

---

*అర్థధియ = స్వప్రయోజనముద్దిశ్య

మతాధిపులైన యతులు తాబేళ్ళవలె తమ తమ మతములం లోనే సంకుచించుకొని ప్రచారములను మానుకొనిరి. సుజనసు కలిదోషమను మసిచే మలినమయ్యెను. అందువలన నాస్తికత్వము స్థిరపడెను. 12

ప్రభుత్వము మతవివేచనము లేక సర్వసమత్వ దృష్టిలోనికి వచ్చెను. జనసంఘములో మతసంబంధ విశేషమును సూచించు చున్న యార్యసమ్మతమైన గురు శిష్య భావ మెక్కడికో వెడలి పోయెను. 13

యోగులును శాస్త్రవిజ్ఞానము కలవారును పరలోకగతులైరి. వారి వంశమున జనించినవారు గొప్ప రాజకీయోద్యోగులై భోగ లాలసులైరి. 14

అప్పుడు శ్రియఃపతి తన విశిష్టాద్వైత మతలోపము నవలో కించి తన కాత్మతుల్యుడైన శేషు నవలోకించి యీ విధముగా నుడువదొడంగెను. అనంత! చిదచిదీశ్వరుల తత్త్వమును చక్కగా దెలిసిన నీవు మరల భూమిపై నవతరించి గౌరవనీయుడవై బద్ధుల నుద్ధరింపుము. 15

పూర్వమున ఒకతఱి వేదబాహ్యులగుకుదృష్టుల వాదముచే నా యుభయవిభూతులు శూన్యముగాఁజేయఁబడుచుండగా రామా నుజులను పేరుతో నవతరించి వారికువాదములను ఖండించి నన్ను భయవిభూతినాథునిగాఁజేసితివి. 16

మఱి కొంత కాలమునకుఁ గలిదోషముచే వేదమార్గము దూషింపఁ బడుచుండగా వరవరమునిరూపమున నవతరించి సంప్ర దాయ ప్రవర్తకుఁడవై యుభయవేదాన్తప్రచారమువలన వేదప్ర సిద్ధమైన విశిష్టాద్వైత సిద్ధాన్తము నభివృద్ధి గాంచితివి. 17

భూయోఽధునా త్వమవతీర్య కలిం విజిత్య
శ్రీరామనామ విభవాన్మదనుగ్రహేణ ।
ఉపేత్య శీతనగ మార్యజనై రుపేతో
వాప్తిం కురుష్వ నిగమాన్త యుగస్య లోకే ॥ 18

ఇతి రమాపతినా గదితోఽహిరా
ట్స్వకలయా కలయా జనితుం క్షితౌ ।
వ్యతనుతాత్మని నిశ్చయ మాదరా
ద్ధర విలోల ఫణావళిమండలః ॥ 19

తదను దనుజవైరి శ్రీధరో భూధరేఽస్మిన్
నిహిత సకలభారో భూరమాసంగతోఽసౌ ।
*నిగమమయవిచారో నిర్విచారో బభూవ
ప్రియసుత ధృతరాజ్యః పూజ్యమానః పితేవ ॥ 20

శ్రీవేంకటేశాశ్రితశీర్షదేశే
శ్రీభారతాంబాహృదయావిశేషే।
ఆంధ్రప్రదేశే విదుషాం నివాసే
శ్రీకాకినాడాఖ్యపురీ చకాస్తి॥ 21

తత్రత్యవంగీపురమంగయార్యాత్
చూడాంబికాయాం సుకృతాతిరేకాత్।
బభూవ పుత్రః ప్రభయా విచిత్రో
దినోదయాత్ప్రాగ్వదిశీవ మిత్రః॥ 22

---

భూధరే=శేషే. *నిగమమయేన=వేదమయేన, వినా=పక్షిణా-గరుడేన చరతీతి తదుక్తిః, విచారో దుర్విచార ఇతి విరోధః అనేన అర్థేన పరిహృతో భవతి జగద్రక్షణచింతాముత్సృజ్య స్వేచ్ఛయా గరుడారూఢస్సన్ చరతీతి భావః—

తిరిగి యిప్పుడు నీవవతరించి నాయనుగ్రహమున నా సేతు హిమాచలము భారతజనులతోఁగలసి లోకమున నుభయ వేదాన్త ముల వ్యాపి ని గావింపుము. 18

ఇట్లు శ్రియఃపతిచే నియమింపఁబడిన యాదిశేషుఁ డంగీకార సూచకముగా నించుకతలయూపి తనసంపూర్ణకళలతో భూమిపై నవతరించుటకు మనస్సులో నిశ్చయించుకొనెను. 19

పిమ్మట రమాపతి యాశేషునిపై జగదుజ్జీవనభారమునుంచి ప్రియసుతునిచే వహింపఁబడిన రాజ్యభారము కలిగి పూజింపఁబడుచున్న తండ్రివలె శ్రీదేవిని భూదేవులతోకలసి నిశ్చింతుడై జగద్రక్షణచింతదేరి వేదస్వరూపుఁడగు గరుడునధిరోహించి యథేష్టముగా సంచరించుచుండెనని భావము 20

సిరులఁజెంపారుచున్న భారతాంబకు హృదయస్థానమై శ్రీవేంకటేశ్వరుని శిరమున ధరించి పండితులకు ఉనికిపట్టైన యాంధ్రప్రదేశమున కాకినాడయను పట్టణము విరాజిల్లుచున్నది. 2

అచ్చట నివసించిన పంగిపురం మంగయార్యులవలన చూడమ్మ యందు వారిపుణ్యవశమున దివసారంభమువలన తూరుపుదిక్కునందు సూర్యునివలె విలక్షణ కాంతి కలిగిన పుత్రుడు కలిగెను. 22

*చంద్రత్రినాగవిధుశౌకశరత్సమాంశే
సౌమ్యాబ్దకే నభసి చోత్తర భాద్రఋక్షే
జాతో హ్యనంతకళయామలయా సుతోయం
శ్రీర్వేంగళార్యశుభనామయుతో బభూవ॥ 23

చిక్కమట్టికులోత్పన్న కృష్ణమాచార్య భార్యయా
లక్ష్మీనర్సాంబయా పశ్చాచ్ఛ్వకృతః ప్రాకృతోయథా॥ 24

అవాప్య దత్తపుత్రత్వ మనఘోఽయం కుమారకః।
శ్రీమన్నారాయణాచార్య నామ్నా విలసితోఽభవత్॥ 25

అకలుషమతిరేష భాషమాతో
ముదమతనోత్స్వజనస్య బాలభావే।
*శుగవటనిపతజ్జవోద్దిధీర్షు
*శ్శుకవటనామకవంశపావనోఽభూత్॥ 26

నారాయణార్యో మధురాం ప్రవిష్టో
బాల్యే *త్వవాచీ మపఠత్తదానీమ్।
ఆద్యాదశాబ్దాగమ మాంగ్లభాషాం
తాంద్రావిడీం వాచ మథాదరేణ॥ 27

తతస్స మేధానిధి రాత్తమూరు
గ్రామే తు కావ్యాన్యపఠత్తదానీమ్।
విశిష్య గీర్వాణవిదాం వరిష్ఠో
బభూవ హృష్టశ్చ గురూపదిష్టః 28

---

* చంద్ర = 1 త్రి = 3 నాగ = 8 విధు = 1. అంకానాం వామతో గతిః
1831 శాలివాహనశకే

** శుక్ = దుఃఖమేవ. అవటః = గర్తమ్ + శుకవటః = చిలుకపల్లి

అసూఁతుడు పదునెనిమిదివందలముప్పదియొక్కటి శాలివాహనశకవర్షంబున సౌమ్యనామ సంవత్సరశ్రావణమాసమున నుత్తరాభాద్ర నక్షత్రమున విమలమై (అనంతకళచే) అస్తములేని కాన్తిచే శేషాంశచే నవతరించి మొదట తిరువేంగళాచార్యులను శుభనామము నొందెను. 23

పిదప చిలుకమఱ్ఱికృష్ణమాచార్యుల భార్యయగు నర్సమ్మగారిచేఁ బ్రాకృతుఁడువలె దత్తపుత్రుఁడుగా స్వీకరింపబడి శ్రీమన్నారాయణాచార్య లను పేరు నొందెను. 24, 25

ఈబాలుఁడు కలుషములేని బుద్ధికలిగి బాల్యమున ముద్దుమాటలు మాటాడుచు, బంధువులకు సంతసమును కలిగించెను. దుఃఖమను గోతిలోఁ బడిన జనుల నుద్ధరించుటకై చిలుకమఱ్ఱియను వంశమునకుఁ బవిత్రుఁడయ్యెను. 26

శ్రీమన్నారాయణాచార్యులు బాల్యమున దక్షిణ మధురకు వెడలి యచ్చట పండ్రెండుసంవత్సరముల వయస్సువఱకు నాంగ్లభాషను ద్రావిడభాషను ఆదరమునఁజదివిరి. 27

పిమ్మట మేధానిధియగు శ్రీమన్నారాయణాచార్యులు ఆర్తమూరను గ్రామమున కావ్యములఁజదివిరి. అప్పుడు గురువుచేఁజక్కగా బోధింపబడి గీర్వాణ భాషావేత్తలలో శ్రేష్ఠులైరి. 28

మండపేటమహాగ్రామె న్యాయప్రకరణాదికమ్।
పఠిత్వా శాస్త్రమర్యాదాః జ్ఞాతవాన్ప్రీతమానసః॥ 29

శ్రీమన్నారాయణార్యోయ మపఠత్తర్కసంగ్రహమ్।
తుని శ్రీరంగవిదుషాం సన్నిధౌ సన్నిధౌ తదా॥

తదాఽసీత్సంగమోఽత్ర. కం. గోపాలాచార్యసూరిణా।
శ్రీమన్నారాయణార్యస్య భావ్యభ్యుదయసూచక॥ 31

గోపాలనారాయణవర్యయోశ్చ
స్నేహః ప్రగాఢోఽభవదాత్మయోగాత్।
యోగేన లోకోద్ధరణాయ పశ్చా
న్నారాయణస్యేవ నరస్యపూర్వమ్ ॥ 32

నారాయణాచార్యవరోఽథ హృష్ట
స్స్వాధ్యాయిభి రాజమహేంద్రపుర్యామ్।
గోపాలవర్యేణ చ తర్కశాస్త్రం
పపాఠ శాస్త్రజ్ఞగురోస్సమీపే॥ 33

నవమాబ్దే చ వివాహో జాతో నారాయణార్యస్య పూర్వమ్।
సత్కులజాయా జాయా హా హా హ్యాహ్యలరుమేలుమంగాసీత్ 34

శిష్టాచారసమన్వితా సువసనాభక్తిః ప్రియా సా సతీ
తుష్ట్యై పుత్రత్రయం క్రమేణ తనయామేకాం ప్రసూతా తతః
దిష్ట్యా మోహవిరుద్ధయా గుణనిధేర్నారాయణార్యస్య త
స్యాష్టావింశతిహాయనే వయసి తం త్యక్త్వా విముక్తిం గతా॥ 35

---

అవాచీం — దక్షిణాం

మండపేట యను గ్రామమున న్యాయప్రకరణములంజదివి సంతుష్ట మనస్కులై శాస్త్రమర్యాదల గుర్తెఱింగిరి 29

శ్రీమన్నారాయణాచార్యులు సజ్జనులకు నిధివంటి తునిశ్రీ రంగాచార్యుల సన్నిధిలో తర్కసంగ్రమును పఠించుచుండిరి. 30

ఆసమయమున శ్రీమన్నారాయణాచార్యులకు తె. కం. గోపాలాచార్యులతో సమాగమము లభించెను. అది ముందు కలుగబోవు మహాభ్యుదయమునకు సూచకమయ్యెను. 31

తదనంతరము గోపాలనారాయణాచార్యులకుఁ బూర్వము నరనారాయణులవలె లోకోద్ధరణమునకై యాత్మసంబంధమున స్నేహము దృఢపడెను. 32

శ్రీమన్నారాయణాచార్యులు సంతసించి రాజమహేంద్రవరమున సహాధ్యాయులను గోపాలాచార్యులను గలసి శాస్త్రజ్ఞులైన గురువు సమీపమున న్యాయశాస్త్రమును పఠించిరి. 33

అంతకు పూర్వమే శ్రీమన్నారాయణాచార్యులకు తొమ్మిది సంవత్సరముల వయసుననే వివాహము జరిగియుండెను. ఆభార్య మంచి వంశమున బుట్టినది. అలరుమేలుమంగ యను పేరుకలది. 34

ఆమె శిష్టాచార పరాయణురాలగు సుందరిమణి, భర్తకత్యంత ప్రియురాలు, సతీమణి, సంతసమునముండి క్రమముగాముగ్గురు కుమారుల నొకకుమార్తెను కని దురదృష్టవశమున గుణనిధియైన పుట్టి శ్రీమన్నారాయణాచార్యుల నిరువదొపెనిమిదవ వయస్సున వదలి ముక్తి నొందెను. 35

తదాఽద్వితీయోఽభవ దద్వితీయో
భవే విరక్త స్స్వగుణైకరక్తః
పక్తః ప్రజానామభివృద్ధికార్యే
నారాయణార్యో నగతుల్యధైర్యః॥ 36

సరాజకీయోద్యమమధ్యవర్తీ
చకార దేశీయ పటప్రచారమ్।
ప చారుమూర్తిస్స్వగుణానువర్తీ
స్వారాజ్య సంపాదక చక్రవర్తీ॥ 37

హరిజనోద్ధరణే కరుణేరిత
స్తదనురూప గృహాదికనిర్మితౌ।
ప్రకురుతే స్మ ఫలావధి సాదరో
దరవిశేషమశేషజనేషు చ॥ 38

లోకే మానవసేవా మాధవసేవేతి మనసి మన్వానః
నారాయణాచార్యవరో నరహితసేవాసక్తమానసోఽభూత్॥ 39

గోపాలసూరివరసంగమభాగ్యయోగాత్
నారాయణార్యవిబుధః పరమార్థదృష్టిః।
వేదాన్తయుగ్మవిదితాఖిలతత్త్వబోధో
రామానుజార్యకృపయా రమతే స్మ తృప్తః॥ 40

సంత్యజ్య సామాన్యజనానుకూలం
స రాజకీయం యతిరాజకీయమ్
సిద్ధాన్తమాసేతు హిమాలయాంతం
వ్యాప్తం విధాతుం చకమే తదానీమ్॥ 41

అప్పుడు శ్రీమన్నారాయణాచార్యులు భార్యావిహీనులై పర్వతమువలె ధైర్యము నవలంబించి సాటిలేని వారై సంసారమున వైరాగ్యము నొంది సుగుణములయందనురాగముకలిగి ప్రజల యభివృద్ధి కార్యములలో నాసక్తులైరి. 36

సుందరరూపులై సుగుణముల ననుసరించుచున్న యామహాత్ములు రాజకీయోద్యమములోఁ జేరి స్వరాజ్యసంపాదకులలో మేటియై దేశీయ ఖద్దరు వస్త్రముల ప్రచారమొనరించిరి. 37

దయాప్రేరితులై హరిజనోద్ధరణములోఁ బాలుగొని నిలువ నీడలేని హరిజనులకు గృహనిర్మాణములకై దేశసేవాపరాయణు అందరిలో విశేషముగ ఫలించువరకు ప్రయత్నించిరి. 38

లోకమున మానవసేవయే మాధవసేవ యని భావించి శ్రీమన్నారాయణాచార్యులు సామాన్యమానవసేవాసక్తులైరి. 39

పండితులైన శ్రీమన్నారాయణాచార్యులు శ్రీగోపాలాచార్యుల సహవాసభాగ్యమున పరమార్థదృష్టికలిగి మందసాస్థాన పండితులై సుప్రసిద్ధ విద్వాంసులైన రామానుజాచార్యస్వామి సన్నిధిలో శ్రీభాష్యమును, శ్రీగోపాలాచార్యస్వామిసన్నిధిలో భగవద్విషయము నధికరించి వేదాన్త తత్త్వజ్ఞానము కలిగి తృప్తులైరి. 40

అప్పుడు సామాన్యజనుల కనుకూలమైన రాజకీయోద్యమమునువదలి రామానుజార్యదివ్యాజ్ఞారూపమైన విశిష్టాద్వైతసిద్ధాన్త ప్రచారము నాసేతు హిమాలయము జేయనిశ్చయించుకొనిరి 41

గోపాలవర్య సహితేన హితేన తేన
నారాయణార్యవిదుషా విదుషాం మతేన ।
సంస్థాపితాఽఽస్తికజనస్థితయే విశిష్టా-
ద్వైత ప్రచారకసభా చ శుభా తదానీమ్ ॥ 42

అర్త్తమూరుపురే శ్రీమద్వేణుగోపాల సన్నిధిం ।
దివ్యదేశం వ్యతానీత్స ప్రబంధాధ్యయనోత్సవైః ॥ 43

విశిష్టాద్వైతసిద్ధాన్తప్రచారస్తత్రతత్రచ ।
వ్యతనోత్పండితైస్సార్ధం నారాయణబుధోత్తమః ॥ 44

హరితనుమపి రామం దూషయంతో హ్యవాచ్యైః
శ్రుతిపరుషమనిందన్ కేచిదార్యోత్తమం తమ్ ।
తదయి మసహమానో మద్రపుర్యాం తదైవ
ప్రవిశదమకరోత్సామ్రాజ్యపట్టాభిషేకమ్ 45

రామాయణస్య విభవం రఘురామవృత్తం
తన్నామవైభవ మపార ముదారవాచా ।
నారాయణార్యవిబుధ స్సకలేషు తేషు
నారీజనేషు చ వరేషు జఘోష తత్ర ॥ 46

శ్రీరామవైభవమనేకజనేషు సక్తం
వ్యక్తం విలోక్య జనతావినుతాగమోక్తం ।
తన్నిందకా స్సపది తత్ర నిలీయ మూకా
ఘూకా యథా సమభవన్ రవిదర్శనేన ॥ 47

---

“ రామానుజార్యాః = మండపాసంస్థానపండితవరాః నరసాపురగ్రామవాసినః ప్రసిద్ధాః శ్రీభాష్యాచార్యాః, రామస్య = బలరామస్య, అనుజః — గోపాలః—గోపాలాచార్యాః భగవద్విషయాచార్యాః.

ఆసమయమున విద్వాంసులకు సమ్మతులై విద్వాంసులై జగత్తునకు హితకరులైన శ్రీమన్నారాయణాచార్యులచే శ్రీగోపాలాచార్యులతోగలసి యాస్తికజనరక్షణకై శుభావహమైన విశిష్టాద్వైత ప్రచారకసభ స్థాపింపఁబడెను. 42

అర్త్తమూరులోనున్న శ్రీవేణుగోపాలస్వామి సన్నిధిని ద్రావిడ ప్రబంధాధ్యయనోత్సవాదులఁజేయించి దివ్యదేశముగా మార్చిరి. 43

శ్రీమన్నారాయణాచార్యులు పండితులతోఁగలసి యచ్చటచ్చట సభలఁగావించి విశిష్టాద్వైతప్రచారము గావించిరి. 44

అట్టితఱి కొందఱు ద్రావిడసంఘములోఁజేరినవారు భగవదవతారమై యార్యోత్తముఁడైన శ్రీరాముని, చెలవుకుమెగటుగా నిందింపఁదొడంగిరి. శ్రీమన్నారాయణాచార్యులు దాని సహింపలేక మద్రాసులోఁ శ్రీరామసామ్రాజ్యపట్టాభిషేకమొనర్చిరి. 45

అచ్చట నారాయణాచార్యులు రామాయణవైభవమును శ్రీరామ చరిత్రను రామనామవైభవమును మహోదారవాక్కులతోడ స్త్రీపురుషులలో సకలజనులలో చాటించిరి. 46

జనములచే వేదములచే నుగ్గడింపఁబడిన శ్రీరామవైభవమనేకజనులలో స్పష్టముగా నిలచియుండుటజూచి శ్రీరామనిందకులు సూర్యునిజూచిన గూబలవలె నోరుమూసికొని యప్పుడే దాగియుండిరి. 47

ప్రీత్యా చకార స చ రాజమహేంద్రపుర్యాం
కోట్యర్చనం భగవతస్తులసీదళానామ్ ।
ఋత్విక్ఛతద్వయవిభూషితయాగమేవం
నారాయణార్యవిబుధో నయవిన్యవేష్ట ॥ 48

క్రమ్యూన్యనిష్ఠమహాక్రూరహింసాకాండార్తిశాన్తయే ।
క్రాంతయే శాన్తిభద్రాణాం సోమసంస్థాపవృద్ధయే ॥ 49

విద్వద్వరైర్ద్విజయవాడపురే స విద్వాన్
రామానుజక్రతుమియాజ దయాసముద్రః ।
శ్రీభాష్యతత్త్వవిదుషాం విదుషాం తదాఽఽసీత్
బ్రహోత్సవః కనకపుష్పపదాబ్జపూజః ॥ 50

గోపాలాచార్యవర్యోఽపి సద్గోపాలనతత్పరః ।
విదుషాం పూజనం చక్రే సువర్ణకుసుమైస్తదా ॥ 51

అష్టోత్తరశతం తత్ర శ్రీభాష్యపఠనం కృతమ్ ।
తావద్గ్రంథాస్తత్ర రామానుజక్రతౌ ॥ 52

రజాకారాఖ్యధూర్తైర్యవనైః పవనైరివ ।
శ్రీభాష్యనగరీ క్రాన్తా తదుపద్రవశాన్తయే ॥ 53

శ్రీరామక్రతుమేక భాగ్యనగరే నారాయణార్యో ముదా
చక్రే సక్రమ మద్భుతం బుధవరైర్నిర్వక్రవృత్తైస్తథా ।
శ్రీరామాయణపాఠకైర్విపులతద్వ్యాఖ్యానపారంగతై
ర్వాల్మీకిశ్చరకోపరామసహజాచార్యస్తు తత్రాభవత్ ॥ 54

న్యాయవేత్తలలో శ్రేష్ఠులైన శ్రీమన్నారాయణాచార్యులు సంతసమున రాజమహేంద్రవరమున భగవంతునికి రెండువందల ఋత్విక్కులతో కోటితులసీపూజారూపమైన యాగము నతివైభవముగా జరిపిరి. 48

కమ్యూనిష్టుపార్టీవారు క్రూరమైన హింసాకాండను జరుపుచుండగాఁ గలిగిన యుపద్రవశాన్తికై రాష్ట్రమున శాంతి భద్రతలు వ్యాపించుటకై జనులలో సౌమనస్యము పెంపొందుటకై 49

విద్వాంసులైన శ్రీమన్నారాయణాచార్యులు విజయవాడ పురమున దయాసముద్రులై రామానుజక్రతువు నొనర్చిరి. ఆక్రతువున శ్రీభాష్యతత్త్వమెఱింగిన మహావిద్వాంసులకు బ్రహ్మోత్సవము సలిపి సువర్ణపుష్పముల చేపాదపూజ లొనర్పఁబడెను. 50

శ్రీభాష్యసూక్తులఁ బాలించుటకై యాదరముగల గోపాలాచార్యులును మహా విద్వాంసులకు సువర్ణకుసుమములతోఁ బాదపూజల నొనర్చిరి. 51

అరామానుజక్రతువునందు నూటయెనిమిది శ్రీభాష్యపారాయణములు గావింపఁబడినవి. అన్ని శ్రీభాష్యగ్రంథములు సమర్పింపబడినవి. 52

రజాకారులను పేరుగల తురకలచే మహావాతములచేతవలె భాగ్యనగరము బాధింపఁబడెను. తదుపద్రశాన్తికై 53

శ్రీమన్నారాయణాచార్యులు భాగ్యనగరమున సదాచార సంపత్తి కలిగిన పండితులచే శ్రీరామాయణ పాఠకులచే రామాయణార్థోపన్యాసచతురులచే సంతసమున సక్రమముగా శ్రీరామక్రతువు నొనరించిరి. ఆక్రతువున శ్రీశఠకోపరామానుజాచార్యస్వామి వాల్మీకి పీఠము నలంకరించిరి, 54

తత్రాసీన్మాధవాచార్య శ్శాస్త్రార్థాద్యమహారథీ ।
శ్రీమానణంగరాచార్యః ప్రతివాదిభయంకరః ॥ 55

తదా సాంమ్రాజ్యపట్టాభిషేక స్సర్వమనోహరః ।
జాతో రామస్య సోమస్య రవివంశమహాంబుధేః ॥ 56

ఇత్థం ప్రచారకసభా వివిధాశ్చ కుర్వన్
సర్వైశ్చ పండితవరైః క్రతుభిశ్చ ది[illegible]ః ।
నారాయణార్యబుధరాడఖిలాన్ ప్రదేశాన్
గత్వాఽఽశ్రమం బదరికాశ్రమ మాససాద ॥ 57

నారాయణో వసతి యత్ర నరేణ యుక్తో
భక్తేన భారతజనావనబద్ధదీక్షః ।
స్వాంశాయ సాత్త్వికవరాయ నరాయ తస్మై
స్వాష్టాక్షరీమను ముపాదిశ దాత్మనీనమ్ ॥ 58

వ్యాసోఽపి యత్ర నివసన్ నిగమాన్ విభజ్య
ప్రాజ్యోఽయ మర్థవిశదీకరణాయ భూయః ।
స్త్రీశూద్రవర్గహితపంచమవేదభూతం
తద్భారతం శతసహస్రమితం వ్యతానీత్ ॥ 59

వ్యాసేన తేన నిగమామలకల్పశాఖా
ప్రస్తాని తాని నిగమాంతసుమాని యత్ర ।
సంయోజితాని నిజసూత్రగణైః ప్రసూనైః
స్స్రేయం సమంచితదరీ బదరీ చకాస్తి ॥ 60

---

*సద్గోపాలనతత్పరః — సతామ్ — శ్రీభాష్యకారాణామ్, గవామ్ — సూక్తీనామ్, పాలనే — రక్షణే, తత్పరః — ఆసక్తః

అచ్చట శాస్త్రార్థమహారథి యను బిరుదముగల కురుక్షేత్రం మాధవాచార్యులు శ్రీమాన్ ప్రతివాదిభయంకరం అణ్ణంగరాచార్య స్వామియు వ్యాఖ్యాతలుగా నుపస్థితులైరి. 55

రవివంశసోముఁడైన రామునకు సర్వమనోహరముగా సామ్రాజ్య పట్టాభిషేకము జరుపఁబడెను. 56

ఈవిధముగా సకలపండితవరులతో నానావిధములైన ప్రచారక సభలను మహాక్రతువుల నొనరించుచు శ్రీమన్నారాయణాచార్యులు నిఖిల ప్రదేశముల పర్యటించి శ్రమలను బోగొట్టుటకు బదరికాశ్రమమును చేరుకొనిరి. 57

ఏబదరియందు భక్తుడైననరుగూడి నారాయణుఁడు భారతీయుల రక్షణకై దీక్షవహించి యుండునో స్వాంశసంభూతుఁడై సాత్త్వికవరుఁడైన నరునకు నాత్మహితకరమైన నారాయణాష్టాక్షరీ మంత్రము నుపదేశించియున్నాడో, 58

ఏబదరియందు పూజ్యుడైన వ్యాసుఁడు నివసించుచు వేదముల విభజించి మరల వేదార్థవిశదీకరణమునకై స్త్రీలకు శూద్రులకు హితకరమై పంచమవేదమనఁబడు లక్షశ్లోకములుగల యట్టి మహాభారతమును రచించెనో, 59

అట్టివ్యాసునిచేత వేదములను నిర్దోషములైన కల్పవృక్షములవలన జాటిన వేదాన్తములను పుష్పములు బ్రహ్మసూత్రములను పొడువైన దారములచే నెచ్చట కూర్చఁబడినవో యట్టి సుందరమైనగుహలుగల బదరి విరాజిల్లుచున్నది. 60

నారాయణార్యో నరసంయుతం తం
నారాయణంలోకగురుం పురాణమ్ ।
దృష్ట్వాతిహృష్టో గతిమాప్తుమిచ్ఛన్
దుష్టానివార్యాం వ్యవసద్బదర్యామ్ ॥ 61

కుర్వన్ సపర్యాం హరయే బదర్యాం
దర్యాం చ కస్యాంచి దచంచలాత్మా ।
జజాప భక్త్యా కిల మంత్రరాజం
ప్రపన్న లోకప్రియకల్పభూజమ్ ॥ 62

తపశ్చ తప్త్వా నియమేన తత్ర
సమంత్రసిద్ధిం జగతి ప్రసిద్ధిమ్ ।
శ్రియాం సమృద్ధిం మహిమాభివృద్ధిం
తథా ప్రపేదే పరమార్థబుద్ధిమ్ ॥ 63

ఆగత్య పశ్చాద్బదరీప్రదేశా
దాంధ్రప్రదేశం నిజజన్మదేశం ।
స చాశ్రమం ప్రాప్తుమనా బభూవ
తురీయ మధ్యాత్మవిదాం వరీయాన్ ॥ 64

వ్యోమాద్రిమేత్య స తు తద్గత సంయమీంద్రైః
పీఠాధిపై రనుమతో మతిమన్ వరేణ్యః ।
స్వార్థం విహాయ పరమార్థదృశైవ తత్ర
జగ్రాహ శాస్త్రవిధినా చరమాశ్రమం తమ్ ॥ 65

త్రిదండినారాయణరామసోదరా
భిధాం సమాసాద్య విదాం వరిష్ఠః ।
విశేషకాన్తి ర్యతిధర్మనిష్ఠ
స్స శేషభావం ప్రకటీచకార ॥ 66

శ్రీమన్నారాయణాచార్యులు నరునితోఁగూడియున్న లోకగురువై పురాతనుఁడైన నారాయణుని దర్శించి సంతుష్టులై యుత్తమగతినొందఁగోరి దుష్టులచే నివారింపనలవికాని యాబదరియందు నివసించిరి. 61

బదరియందు నారాయణుని సేవించుచు నొకగుహలో నివసించి స్థిరమనస్కులై ప్రపన్నజనమునకు ప్రియమై కల్పవృక్షమువలె సకలఫలప్రదమైన యష్టాక్షరీ మంత్రమును భక్తితో జపించిరి. 62

నియమముతోఁ దపస్సుఁ గావించి యచ్చట నారాయణాష్టాక్షరీ మంత్రసిద్ధిని బడసి దానివలన లోకప్రసిద్ధిని శ్రీసమృద్ధిని మహిమాభివృద్ధిని పరమార్థబుద్ధిని పొందిరి. 63

ఆత్మస్వరూపవేత్తలలో శ్రేష్ఠులైన శ్రీ మన్నారాయణాచార్యులు పిదప బదరికాశ్రమమునుండి తమకు జన్మదేశమైన యాంధ్రప్రదేశమునుజేరి యత్యాశ్రమమును స్వీకరింపఁ గోరికకలవారైరి. 64

విలక్షణజ్ఞానసంపన్నులై శ్రేష్ఠులైన వీరు వానమామలకువెళ్ళి యచ్చట వేంచేసియుండు శ్రీమణవాళ మహాముని పీఠాధిపతులైన జియ్యరుస్వాముల యభిమతినొంది యచ్చట స్వార్థమును వదలి కేవలపరమార్థదృష్టితో శాస్త్రవిధానముగ యత్యాశ్రమమును స్వీకరించిరి. 65

వేత్తలలో మిన్నయైన వీరు త్రిదండి శ్రీమన్నారాయణరామానుజజియ్యరను శుభనామము నొంది యతిధర్మనిష్ఠులై విశేషకాన్తికలిగి (శేషభావమును) దాసత్వమును ఆదిశేషావతారత్వమును ప్రకటించిరి. 66

కాషాయశోభితతనుః కమనీయగాత్రో
దండత్రయోజ్జ్వలకరో ధృతపుండ్రచిత్రః ।
మందస్మిత స్నితమనోహరయజ్ఞసూత్రో
రామానుజార్య ఇవ భాతి విశాలనేత్రః ॥ 67

సంసారభీతతరసాధుజనావనేన
దుష్టాత్మనాం నిరసనేన చ ధర్మగుప్తేః ।
సర్వేఽపి సాత్త్వికజనా స్తమవేక్ష్య సాక్షా
న్నారాయణోఽయ మవతీర్ణ ఇతీరయంతి ॥ 68

*గోపాలసంగమముదంచితదివ్యకీర్తిః
రామానుషక్తహృదయో రమణీయమూర్తిః ।
నారాయణాభిదయతి ర్నయమార్గవర్తీ
రామానుజత్వమనిశం విశదీకరోతి ॥ 69

సంప్రాప్య పశ్చాన్న డిగడ్డపాలెం
శ్రీవాసుదాసాశ్రమనిత్యవాసః ।
కోదండరామస్య తదాశ్రమస్య
నిర్వాహకోఽభూన్ని యమాభివృద్ధ్యై ॥ 70

---

* యతిపక్షే గోపాలసంగేన = గోపాలాచార్య స్నేహేన, రామానుషక్తహృదయః = శ్రీరామచంద్రానుషక్తహృదయః, రామానుజత్వం యతిరాజత్వమ్ తత్పక్షే గోపాలసంగేన, గవాం శ్రుతీనామ్, పాలనే = రక్షణే అపిరోదేనసమన్వయే, సంగేన = ప్రేమ్ణా. రామానుషక్తహృదయః = రామాయామ్‌గోదాదేవ్యాం. సోదరీ భావేన. అమషక్తహృదయః; రామానుజత్వం = కృష్ణత్వం, తత్పక్షే గోపాల సంగేన = ఆభీరసంగేన. రామానుషక్తహృదయః = గోపికాను షక్తహృదయః; రామానుజత్వమ్ = లక్ష్మణత్వమ్, తత్పక్షే, గోపాలైః-రాజభిః. సంగేన, రామాను షక్తహృదయః = శ్రీరామానుషక్తహృదయః. అన్యత్పూగమం. యతిస్వరూపేణ యతిరాజత్వం. అతిమానుషకార్యసాధనేన శ్రీకృష్ణత్వం, శ్రీరామకైంకర్య నిరతత్వేన లక్ష్మణత్వం చ ప్రకటయంతీతితాత్పర్యం

కాషాయముచే భాసిల్లుచున్న శరీరము, సుందరమైన అవయవశోభ, త్రిదండముచేవిరాజిల్లుచున్నహస్తము, ధరింపఁబడిన ఊర్ధ్వపుండ్రములు, మందస్మితము, తెల్లని మనోహరమైన యజ్ఞోపవీతము విశాలనేత్రములు కలిగి భగవద్రామానుజులవలె వెలుగొందుచుండిరి. 67

సంసారభీతులైన సాధుజనుల రక్షించుటచేతను దుష్టాత్ముల నిరసించుటచేతను ధర్మరక్షణచేతను సాత్త్వికజనులందఱు వారిని జూచి శ్రీమన్నారాయణుఁడే యవతరించినాడని చెప్పుకొనుచుందురు. 68

*గోపాలాచార్యుల సహవాసమున పెరిగిన దివ్యకీర్తికలిగి' శ్రీరామునియందుఁ దగులుకొనిన హృదయము కలి , సుందరరూపము కలగి న్యాయమార్గము నవలంబించుచున్న శ్రీమన్నారాయణయతులు సుమ్మాటికి రామానుజత్వము వెల్లడించుచున్నారు. 69

అటుపిమ్మట నడిగడ్డపాలెమును జేరుకొని శ్రీవాసదాస్రాశ్రమమున నచ్చటి నియమము ( బెంపొందించుటకై కోదండరామునికి నాయాశ్రమమునకు నిర్వాహకులైరి. 70

---

* పైశ్లోకమున "రామానుజత్వము, యతిరాజులరూపము", అని అర్థమునగో శ్రుతుల, పాలన = పక్షణయందు. విరోధములేకుండ సమన్వయించుటయందు సంగ = ప్రేమచే పెంచబడిన కీర్తిగలవారు, రామానువ్రక్తహృదయః = రామా = గోదాదేవియందు, అనువక్తహృదయః—సోదరీభావముతో సంబంధించిన హృదయముకలవారు, (రామానుజత్వము) బలరామునకు తమ్ముడైన శ్రీకృష్ణభావము, ఆ పక్షమున, గోపాల—గొల్లయొక్క, సంగ—సహవాసముచేత—రామా—గోపికలయందు, అనువక్తహృదయః—సంబంధించిన హృదయము కలవాడు: (రామానుజత్వము) లక్ష్మణుని స్వరూపము ఆపక్షమున గోపాల—భూపాలుర, సంగ—సహవాసముచేత—రామానువక్తహృదయః—శ్రీరామునియందు సంబంధించిన హృదయముకలవాడు, తక్కిన యర్థము సులభము, యతిస రూపమున యతిరాజస్వరూపము అతిమానుషకార్యములవలన శ్రీకృష్ణసామ్యము, శ్రీరామకైంకర్యధురంధరులగుటచే లక్ష్మణసామ్యము వీరియందు గోచరించుచున్నదని భావము.

ఆదిశ్య తత్రాశ్రమవాసకార్యం
కోదండరామానుగతాం సపర్యామ్ ।
విధాతుమైచ్ఛత్స యతిర్బదర్యాం
మహాన్త మష్టాక్షరమంత్రయాగమ్ ॥

శ్రీమాన్ న్యాయవిదాం వరో గుణనిధిర్గోపాలవర్యో బుధః
తత్రాసీద్గుదిమెళ్ళవంశతిలకో రామానుజార్యః కవిః ।
తాభ్యాం పూజ్యతమ స్త్రిదండియతిరాణ్ణారాయణార్య స్తదా
భాతి స్మాత్మవిదా బుధేన కవినా యుక్తో యథా చంద్రమాః - 72

బదరికాశ్రమమండలసత్కృతౌ
ద్విశతవైదికవైష్ణవఋత్విజః ।
సమభవన్ భువనాశుభశాన్తయే
న గణనా తదపేక్షణతస్తు షామ్ ॥ 73

న తత్ర లోఽపోజని *భక్తరాశేః
న తత్ర లోపోజని భక్తరాశేః ।
న †దక్షిణానాం న చ దక్షిణానాం
లోపోఽయమేకో హ్యగతస్య పుంసః ॥ 74

హిమగిరితటమార్గే గంతుమేవాతిదుర్గే
నిరుపమబదరీశస్యాశ్రమేఽప్యాశ్రమేణ ।
క్రతురభవదవిఘ్నస్తత్ర నారాయణాఖ్య
ప్రథితయతివరాణాం దివ్యసంకల్పయోగాత్ ॥ 75

---

* భక్తస్య—అన్నస్య. రాశేః—సముదాయస్య భక్తానాం, భక్తిమతాం జనానాం † దక్షిణానాం—శాస్త్రకరణసమర్థానాం యజ్ఞదాతృణాం ద్రావిడాణాం

శ్రీమన్నారాయణయతు లాయాశ్రమకార్యములను శ్రీకోదండరాముని యారాధనాదులను అచ్చటనున్న కైంకర్యపరులకు నియమించి బదరికాశ్రమమున గొప్ప యష్టాక్షరీ మంత్రమహాయాగ మొనర్పఁదలంచిరి. 71

బదరికాశ్రమమున జరిగిన అష్టాక్షరీమహాక్రతువునన్యాయ శాస్త్రవేత్తలలో వరిష్ఠులై శమదమాదిసద్గుణములకు నిధియైన శ్రీమాన్ తే. కం. గోపాలాచార్యులు విద్వాంసులు (బుధుడు), గుదిమెళ్ళ వంశమునకు ప్రకాశకులైన రామానుజాచార్యులు, కవులు (శుక్రుడు), వీరిరువురితోఁ గలసి యున్న శ్రీత్రిదండి శ్రీమన్నారాయణసంయమీంద్రులు బుధునితో శుక్రునితోఁగూడియున్నచంద్రునివలె భాసిల్లుచుండిరి. 72

బదరికాశ్రమమున లోకోపద్రవశాన్తికై యొనర్పఁబడిన రెండువందలఋత్విక్కు లుండిరి. యజ్ఞదర్శన కుతూహలమున విచ్చేసి నవారికి సంఖ్యయేలేదు. 73

ఆక్రతువున నన్నరాసులకు భక్తజనములకు కార్యనిర్వాహసమర్థులకు యజ్ఞదక్షిణల కేలాటి లోపము లేదు అచ్చటికిరానివారిదేలోపము. 74

వెళ్ళుటకే యసాధ్యమైన హిమాలయతటమార్గములోనున్న బదరికాశ్రమమందును శ్రీమన్నారాయణజీయ్యరుస్వామి దివ్యసంకల్పమున నామహాక్రతువు శ్రమలేకుండ నిర్విఘ్నముగా జరిగెను. 75

సోఽయం యతీశ్వరవరో నియతో బదర్యాం
యాత్రార్థమాగతవతా మకరోజ్జనానామ్ ।
వాసార్థ మర్థ మమితం వినియోజ్య పశ్చాత్
సత్సంగదివ్యసదనం యదనేకశాలమ్ ॥ 76

అష్టాక్షరీయాగవిశేషచిహ్నం
అష్టాక్షరీక్షేత్రమధో విధాయ ।
తత్రైవ దివ్యం సదనం వ్యతానీత్
సత్సంగపూర్వం జగతామపూర్వమ్ ॥ 77

తత్రాపవరకాస్సర్వే గృహోపకరణాన్వితాః ।
గతానాం నైవలోపోఽస్తి కస్యాప్యల్పస్య వస్తునః ॥ 78

సత్సంగసద్భవనమధ్యతలే విశాలే
శ్రీశ్రీనివాసమనఘం శఠవైరిమార్యమ్ ।
రామానుజం తదనుజాం శుభదాం చ గోదాం
సంస్థాప్యపూజనవిధిం విదధే యతీంద్రః ॥ 79

శ్రీవెంకటేశ్వరవిభోర్బదరీగతస్య
పూజార్థ మర్థమతులం నిదధే యతీశః ।
సర్వం చ భక్తజనభక్తిసమర్పితేన
ద్రవ్యేణ సాధయతి తన్మహిమా హ్యచింత్యః ॥ 80

గోపాలవర్యోఽపి యతీశ్వరస్య
సంకల్పతస్తత్ర వసన్ కరోతి ।
తదాతదా ద్రావిడసంహితాయాః
చతుస్సహస్రాధ్యయనోత్సవాదీన్ ॥ 81

అట్టి యతిశేఖరులు బదరియందు నియమయుక్తులై యాత్ర కొరకు వచ్చిన జనుల సౌకర్యమునకై యనేక ద్రవ్యమును వినియోగించి యనేకశాలలుగల యొకసత్సంగసదనమును నిర్మింపజేసిరి. 76

బదరిలోఁజరిగిన యష్టాక్షరీమహాక్రతుచిహ్నముగా నష్టాక్షరీక్షేత్రము నేర్పరచి యందులో దివ్యమైన నూతనసత్సంగసదనమును గట్టించిరి. 77

ఆ సత్సంగసదనమున గదులన్నియు గృహోపకరణములఁతోగూడియుండును. యాత్రగావెళ్ళినవారికి స్వల్పవస్తువైన లోపముగా నుండదు. 78

సత్సంగ సదనమున విశాలమైన మధ్యతలమున శ్రీశ్రీనివాసమూర్తిని, నమ్మాళ్వారులను, భగవద్రామానుజులను, రామానుజులకు సోదరియై శుభములొసంగు గోదాదేవిని స్థాపించి యతీంద్రులువారి యారాధనకేర్పాటుచేసిరి. 79

శ్రీమన్నారాయణజియ్యరుస్వాములు బదరియందున్న శ్రీ వేంకటేశ్వరుల యారాధనార్థము గొప్ప మూలధనము నుంచిరి. ఇది యంతయుభక్తజనులచే భక్తితో సమర్పింపబడిన ద్రవ్యముచేతనే సాధించుచుందురు. అందువలన వారిమహిమ వాచామగోచరము. 80

శ్రీగోపాలాచార్యులు జియ్యరుస్వామి సంకల్పమువలన నప్పుడప్పుడు బదరికివెళ్ళి నివసించి శ్రీనివాసునిసన్నిధిలో నాలాయిర ప్రబంధములతో నధ్యయనోత్సవమును గావింతురు. 81

శ్రీమన్నారాయణార్యో యతికులతిలక స్సాధురాంధ్రప్రదేశే
యాదాద్రౌక్షేత్రముఖ్యే నరహరివపుష శ్శ్రీపతేర్విప్రవర్యైః।
గాయత్రీ యాగమేకం వ్యతనుత విభవై ర్బాలకానాం బహూనాం
రిక్తానాం శ్రీమతామ ప్యుపనయనవిధిం కారయామాస తత్ర 82

తదోత్సవే యాదగిరా వనేకే
సేవార్థిన స్సంమిళితాశ్చ తేషామ్ ।
అన్నప్రదానాం యతిరాణ్ణియోగా
త్కృతంన చాసీత్కలు వస్తులోపః ॥ 83

ఆసేతాన్యథశాకాని వరంగల్ పట్టణాత్పురమ్ ।
మహద్భిశ్శకటై ర్నిత్యం తదీయారాధ నేప్సయా ॥ 84

భోక్తవ్యం కృపయా సర్వై ర్వస్తవ్యం యావదుత్సవమ్ ।
ద్రష్టవ్యం శ్రద్ధయేత్యేవం భాషంతేస్మ క్రతౌ తదా ॥ 85

త్రిదండి నారాయణ సంయమీశ్వరై
ర్యదత్ర కర్తుం మనసానుచింత్యతే ।
సుదుష్కరం తత్సుకరం భవిష్యతి
భవంత్యహో సిద్ధయో హి సాధవః ॥ 86

శ్రీమన్నారాయణమునివరో భారతేస్మిన్ పవిత్రే
శ్రీమద్రామాయణపఠనసంయుక్తరామక్రతూనామ్ ।
కర్తుం చాష్టోత్తరశతమథాఽఽలోచయత్తత్ప్రసిద్ధ్యై
స్తూపాన్ దీపానివ రచయితుం రామకోటిస్వరూపాన్ ॥ 87

శ్రీమన్నారాయణజీయ్యరుస్వామివారు ఆంధ్రదేశమున సుప్రసిద్ధ నరసింహ క్షేత్రమైన యాదగిరి యందు మహావైభవములతో గాయత్రీయాగ మొనరించిరి. అందులో విప్రవర్యులచే బీదలయొక్కయు ధనికులయొక్కయు బాలుర కనేకుల కుపనయనములం గావించిరి. 82

గాయత్రీయాగ సమయమున యాదగిరియందు జరిగిన కల్యాణోత్సవమునకు సేవార్థు లనేకులు విచ్చేసిరి. వారందరికిని శ్రీజియ్యరుస్వామివారి యాదేశమున అన్నదాన మొనరింప బడినది. కాని యేవస్తువునకు లోపము దాలేదు. 83

తదీయారాధన విశేషముగా జరుగవలెనను కోరికచే ప్రతి దినము వరంగల్లునుండి శాకము లధికముగా బండ్లపై దెప్పింప బడినవి. 84

ఆసమయమున క్రతువు కార్యనిర్వాహకు లందరూ వచ్చిన వారిని "దయతో భుజింపవలయును, వచ్చినవారందరు నుత్సవ మయ్యేవరకు నుండవలయును, శ్రద్ధతో సేవింపవలయునని" పలుకుచుండిరి. 85

త్రిదండి శ్రీమన్నారాయణజీయ్యరుస్వాములచే నేకార్యము చేయవలయునని మనస్సుచే సంకల్పింపబడునో యయ్యది చేయుటకు చాల దుష్కరమైనను సులభముగా కాగలదు. ఏ మియాశ్చర్యము, సాధుజనులు సత్య సంకల్పులుగా నుందురు కదా ! 86

శ్రీమన్నారాయణ మునివరులు పవిత్రమైన యీ భారత భూమిలో నూటయెనిమిది శ్రీమద్రామాయణ పారాయణలతో కూడినరామక్రతువుల జేయుచు తత్ప్రసిద్ధి కొరకు రామకోటి స్వరూపములైన నూటఎనిమిది స్తూపములను నిర్మింపదలచిరి. 87

క్రతుసంతతిసిద్ధయే నిబద్ధా
నను నారాయణయోగిభిః ప్రసిద్ధాః ।
నవవత్సరసాధనీయదీక్షా
నవవత్సరతమా సదాఽవివక్షా ॥ 88

శ్రీరామక్రతుసంతతౌ సమభవచ్ఛ్రీరామ ఏవ స్వయం
కర్తా, కారయితా త్రిదండియతిరాడ్రామానుజార్యః కవిః ।
వాల్మీకి, ర్బుధరా డ్వసిష్ఠమునివ ద్గోపాలసూరిస్తథా
కల్యాణం జగతాం ఫలం తు ధనదా భక్తాః కిమన్యద్భవేత్॥ 89

శాలాసీః క్రతురాజి భారతమిదం సర్వం హిమాద్ర్యంతికా
దా సేతోః పునరాసముద్రనిలయా త్ప్రతిచ్యాచ్ఛుభాత్ ।
ఆరంభస్తు*పునః పునర్వసువయస్తంభప్రతిష్ఠావిధిః
దీక్షేయం నవవత్సరా క్రతురయం లోకాతిగో రాజతే ॥ 90

సంచారక్రతురేష బాష్పశకటశ్రీరామదూతాభిధో
రాత్రావేవ తలాంతరం త్వగమయత్ప్రాతః ప్రభృత్యాదరాత్ ।
ఆసాయం హవనాదికర్మ విధినా సంపాద్యతేస్మ క్రమాత్
గ్రామే వా నగరే గిరౌ వనతలే దీర్ఘప్రయాణేఽపి వా ॥ 91

సూర్యోదయాత్ప్రభృతి చాదినమధ్య మగ్నౌ
సాయం చ రామమనునా హవనం విధేయం
సంక్షేపసర్గగతపద్యశతేన చైవం
రామాయణేఽర్థయుతవింశతిసర్గపాఠః ॥ 92

---

* క్రతురాజి = క్రతుముఖ్యే, *పునఃపునర్వసువయః = వారంవారం ప్రవర్ధయుక్తః
పునర్వసు నక్షత్రయుక్తః

రామక్రతువులు క్రమముగా సిద్ధించుటకై శ్రీమన్నారాయణ యతీశ్వరులచే తొమ్మిది సంవత్సరములచే సాధింపదగిన దీక్ష యేర్పరచబడినది. అయ్యది సాటిలేనిదై నూతనమువలె సరసమై యొప్పెను. ౮౮

శ్రీరామక్రతుపరంపరలో శ్రీరామచంద్రుడే స్వయముగా గర్త యయ్యెను. త్రిదండి శ్రీమన్నారాయణజీయరు చేయించు వారు, గుదిమెళ్ళ రామానుజాచార్యకవి వాల్మీకి, మహావిద్వాన్ గోపాలాచార్యులు వసిష్ఠమునివలె నుండిరి. క్రతువు ఫలము జగత్కల్యాణము. ద్రవ్యదాతలు భక్తులు. ఇకనేమి కావలయును ? అన్నియును సమకూరినవి.

ఆక్రతురాజము హిమాచలమునుండి సేతువువరకు తూరుపు సముద్రమునుండి పడమటి సముద్రము వరకు గల భారతభూమి యంత యొకే యజ్ఞశాల యయ్యెను. మాటి మాటికి ద్రవ్యయుతమై పునర్వసు నక్షత్రసహితమై యారంభింపబడెను. స్తంభ ప్రతిష్ఠ వరకొక క్రత్వంతము. తొమ్మిది సంవత్సరములు దీక్ష. ఈ క్రతువు లోకాతీతమై విరాజిల్లుచున్నది. ౯0

ఇది సంచరించుచుండిన క్రతువు. రామదూతయను పేరు గల వ్యాను(మోటారు) ప్రయాణమున రాత్రియందే యొక చోటు నుండి మరియొకచోటికి చేర్చునది. ప్రాతఃకాలమునుండి సాయంత్రము వరకు నియతముగా గ్రామమునగాని నగరమందున గాని పర్వతమందుగాని వనప్రదేశమునగాని దీర్ఘ ప్రయాణమందును హ కర్మవనాది విధిగా నెరవేర్పబడుచుండెడిది. 91

సూర్యోదయము మొదలు మధ్యాహ్నము వరకును సాయంకాలమునను రామమంత్రముచే హవనము కావలయును, ఉదయం సంక్షేప రామాయణ శ్లోకములతో హవనము, రామాయణమున సర్గ సహితముగా నిరువది సర్గల పారాయము జరుగవలసినది. ౯౨

5

గీతాదిపాఠ స్సకలై శ్చ భక్తై
స్సంకీర్తనం విష్ణుసహస్రనామ్నామ్ ।
శ్రీమద్యతీంద్రస్య చ పండితానాం
యథావకాశం శ్రుతిధర్మబోధః ॥ 93

శ్రీరామనామ్నాం నియమేన పత్రే
విలేఖనం స్యాన్మహిళాజనానామ్ ।
ప్రత్యేకకార్యక్రమ ఏష అక్ష్మ్యై
స్సంపూజనం యత్సకలోపచారైః ॥ 94

అముంత్రతో ర్నిత్యవిధిః ప్రశస్తః
కదాపి నైవాభవ దస్యలోపః ।
సుదీర్ఘ కాలే నవవర్షమధ్యే
శ్రీమద్యతీశాననిజాత్మశక్త్యా ॥ 95

యత్ర స్తంభప్రతిష్ఠాస్యాత్తత్ర గత్వా విధానతః ।
కతిచిద్దివసాన్యేవం సర్వతస్సాధితః క్రతుః ॥ 96

శ్రీరామకోటి ర్హృదయే విభాతి
స్తంభస్య భాగేషు చతుర్షు చైవమ్ ।
సంక్షేపరామాయణమూర్ధ్వభాగే
పట్టాభిషిక్తో రఘురామమూర్తిః ॥ 97

స్తంభస్య చాగ్రే కలశా విభాన్తి
శ్రీశంఖచక్రాదిక విష్ణుచిహ్నైః ।
యద్దర్శనాదేవ జనస్య తాని
ధావంతి యావంత్యశుభాని సన్తి ॥ 98

గీతాదిపారాయణములు, భక్తులందరితో రామనామ సంకీర్తనము, విష్ణు సహస్రనామపూజ, అవకాశమునుబట్టి శ్రీజీయరుస్వాముల యొక్కయు పండితులయొక్కయు వేదాన్తోపన్యాసములు జరుగు చుండును. 93

భక్తు లందరు నియమముగా పత్రమున శ్రీరామకోటి నామ ములు వ్రాయుట, స్త్రీలకు ప్రత్యేకముగా సకలోపచారములతో సమష్టిలక్ష్మీపూజనము. 94

ఇయ్యది శ్రీరామక్రతువున ప్రతి నిత్యము జరుగవలసిన ప్రశస్తమైన కార్యక్రమము. ఇందులో నెప్పుడును దీక్షకాలమైన నవవర్షదీక్షలో శ్రీజీయరుస్వామివారి యాత్మ శక్తివలన లోపము జరుగలేదు. 95

ఎచ్చటస్తంభప్రతిష్ఠ జరిగినదో యచ్చట కొన్నిదినములు స్థిరముగానుండి భారతదేశమం దంతట శ్రీరామక్రతువు సాధింపఁ బడినది. 96

క్రతు స్తంభముయొక్క లోపల శ్రీరామకోటి భాసిల్లు చున్నది. నాలుగుప్రైపుల సంక్షేపరామాయణము విరాజిల్లుచుండును దానికిపైన శ్రీరామపట్టాభిషేకము శోభిల్లును. 97

స్తంభమునకు పై భాగమున శంఖచక్రాది విష్ణు చిహ్నము లచే ప్రకాశించుచున్న కలశము ఉండును. వాటిని దర్శించినం తలో జనుల పాపము లన్నియు పటాపంచలై పోవుచుండును. 98

శ్రీరామమంత్రస్య మహాప్రభావః
కేంద్రీకృత స్తంభమయోఽతిశేతే ॥
తత్సేవినాం భక్తిమతాం జనానాం
ఫలంతి సర్వాణ్యపి వాంఛితాని ॥ 99

శ్రీరామరాజ్యస్య సుఖాత్మకస్య
స్థాపాశ్చ విజ్ఞానమయప్రదీపాః ।
శ్రీరామనామక్రతురాజదీక్షా
భద్రాత్మికా భారతరామరక్షా ॥ 100

రామక్రతుస్తంభమయాని తాని
శ్రీభారతాంబాజయకేతనాని ।
విజ్ఞానసంస్కారవినూతనాని
మహాత్మనాం శాన్తినికేతనాని ॥ 101

శ్రీమన్నారాయణయతివరైః స్థాపనిర్మాణసిద్ధ్యై
కుత్రాప్యర్థాగమనవిషయే వాఽఽస్థితో నైవ యత్నః ।
సర్వం సిద్ధం సులభవిధినా స్వీయసంకల్పమాత్రాత్
యత్నస్తైః కోదిశిదిశి ఒలాతుక్కర్వతాం తన్నివృత్త్యై ॥ 102

ఏకైకస్తంభనిర్మాణ ప్రతిష్ఠా క్రతుషు క్రమాత్ ।
సామాన్యత స్సహస్రాణాం దశానా మభవద్వ్యయః ॥ 103

తత్రతత్ర విశేషేషు విశేషోఽభవ దాదితః ।
పరిభావోఽయం యతీంద్రస్య జ్ఞాయతే నైవ కేనచిత్ ॥ 104

శ్రీరామమంత్రముయొక్క మహాప్రభావము కేంద్రీకృతమై క్రతుస్తంభరూపముగా నతిశయిల్లుచున్నది. వానిని సేవించు జనులకు సకలవాంఛితములు ఫలించును. 99

సుఖాత్మకమైన శ్రీరామరాజ్యమునకు నీస్తూపములు విజ్ఞానమయములైన దీపికలవంటివి. భారతములో రామరాజ్యస్థాపనకు సూచకములు. శ్రీరామక్రతువుల నవవర్షదీక్ష భారతభూమికి మంగళప్రదమైన శ్రీరామరక్ష, మహోపద్రవములు లేకుండా కాపాడునది. 100

శ్రీరామక్రతుస్తంభరూపములైనవి భారతాంబకు విజయధ్వజములవంటివి. విజ్ఞాన సంస్కారములో నూతనములై మహాత్ముల శాంతినికేతనములవంటివి. 101

శ్రీమన్నారాయణయతివరులచే నీస్తూపనిర్మాణముల విషయమై నిచ్చటను విశేషప్రయత్నము చేయబడలేదు. వారి దివ్యసంకల్పప్రభావమువలన సులభముగానే సర్వము సిద్ధపడినది కాని ప్రతిదిక్కునుండి "స్తంభప్రతిష్ఠకై మా ప్రాంతమునకు రండు, మా గ్రామమునకు విచ్చేయు" డని బలాత్కరించుచున్న భక్తుల మనస్సు నొవ్వకుండ వదలించుకొనుటకే ప్రయత్నింపబడినది. 102

ఒక్కొక్క స్తంభ నిర్మాణ ప్రతిష్ఠా క్రతువులకు గలసి సామాన్యముగా పదివేల రూప్యముల వ్యయము జరిగెను. 103

అచ్చటచ్చట విశేషక్రతువులలో విశేషముగా ధనవ్యయమైనది మొదటినుండి యిదియంతయు శ్రీజీయరుస్వామి ప్రభావము. అది యేరికిని తెలిసికొనుట కసాధ్యమైనది. 104

విద్వత్సభాసు విదుషాం చ కవిత్వగోష్ఠ్యాం
కావ్యశ్రియం రచయితాం మహతాం కవీనాం ।
వేదా నధీత్య పఠతాం ఖలు వైదికానాం
దత్తాని తత్క్రతువరేషు పరశ్శతాని ॥ 105

శ్రీమాన్ త్రిదండి యతిశేఖర సార్వభౌమో
వేదాన్తయుగ్మ విదుషాం విదుషాం ప్రియాణాం ।
సమ్మాననం క్రతువరే ష్వధికం విధాయ
జోషాయతే స్మ మహతే విభవాయ భూయః ॥ 106

శ్రీరామనామ నిచయం సకలై ర్విలేఖ్య
తస్యైఽజపం ప్రతిదినం మృదుబోధయిత్వా ।
శ్రీరామరాజ్యమిహ భారతధామభాగే
జోషుష్యమాణ మకరో త్క్రతుభిర్యతీశః ॥ 107

శ్రీమన్నారాయణ యతివరో దీనవర్గే దయాళుః
చోరాన్ బద్ధాన్ కఠిననిగళైః కర్మజై రామభక్త్యై ।
ముక్తాన్ కర్తుం సపది మధురాపట్టణే కేంద్రజాతే
కారాగారే క్రతుమయమథాఽస్థాపయత్ స్తూపమేకమ్ ॥
108

బరంపురే రాజమహేంద్రపుర్యాం
తథైవ కారాగృహయో ర్యతీశః ।
స్తంభప్రతిష్ఠా మకరోత్తదానీం
తత్రత్యబద్ధాన్ కృపయోద్ధ ధీర్షుః ॥ 103

విద్వత్సభలలో విద్వాంసులకు, కవిత్వగోష్ఠిలో సత్కావ్యములు రచించిన కవులకు, వేదముల నభ్యసించి చక్కగా పఠించుచున్న వైదికులకు నాయా క్రతువులలో సమర్పించినవి యనేకములు కలవు. 105

శ్రీవైష్ణవశ్రీసమేతులైన త్రిదండి శ్రీమన్నారాయణయతిసార్వభౌములుభయవేదాన్తముల నధికరించిన వారుగనుక తమకు ప్రియులైన పండితులకు క్రతువిశేషములలో నధికసన్మానముల నొనర్చి మరల వైభవోపేతులై విశేషముగా నుండిరి. 106

యతీశ్వరులు జనులందరితో శ్రీరామనామముల వ్రాయించి ప్రతిదినము రామనామవైభవమును మృదువాక్యములతో బోధించి రామక్రతువులచే భారతభూమియందు శ్రీరామరాజ్యము చాటింపఁబడునట్లు చేసిరి. 107

శ్రీమన్నారాయణయతివరుల దీనవర్గమున దయకలిగి దుష్టకర్మలవలన సంకెళ్ళచే బద్ధులైన చోరులను రామభక్తితో ముక్తుల గావింప దక్షిణమధురలో సెంటరు జయిల్లో రామక్రతుస్థాపమును స్థాపించిరి. 108

అటులనే బరంపురమున రాజమహేంద్రవరమునగల జయిళ్ళలోనున్న బద్ధుల నుద్ధరింపఁగోరి యతీశ్వరులు కృపతో శ్రీరామక్రతుస్తంభముల ప్రతిష్ఠించిరి. 109

శ్రీమన్నారాయణయతివర్యై ర్దీక్షయాఽఽలోచ్య తస్యాం
వారాణస్యాం నవయువకవిద్యార్థినాం రామభక్త్యై ।
ప్రజ్ఞాసిద్ధ్యై పరమకృపయా విశ్వవిద్యాలయేఽపి
స్తంభో రామక్రతుపరిచిత స్సాదరం స్థాపితోఽభూత్ ॥ 110

శ్రీముక్తినారాయణసన్నిధానే
యత్ర ప్రసిద్ధా ఖలు గండకీ సా ।
దుర్గే హిమాద్రేరపి దూరమార్గే
కృతా క్రతుస్తంభ వరప్రతిష్ఠా ॥ 1 1

సర్వత్ర నూత్నసుధయా పరినిర్మితోఽభూత్
స్తంభః క్రతో స్సురుచిర శ్చిరవాసయోగ్యః ।
మద్రాసుపట్టణతలే రజతేన సర్వై
స్తత్రత్యభక్తధనికైః రచితో విచిత్రః ॥ 112

శ్రీమత్సంయమినాయకేన బదరీమారభ్యసంస్థాపితః
శ్రీరామేశ్వర సేతువానకుధర శ్రీరంగకాంచ్యాదిషు ।
క్షేత్రేషూత్తర పుణ్యతీర్థనగరీగ్రామేషు రామక్రతు
స్తంభా రామమయా జయంతి జగతాం క్షేమాయ తద్దర్శనాత్ 113

సర్వత్ర భారతతలే సుజనై ర్విశాలే
స్తంభా నదంభవిధినా రఘురామబింబాన్ ।
సంస్థాప్య వేంకటగిరౌ చరమం విధాతుం
స్తంభం క్రతుం చ విదధే స మనో యతీంద్రః ॥ 114

శ్రీమన్నారాయణ యతివరులచే దీక్షతో నాలోచించి యా వారణాసియందు నవయువకులైన విద్యార్థులకు రామభక్తి కలుగుటకై ప్రజ్ఞాసిద్ధి కలుగుటకై విశ్వవిద్యాలయమందునను రామక్రతుమయ స్తంభము స్థాపింపఁబడినది. 110

ఎచ్చట గండకినది ప్రసిద్ధమైనదోఁ యట్టి పోవుట కలవివాని హిమవత్పర్వతములయొక్క దూరమార్గమందున్న ముక్తినారాయణ సన్నిధానమున రామక్రతు స్తంభ ప్రతిష్ఠ గావింపబడినది.111

తొమ్మిది సంవత్సరములదీక్షతోఁ జేయఁబడిన రామక్రతు స్తంభ మంతటను సిమెంటుతో సుందరమై చాలకాల ముండఁగినదిగా నిర్మింపఁబడినది. కాని మద్రాసులో నచ్చటనున్న భక్తులైన ధనికులచే వెండితో విచిత్రముగా రచింపఁబడినది. 112

శ్రీమన్నారాయణ జియ్యరు స్వాములచే బదరి మొదలుకొని రామేశ్వరము, సేతు, వానమామలై, శ్రీరంగము, కాంచి, మొదలగు దివ్యక్షేత్రములయందు, ఉత్తరప్రదేశములోనున్న పుణ్యతీర్థస్థానములందు నగరములందు గ్రామములందు స్థాపింపఁబడిన శ్రీరామస్వరూపములైన క్రతు స్తంభములు దర్శనమువలన జగమునకు క్షేమము కలిగించుటకై విరాజిల్లుచున్నవి. 113

యతీంద్రులు సుజనులచే విశాలమైన భారతభూమిపై శ్రీరామ ప్రతిమలు గలిగిన స్తంభములను దంబములేని విధిచె స్థాపించి నూటయెనిమిదవదియైన చివరి స్తంభమును క్రతువున శ్రీవేంకటాచలమం దొనరింపఁదలంచిరి. 114

ఏవం విచింతయతి సంయమి సార్వభౌమే
శ్రీవేంకటాద్రిశిఖరాలయకాలమేఘః ।
దివ్యం ఐవర్ష కృపయా సకలాంతరాత్మా
శ్రీవేంకటేశ్వరవిభు శ్రితపక్షపాతీ ॥ 115

పూర్వం కృతాశ్చ నవవార్షికదీక్షయా యే
పర్వేఽపి వైభవయుతాః క్రతవస్తథాఽపి ।
శ్రీవేంకటాద్రికృత రామమహాక్రతౌ తే
నైవాభజన్ దరకళామపి వైభవేన ॥ 116

అష్టోత్తరం శతమహాః క్రతుహోమకుండాః ।
తావన్తి భాష్యభగవద్విషయాదికానామ్ ।
పారాయణాని విదుషాం తు సహస్రసంఖ్యా
సేవార్థినాంతు న హి తత్ర్కతురాజి సంఖ్యా ॥ 117

అష్టోత్తర శతాఖ్యాత దివ్యదేశేషు సంస్థితాః ।
విద్వాంసః ప్రాయశ స్సర్వే వేంకటాచల మాగతాః ॥ 118

సాష్టం శతం నిగమశాస్త్రవిదాం వరిష్ఠాః
శ్రీభాష్యతత్వభగవద్విషయార్థనిష్ఠాః ।
భాతి స్మ తైస్సవది వేంకటనాథశైలో
వైకుంఠలోక ఇవ ముక్తగణావకీర్ణః ॥ 119

అష్టోత్తరేణ చ శతేన సితాతపత్రైః
రామాభిషేచనవిధిం హసతిస్మ పూర్వమ్ ।
ఏకాతపత్రరచితం రఘురామమూర్తే
స్సాకేతపట్టణతలీయుత పట్టబంధమ్ ॥ 120

యతి సార్వభౌములిట్లు తలంచుచుండగా ఆశ్రితపక్షపాతియై వేంకటాద్రి శిఖరమందున్న ఆలయమున వర్షాకాలమేఘమువలె నున్న శ్రీవేంకటేశ్వరుడు భక్తుల కంతర్యామిగానుండి కృపతోఁ జాలినంత ద్రవ్యమును వర్షించెను. 115

తొమ్మిది సంవత్సరములు దీక్షతో జేయబడిన రామక్రతువు లన్నియు వైభవోపేతములైనను శ్రీవేంకటాచలమునఁ నొనరింపఁ బడిన మహాక్రతువున కవి వైభవములో నొక యల్పభాగమున కును సరిపోవు. 116

ఆ మహాక్రతువున నూటయెనిమిది హోమకుండములు, నూట యెనిమిది శ్రీభాష్యభగవద్విషయ పారాయణములు, వేంకటాచల మహాత్మ్యముల పఠనములు మొదలైన విశేషములు కలవు. వేయి మంది పండితులు. సేవార్థులకు సంఖ్యయే లేదు. 117

నూటయెనిమిది దివ్యదేశములలోనుండు విద్వాంసులందఱు తఱచుగా వేంకటాచలమునకు విచ్చేసిరి. 118

ఆసమయమున వేంకటాచలము నూటయెనిమిదిమంది శాస్త్రవేత్తలు మఱియు శ్రీభాష్యభగవద్విషయార్థనిష్ఠులు కలిగి వారిచే ముక్తులతోనిండియుండిన వైకుంఠలోకమువలె వెలుగొందుచుండెను. 119

నూటయెనిమిది తెల్లనిగొడుగులచేఁ జేయఁబడిన శ్రీరామ పట్టాభిషేచనము పూర్వమున నయోధ్యలో నొకగొడుగుతోఁ జేయఁ బడిన రామపట్టాభిషేకమును పరిహసించుచున్నట్లుండెను. 120

సర్వేఽపి వైష్ణవగణా లసితోర్ధ్వపుండ్రాః
భాంతి స్మ వేంకటపతేః పదసేవనేషు ।
అర్చావతారవిభవం పరిభోక్తుకామాః
ప్రాప్తా వికుంఠనగరాదివ నిత్యముక్తాః ॥ 121

శేషాద్రౌ కృతరామభద్రవిలసత్పట్టాభిషేకోత్సవే
సౌమిత్రి ర్యతిశేఖరః ఖలు *సుమిత్రానందసంధాయకః,
తద్భారోద్వహనాత్తథా చ భరతో గోపాలవర్యోత్తమ
శ్శత్రుఘ్నోఽభవ దార్యసేవనపరో రామానుజార్యః కవిః ॥

విద్వాంసో మునయో వసిష్ఠముఖరాః శ్రీరామదూతాః పరం
సర్వే భక్తజనా, వినూత్నవిభవో దివ్యో దరీదృశ్యతే ।
స్తంభో రామజయధ్వజో హరిరసౌ శ్రీవేంకటాధీశ్వరః
కర్తా కారయితా సమస్తజగతాం క్షేమః ఫలం శాశ్వతమ్ ॥ 123

సర్వేషామపి భోజనాదిపతిః శ్లాఘ్యా హి తస్మిన్ క్రతౌ
పేకైకస్య చ షోడశాధికశతం రూప్యాణి మార్గవ్యయః ।
దత్తా తత్క్రతుదక్షిణా సువిదుషాం తస్మాత్ప్రభూతా తథా
పూర్వం తత్ర న జాతవన్న భవితేతీ త్యాలోచ్యతే ద్రష్టృభిః ॥ 124

తత్పూర్వం తత్ర తత్ర క్రతుషు భువి శతం సప్త సంస్థాపితా యే
స్తూపా స్సర్వేఽపి తత్ర స్థితశుభదమహాస్తంభపర్యంతసృష్ట్యైః ।
తత్తత్స్థానాక్షరాంకా వృషగిరిగతతత్స్తంభ సందర్శనేన
ప్రాయస్సర్వేఽపి దృష్టా ఇవ శుభఫలదాః ప్రేక్షకాణాం భవన్తి ॥

---

* క్రతురాట్, తస్మిన్—క్రతుశ్రేష్ఠే
* సుమిత్రానందసంధాయకః—సుమిత్రాణామ్—శోభనసుహృదామ్
ఆనందదాయకః, సుమిత్రాయాః ఆనందసంధాయకః—

విరాజిల్లుచున్న ఊర్ధ్వపుండ్రములుగల శ్రీవైష్ణవులందరు గుంపులుగుంపులుగా శ్రీవేంకటేశ్వరుల శ్రీపాదముల సేవించుటకై వేంచేయుచున్నప్పుడు అర్చావతారవైభవమును, సేవించుటకై వైకుంఠమునుండి యరుదెంచిన నిత్యముక్తులవలె కనుపట్టుచుండిరి. 121

వేంకటాచలమునఁ జేయఁబడిన శ్రీరామపట్టాభిషేకోత్సవమున సుమిత్రుల కానందమును కలిగించుచున్న శ్రీమన్నారాయణ జీయరుస్వాములు సుమిత్ర కానందమును కలిగించుచున్న లక్ష్మణుఁడైరి. అటులనే క్రతుభారమును వహించుటచే శ్రీగోపాలాచార్యులు భరతుఁడైరి. వచ్చినపెద్దలకు సేవలొనర్చుటవలన గుదిమెళ్ళరామానుజాచార్యకవులు శత్రుఘ్నుఁడైరి. 122

విద్వాంసులందఱు వసిష్ఠుడు మొదలగు మునులు. భక్తజనులందఱు శ్రీరామదూతలు, నూతనవైభవముగల క్రతుస్తంభము శ్రీరామవిజయధ్వజము. శ్రీవేంకటేశ్వరుఁడు యజ్ఞకర్త, కారయిత. ఫలము ప్రపంచమునంతటికి శాశ్వతమైన క్షేమము. 123

ఆ క్రతువున నందఱికి భోజనాదివసతులు శ్లాఘ్యతరములుగా నుండినవి. ఋత్విక్కులకుఁ బండితులకు నూటపదియాఱురూప్యములు మార్గవ్యయములు యజ్ఞదక్షిణగా నొసంగఁబడినవి. విశిష్ట విద్వాంసులకు విశేషబహుమతులు కావింపఁబడినవి, అందువలన నా తిరుమలలోఁ బూర్వమున నీలాటివైభవము జరుగలేదు ముందు జరుగబోదని ప్రేక్షకు లనుకొనిరి. 124

పూర్వమందచ్చటచ్చట నిర్మింపబడిన స్తూపము లన్నియు నచ్చటచ్చట నామాంకితములై మహాస్తంభముచుట్టు నిర్మింపబడినవి, ఈ స్తంభమును దర్శించినంతలో దర్శించువారి కన్నిటిని దర్శించినటుల ఫలము నొసంగును. 125

ఇత్థం వృషాచలతలే నవవర్షదీక్షా
ముత్సృజ్య పుష్కరిణికాసలిలే విగాహ్య ।
శ్రీమాన్ త్రిదండియతిశేఖరసార్వభౌమో
రేజే శతక్రతుసమో విబుధైకవంద్యః ॥ 126

శ్రీమద్వేంకటనాయకస్య కరుణాసింధో రమేయాత్మనః
కల్యాణోత్సవవైభవం బహువిధాన్ భోగా న్విధాయ క్రమాత్ ।
దేవస్థాననగతాధికారిభిరసౌ సంప్రాప్య సద్గౌరవం
శ్రీనారాయణసంయమీశ్వరవరో మాన్యశ్చధన్యోఽభవత్ ॥ 127

అవభృథేఽవసితే వృషభాచలా
దథ యథాయథ ముచ్చలితే జనే ।
యతిపతిః పరిపూర్ణమనోరథో
మతిమగా న్నిగమాంతవివర్ధనీమ్ ॥ 128

వేదాంతభాష్యభగవద్విషయప్రచార
మాసేతు శీతనగ మార్యజనేషు కర్తుమ్
మేనే త్రిదండియతిరాణ్ణ చ తేన సర్వం
సంకల్పితం ఖలు వృథా భవతీహ లోకే ॥ 129

శ్రీభాష్యం విరచయ్య వైదికవిశిష్టాద్వైతతత్త్వం వదన్
వేదాంతం సురభారతీయ మకరోద్వ్యాప్తం యతీంద్రః పురా ।
పశ్చాద్ద్రావిడదివ్యవేదశిఖరవ్యాప్తిం విధాతుం ముదా
ప్రాప్తశ్శ్రీయతిరాజ ఏవ హి పునశ్శ్రీరమ్యజామాతృతామ్ ॥ 130

విబుధైః — విద్వద్భిః, దేవైశ్చ.

ఇటుల తిరుమలలో నవవర్షదీక్షను ముగించి, స్వామిపుష్కరిణిలో నవభృథస్నానమాడి శ్రీమత్త్రిదండి శ్రీమన్నారాయణ జీయరుస్వాములు విద్వాసులచే సేవింపబడుచు దేవతలచే సేవింపబడుచున్న శతక్రతువువలె భాసించుచుండిరి. 126

శ్రీమన్నారాయణసంయమీశ్వరులు తెలియనలవి కాని స్వరూపముకలవాడై కరుణాసముద్రుడైన శ్రీవేంకటేశ్వరస్వామికి కల్యాణోత్సవవైభవమును, క్రమముగా నానావిధములైన భోగములను గావించి దేవస్థానాధికారులచే మంచి గౌరవమునొంది ధన్యులై జగన్మాన్యులైరి. 127

యజ్ఞాంతస్నానము జరిగి, వచ్చినవారు తిరుమల నుండి తమతమ స్థానములకువెళ్ళుచుండగా జీయరుస్వాములు సంపూర్ణ మనోరథులై యుభయ వేదాన్తముల నభివృద్ధిని గావింప నిశ్చయించుకొనిరి. 128

త్రిదండియతిరాజులు సేతువునుండి హిమాచలమువరకు నార్యజనములలో శ్రీభాష్యభగవద్విషయములను ప్రచారమొనర్ప దలంచిరి. భూమిలో వారి తలంపెన్నటికిని వ్యర్థముకాదు. తప్పక సిద్ధించును. 129

పూర్వకాలమున భగవద్రామానుజులు యతీంద్రులై శ్రీభాష్యమును రచించి విశిష్టాద్వైత తత్త్వమునునుడువుచు సంస్కృత వేదాన్తమును వ్యాప్తమైనదానినిగా నొనర్చిరి. ద్రావిడ వేదాన్త వ్యాప్తిని గావించుటకై సంతసమున శ్రీభగవద్రామానుజులే మణవాళమహామునులై యవతరించిరి. 130

కాలేఽస్మిన్ కలిదోషదూషితతరే విద్వత్కృతే ప్రాయశో
లుప్తం ద్రావిడసంస్కృతాత్మకమిదం వేదాన్తయుగ్మం పునః ।
ప్రోద్ధర్తుం జగతీతలే వ్యవతరచ్ఛ్రీవైష్ణవశ్రీనిధిః
శ్రీనారాయణ రామసోదరముని ర్లోకస్య భాగ్యోదయాత్ ॥ 131

శ్రీభాష్యాచార్యపీఠం స్థిరతరమధునా స్థాపయిత్వా సమంతాత్
ప్రాప్తానాం పండితానాం గురువరముఖతో భాష్యవిజ్ఞానభాజామ్ ।
సమ్యక్కృత్వా పరీక్షాం తదనుగుణవశాద్యోగ్యతాపత్రమేకం
దత్వా దాస్యంతిపీఠా న్న్యయుత బహుమతిం వార్షికీంజీవితాంతమ్ ।

షష్ట్యుత్తరత్రిశతరూప్యమయీం చ వృత్తిం
దాస్యంతి భాష్యవిదుషాం పరిపోషణాయ ।
తజ్జీవితాంత మథ తస్య చ ధర్మపత్న్యై
భాగం తృతీయమపి తత్ర బహూకృతం స్యాత్॥ 133

శ్రీరంగధామ్ని భగవద్విషయస్యపీఠం
సంస్థాప్య తత్ర చ పరీక్ష్య విదాం వరాణామ్ ।
శ్రీభాష్యతత్త్వవిదుషామివ వార్షికీం తాం
దాస్యంతి వృత్తి మనిశం నిగమాన్తవృద్ధ్యై ॥ 134

శ్రీభాష్యదివ్యభగవద్విషయాభివృద్ధ్యై
పీఠద్వయస్య వసు షోడశలక్షసంఖ్యమ్ ।
సంస్థాప్యతే స్థిరతయా చ తదీయవృద్ధ్యా
సంచాల్యతే హ్యధికృతై స్సకలం చ పశ్చాత్॥ 135

సభ్యాశ్చ లక్షసంఖ్యాకాః ప్రయచ్ఛన్తి మతాదరాత్ ।
ఏకైకసభ్యతాసిద్ధ్యై సద్యో రూపాణి షోడశ ॥ 136

ఇక్కాలమున విద్వద్వంశములు కలిదోషదూషితములగు టచే లుప్తమైన ద్రావిడ సంస్కృత రూపమైన వేదాన్త యుగ్మము నుద్ధరించుటకై మరల రామానుజులే లోకభాగ్యము వలన శ్రీవైష్ణవ శ్రీనిధియైన శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వాములై యవతరించిరి. 131

ఇప్పుడు శ్రీభాష్యాచార్యపీఠమును స్థిరముగా నిలిపి అన్ని ప్రాంతములనుండి వచ్చిన, గురుముఖముగా శ్రీభాష్య విజ్ఞాన మును సంపాదించిన పండితులను పరీక్షించి దానికనుగుణముగా యోగ్యతాపత్రములనొసంగి యాచార్యపీఠములనుండి వారి జీవి తాంతము వార్షికబహుమతిగా మూడువందల యిరువదిరూప్యముల నొసంగువిర్పాటునంగావించిరి. 13

శ్రీభాష్యవేత్తల పరిపోషణమునకువారిజీవితాంతము మూడు వందల యిరువది రూప్యములనిచ్చి వారియనంతరము వారిధర్మ పత్నికిన్ని ఆ బహుమతిలో మూడవవంతు నొసంగుచుందురు.133

శ్రీరంగమున భగవద్విషయ పీఠము నుంచి యచ్చట భగ వద్విషయమున విద్వాంసుల బరీక్షించి వారికిని శ్రీభాష్య పండితు లకు వలెనే వేదాన్తాభివృద్ధికై వార్షికబహుమతినొసంగుచున్నారు.134

శ్రీభాష్యభగవద్విషయముల యభివృద్ధికై స్థాపించిన శ్రీభాష్య భగవద్విషయాచార్యపీఠముల రెండింటికిని మూలధనము పదియారు లక్షలు నిలువచేయబడి వాటి వడ్డీచే బహుమతులు నడి పించ తలంచబడినది. 135

దీనికి సభ్యులు లక్షమంది మహాభిమానులు ఒక్కొక్క సభ్యత్వమునకు పదియారు రూప్యముల చొప్పునఒక్కమారు మాత్రము ఒసంగవలెను. 136

సర్వం చైత ద్వత్సరాంతర్విధాయ
సుస్థం స్వస్థం శ్రీయతే పీఠయుగ్మమ్ ।
సత్సంకల్పో సంయమీంద్రస్య తస్య
స్వల్పోఽనల్పో నో కదా నిష్ఫల స్స్యాత్ ॥ 137

రామానుజార్యయమినాం మహతీయ మాజ్ఞా
సద్భాష్య రక్షణ మథో శఠకోపసూక్తేః ।
వ్యాఖ్యావిశేషపరిపోషణ మిత్యతస్సా
శ్రీవైష్ణవైశ్చ సకలైః పరిపాలనీయా ॥ 138

త్రిదండినారాయణ సంయమీంద్రైః
కృతేషు కార్యేషు మహత్తరేషు ।
మహా నయం శ్రీపతితోషహేతు
ర్వేదాన్త యుగ్మోద్ధరణాత్మకం యత్ ॥ 139

నాథాదిపూర్వగురురక్షిత వైష్ణవశ్రీ-
సౌధస్య సుస్థిరతయా స్థితిహేతుభూతమ్ ।
స్తంభద్వయం ఖలు మహ న్నిగమాంతయుగ్మం
తద్రక్షణం పరతమం భువి వైష్ణవానాం ॥ 140

అస్మిన్నబ్దే తు సౌమ్యే నభసి సమభవ త్షష్టిపూర్త్యుత్సవోఽపి
శ్రీమన్నారాయణాఖ్యా విలసితసుపరివ్రాజకాచార్యమౌళేః ।
తస్మిన్ కాలే సపర్యాం సకలనిగమసంపూర్ణవిద్వద్వరేణ్యైః
విప్రైః శ్రీరష్టషట్సంఖ్యానిచితశతమితైః కారితో బ్రహ్మయజ్ఞః ॥ 141

శ్రీమన్నారాయణయతిపతేః షష్టిపూర్తిః పునస్స్యాత్
వింశత్యూర్ధ్వం శతమిహ సమాః వర్ధతాం సోఽయమార్యః ।
శ్రీమద్రామానుజమునిరివ స్వార్థముత్సృజ్య లోకే
లక్ష్మీభర్తు శ్రుతిహిత మతస్థాపనాచార్యవర్యః ॥ 142

Accn. No. 5592



ఇదియంతయు నీసంవత్సరములోపల సమకూర్చి స్థిరపరచి రెండుపీఠములు నిలుపబడెను. శ్రీజీయరు స్వాములు తలంచిన కార్యమల్పమైనను గొప్పదియైనను నిష్ఫలము కాజాలదు. 137

"శ్రీరామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతా" యను భగవద్రామానుజార్యదివ్యాజ్ఞ శ్రీభాష్య భగవద్విషయ రక్షణమేను. అందువలన నాయాజ్ఞ శ్రీవైష్ణవులందరిచే పరిపాలింపబడదగినది.

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణజీయరుస్వాములచే గావింపబడిన మహత్తర కార్యములలో నుభయవేదాంతసముద్ధరణ రూపమైన కార్యక్రమము విశేషముగా శ్రీపతికి సంతోషకారణమైనది. 139

శ్రీనాథమునులు మొదలుకొని పూర్వాచార్యులచే రక్షింపబడిన వైష్ణవశ్రీసౌధమునకు నుభయవేదాంతములు స్థిరముగా నిలచియుండుటకేర్పరుపబడిన రెండాధారస్తంభములు. వాటి రక్షణము శ్రీవైష్ణవులకు శ్రేష్ఠమైనది. 140

ఈ సౌమ్యనామ సంవత్సరమున పరమహంస పరివ్రాజకాచార్యులైన శ్రీమన్నారాయణ జీయరుస్వాములకు శ్రావణమాసమున షష్ట్యబ్దపూర్త్యుత్సవముబదరిలో జరుపబడినది. ఆ సమయమునబదరిలో నూటయెనిమిదిమంది ఘనపాఠులతో బ్రహ్మయజ్ఞము గావింపబడినది. 141

కావున నార్యవరులైన శ్రీమన్నారాయణజీయరుస్వామి వారికి మరియొక షష్టిపూర్తి జరిగి శ్రీభగవద్రామానుజస్వామివలె ఈలోకమున నూటయిరువది సంవత్సరములు వేంచేసియుండి నిస్వార్థులై శ్రీపతి మతమై శ్రుతిహితమైన విశిష్టాద్వైతమతస్థాపకులగుదురుగాత ! 142

THE ACADEMY OF SANSKRIT RESEARCH
[illegible]
(KARNATAKA STATE)

శ్రీ రంగనాథామలవీక్షణేన
మ హోజ్జ్వలో లోకహితం ప్రకుర్వ
న్నా రాయణాఖ్యో యతిసార్వభౌమో
రా మానుజోఽయం రమతేధరణ్యామ్ ॥ 143

య స్యప్రభావాబ్ధితరంగసూక్ష్మా
ణ వోఽపి లోకోత్తరకార్యదక్షాః ।
రా జీవనేత్రోఽయ మశేషపుంసాం
మా న్యోవదాన్యో యతిరాజరాజః ॥ 144

ను నోద యో రామవిశేషభక్త్యాం
జ నా న నేకాన్ కరుణార్ద్రచిత్తః ।
జీ యాత్పరార్థాయ కృతావతారః
య తీశ్వర స్సోఽయ మతీవ ధన్యః ॥ 145

రు రోధ యో దుర్మతయుక్తివాదాన్
స్వా భీష్టవేదాంతవిచారదక్షః ।
మీ మాంసయా సోఽయమధీశ్వరస్య
చి న్మాత్రభావం శిథిలీచకార ॥ 146

రం గేశకైంకర్యరతస్తదీయో
జ యధ్వజోఽయం జగదేకవంద్యః ।
య తీశ్వరో వైష్ణవధర్మగోప్తా
తు రీయదివ్యాశ్రమభృద్విభాతి ॥ 147

---

పై శ్లోకముల మొదటి అక్షరముల కూర్పును గమనించవలెను.

శ్రీమన్నారాయణులనెడు యతిసార్వభౌములు శ్రీరంగనాథు నికటాక్షమువలన లోకహితకార్యముల నొనర్చుచు నుత్సవములచే విరాజిల్లు రామానుజావతారులై భూమిపై విహరించుచున్నారు.143

ఎవరి ప్రభావమును సముద్రములోని తరంగముల సూక్ష్మాణువులుకూడ లోకోత్తరకార్యములఁజేయఁజాలునో యట్టి యీ యతిరాజరాజులు రాజీవనేత్రులు మహాదాతలు అందఱికిని గౌరవింపఁదగినవారు. 144

ఎవరు కరుణార్ద్రచిత్తులై యనేకజనులను రామభక్తియందు ప్రేరేపించిరో యట్టి పరార్థమునకై యవతరించిన యతివరులు మిక్కిలి ధన్యులుగా వర్ధిల్లుదురుగాత. 145

ఎవరు దుర్మతయుక్తివాదముల నిరోధించిరో, తమకభీష్టమైన యుభయవేదాన్తముల విచారమున కుశలులో యట్టి యతిశేఖరులు బ్రహ్మమీమాంసచే జగదీశ్వరుని చిన్మాత్రభావమును తొలంగించిరి. 146

శ్రీరంగనాథుని కైంకర్యపరులై వారిజయధ్వజమై జగదేకవంద్యులై వైష్ణవధర్మరక్షకులైన యతీశ్వరులు పరమహంసాశ్రమమును వహించి ప్రకాశించుచున్నారు. 147

సర్వత్ర దేవనిలయేషు నవప్రతిష్ఠాం
జీర్ణేషు తేషు చ సముద్ధరణం విధాయ ।
శ్రీనాయకార్చ్యవిభవం ప్రకటీకరోతి
శ్రీమత్త్రిదండియతిరాజవరో జగత్యామ్ ॥ 148

శ్రీపాంచరాత్రాగమసంహితానా
మలభ్యతాం వీక్ష్య యతీశ్వరోఽయమ్ ।
ముద్రాపయన్ తాః పునరర్చ్యమూర్తీః
జీర్ణా ఇవ స్థాపయతి ప్రమోదాత్ ॥ 149

భృతే ర్దానతో భాష్యవిద్భ్యో మహద్భ్యః
సదా గ్రంథదేవాలయోద్ధారతశ్చ ।
యతీశోఽయ మాస్తే ధరణ్యాం ప్రమాతృ
ప్రమాణప్రమేయాభిరక్షైకదీక్షః ॥ 150

మందస్మితో మధురభాషణభూషణశ్రీ
రాజానుబాహు రరవిందవిశాలనేత్రః ।
కాషాయదండపరిమండితదివ్యగాత్రో
రామానుజోఽయ మపరో నహి తత్ర శంకా ॥ 151

నారాయణః పరతమో న పర స్తతోఽన్యః
శేష స్త్వమీ చిదచితః ఖలు తస్య శేషాః ।
తత్త్వత్రయం మిళితమేకమతో విశిష్టా
ద్వైతం మతం శ్రుతిహితం ప్రవదంతి సంతః ॥ 152

శ్రీమత్త్రిదండియతిరాజవరులు అంతట దేవాలయములలో నూతనప్రతిష్ఠలను, జీర్ణములైన దేవాలయముల పునరుద్ధరణను గావించుచు నర్చావతారవైభవములను భూమిపై ప్రకటించుచున్నారు. 148

ఈజియ్యరుస్వాములు పాంచరాత్రాగమ సంహితలు లభ్యము కాకుండుటఁ దిలకించి వాటిని పునర్ముద్రణము జేయించి జీర్ణములైన యర్చామూర్తులనువలె ప్రమోదమున స్థాపించుచున్నారు. 149

ఈయతీశ్వరులు భాష్యవేత్తలైన పెద్దలకు జీవనవార్షికముల నొసంగుచు గ్రంథదేవాలయోద్ధరణములచే భూమిపై ప్రమాతలను ప్రమాణములను ప్రమేయములను రక్షించుటకై యేకదీక్ష వహించి యున్నారు. 150

వీరు మందస్మితముకలిగి మధురభాషణములు కలిగి అజాను బాహువులై కమలములవలె విశాలనేత్రములుకలిగి కాషాయములచే నలంకృతమైన దివ్యగాత్రము గలిగియుండుటవలన రెండవభగవద్రామానుజులనుటలో సందియములేదు. 151

నారాయణుఁడు పరతముఁడు. అతనికన్న నితరుఁడు పరతముఁడు లేడు. తక్కిన చిదచిత్తులానారాయణునికి శేషభూతులు (శరీరభూతులు) చిదచిదీశ్వరతత్త్వములు మూఁడును కలసి యొకటే వస్తువగును గాన విశిష్టాద్వైత మనఁబడును. ఇదియే శ్రుతిహితమని పరమవైదికులు నుడువుచున్నారు. 152

శ్రుతివిదితవిశిష్టాద్వైతసిద్ధాన్త మేవం
దిశి విదిశి జనేషు ఖ్యాపనాయావతీర్ణః ।
పునరపి వసుధాయాం లక్ష్మణార్య స్స నోచేత్
న హి భవతి తదన్యస్యేదృశో హి ప్రభావః ॥ 153

జయతు భువి విశిష్టాద్వైత మాచంద్రసూర్యం
జయతు యతివరస్య శ్రీభాష్య మస్త్వైరదూష్యమ్ ।
జయతు శఠరిపో శ్శ్రీసూక్తిజాలం విశాలం
జయతు యతికులేశ స్త్వేష నారాయణార్యః ॥ 154

శ్రీమన్నారాయణరామానుజజీయ్యర్స్వామినే సదా స్యాత్ ।
మంగళ మమంగళానాం శమయిత్రే నిగమాంత యుగళగోప్త్రే ॥

ఇతిశ్రీమత్సదాచార్య కృపాలబ్ధ సారస్వతస్య శ్రీకృష్ణమాచార్య శతావధానినః కృతిషు గురువంశమహాకావ్యాంతర్గతే-

* శ్రీ శ్రీ శ్రీ *

త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ
జీయరు స్వామినాం చరిత్రే

ప్రథమభాగః

= సమాప్తః =

వీరు శ్రుతిప్రసిద్ధమైన విశిష్టాద్వైత సిద్ధాన్తము నేవిధముగా ప్రతిదిక్కున జనులలో వ్యాపింపజేయుటకై యిల భూమియందు వతరించిన రామానుజులు కాకుండిన నితరులకిలాటి ప్రభావముం డదుకదా. 153

విశిష్టాద్వైతము చంద్ర సూర్యులున్నంతవరకు భూమిపై విజయము నొందుగాత. అన్యులచే నూహింపనలవికాని భగవద్రా మానుజుల శ్రీభాష్యము విజయము నొందుగాత. విశాలమైన యాళ్వారుల శ్రీసూక్తిజాలము విజయము నొందుగాత. ఇట్టి శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వాములు విజయము నొందు దురుగాత. 154

అమంగళములు నశింపజేయుచు నుభయ వేదాన్తముల నుద్ధరించుచున్న శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వామివారికి మంగళమగుగాత. 155

ఇది శ్రీమత్సదాచార్య కృపాలబ్ధ సారస్వతులగు శ్రీకృష్ణమాచార్య శతావధానికృత గురువంశమహాకావ్యాంతర్గత-

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణరామానుజజీయరు స్వామివారి చరిత్రము ప్రథమభాగము సమాప్తము.

శ్రీమతేరామానుజాయనమః

శ్రీ శ్రీ శ్రీ

# త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామినాం చరిత్రే

## ద్వితీయభాగః

శ్రీమన్నారాయణయతిపతే శ్లోకచిత్రం పవిత్రం
పశ్చాద్వృత్తం చరిత మమలం భక్తితోఽహం లిఖామి।
సంస్థాప్యాదౌ వృభ.ను నిగమాన్తా ఖ్యకాచార్యపీఠం
తత్రద్ఘ్నామ్నై సద్వృతముకరోత్సుస్థిరాం చ వ్యవస్థామ్। 1

ఆచార్యపీఠా త్ప్రతివర్ష మాశు
క్లుప్తం ధనం యోగ్యతయా ప్రదేయమ్
పరీక్ష్య సద్భ్యో నిగమాంత విద్భ్యః
ప్రదీయతే వార్షిక మప్రమాదాత్॥ 2

ప్రత్యబ్దమేవహి శరన్నవరాత్రకాలే
విద్వద్విదా విజయవాడపురే యతీశా
వేదాన్తయుక్ప పరిషత్పరిపాల్యమానా
జేజీయతే నిఖిలపండితమండితా సా॥ 3

తథా బదర్యాం నిరతాన్నదాన
వ్యవస్థితిం భక్తజనార్జితేన
ద్రవ్యేణ చక్రే యతిసార్వభౌమో
నారాయణాఖ్యో నయవిద్వరిష్ఠః॥ 4

శ్రీమతే రామానుజాయనమః

శ్రీ శ్రీ శ్రీ

# త్రిదండి శ్రీమన్నారాయణరామానుజ జీయరు స్వామివారి చరిత్రము

## ద్వితీయ భాగము

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వామివారి యొక్క లోకచిత్రమై పవిత్రమై నిర్దోషమై తరువాత జరిగిన చరిత్రను నేను భక్తితో వ్రాయుచున్నాను. మొదట నుభయ వేదాన్తాచార్య పీఠమును స్థాపించి దాని రక్షణకై వారు తొందరగా దృఢమైన వ్యవస్థను గల్పించిరి.

ఉభయ వేదాన్తాచార్య పీఠము నుండి ప్రతి సంవత్సరము పరీక్షించి వారివారి యోగ్యతననుసరించి యేర్పరచి వార్షికసన్మానముగానీయందగిన ధనము సజ్జనులైన యుభయ వేదాన్తవేత్తలకు పొరపాటు లేకుండ తొందరగా నీయఁబడుచున్నది. 2

విద్వాంసుల నెఱింగిన శ్రీ జీయరు స్వామిచే విజయవాడ యందు శరన్నవరాత్రులలోఁ బోషింపఁబడుచున్న యా యుభయ వేదాన్తసభ పండిత ప్రకాండులచే నలంకరింపబడి ప్రతి సంవత్సరమభివృద్ధినొందుచున్నది. 3

ఆ విధముగా నీతివేత్తలలో శ్రేష్ఠులైన యతిసార్వభౌములైన శ్రీమన్నారాయణ జీయరు స్వామివారు బదరికాశ్రమ క్షేత్రమున భక్తజనులవలన నార్జించిన ద్రవ్యముచే నిరతాన్నదానము నేర్పరచిరి. 4

శ్రీ వేంకటాచలే శ్రీమ। త్పాంచరాత్రాగమోదితమ్
సంకల్ప్య యతిరాట్ కర్తుం। లక్ష్మీనారాయణక్రతుమ్॥ 5

అష్టోత్తర సహస్రేషు। కుండేషు హవనం తథా
లక్ష్మీనారాయణశ్రీమ। త్ప్రతిష్ఠా చ విధానతః॥ 6

కర్తవ్యా త్రిసహస్రైశ్చ। భావ్యమృత్విగ్వరైరితి
నిర్ణయమకరోత్పూర్వం। శ్రీమన్నారాయణో యతిః 7

హరిధాత్ర్యాఖ్యవర్షేతు। జ్యేష్ఠే కృష్ణదశే తథా
సమారబ్ధః క్రతుస్తత్ర। పంచమ్యాం వేదపారగైః 8

ఆసేతుశీతనగమధ్యవిరాజమానా
స్సంభూయ సర్వ ఋతయో వ్రతినో గృహస్థాః
ప్రాప్తాః ప్రహృష్టమనసః క్రమశశ్చలక్ష్మీ
నారాయణక్రతువరే వృషశైలమేవ 9

యస్యాధినేతా ఖలు తత్ర లక్ష్మీ
నారాయణః కారయితా యతీశః
శ్రీవేంకటాద్రౌ క్రతురప్యపూర్వః
కస్తత్ర లోపోఽస్త్యగతస్య లోపః 10

తత్ర వ్యరోచన్త సమప్రదేశే
శాలా విశాలాః క్రమశస్త్వనేకాః
కుండైరనేకైః పరితశ్చ లక్ష్మీ
నారాయణేనాశ్రిత మధ్యభాగాః॥ 11

వర్షాభావాద్వృషగిరి తలే కర్తుమాద్రాక్రతుంతం
నాంగీచక్రుర్వృషభగిరిరాట్ స్థాననేతృత్వదక్షాః
వృష్టిస్స్యాచ్చేద్ధవనవిధినాత్వత్కృతేనాత్రపూర్వం
పశ్చాద్భూయాత్క్రతురయమితిప్రోచురార్యంయతీశమ్ 7(1)

శ్రీమన్నారాయణయతివరో వాచమేతాంనిశమ్య
శ్రీశైలేశప్రథితవిభవం దర్శయన్ స్వాత్మశక్తిమ్
వ్యక్తీకర్తుంనిగమవిహితా మిష్టిమేకాం విధాతుం
చక్రేబుద్ధిం సకలసుజనా మోదితశ్చైకకుండే 7(2)

నిత్యాగ్నిహోత్రనిరతాన్నిగమప్రవీణా
నాహూయ తత్ర చతురశ్చతురోయతీశః
కారీరికేష్టిమకరోద్దివసత్రయోఽపి
వృష్ట్యై ఫణీన్ద్రగిరినాథ కృపావిశేషాత్ 7(3)

కారీరికేష్టివిధినా చరమేఽహ్ని చాశ్వం
నీలైకవర్ణమఖిలాగమకార్యదక్షాః
సంపాద్యపూర్ణకలశస్థజలైరసించన్
తత్కంపనాత్పురతఏవవవర్షమేఘః 7(4)

వర్షాగమోఽభవదథోక్రతురాట్ప్రభవాత్
శేషాచలేశకృపయా వృషశైలమూర్ధ్ని
క్రత్వర్థకల్పితతృణచ్ఛదయజ్ఞశాలాః
హర్తుం సముద్యతఇవప్రబలస్తదానీమ్ 7(5)

తదాయజ్ఞవిధానజ్ఞో । గోపాలాచార్య సన్నిధౌ
ప్రాప్యసంయమినాథాజ్ఞాం । వృష్టిరోధమథాకరోత్ 7(6)

వేంకటాచల దేవస్థానాధికారులు మొదలు తిరుమలయందు వర్షములేనందున నాలక్ష్మీనారాయణ క్రతువు నొనరించుట కంగీకరించలేదు. వారు మొదటనేదైనమీరొనరించిన యజ్ఞముచేవర్షము కురిసెనేని పిదప నామహాక్రతువు కాగలదని శ్రీమన్నారాయణ జీయర్స్వామితో నుడివిరి. 7(1)

శ్రీమన్నారాయణజీయర్స్వామి యీమాటనువిని శ్రీ వేంకటేశుని సుప్రసిద్ధమైన వైభవమును జూపించుచు తమయాత్మశక్తిని ప్రకటించుటకు సజ్జనులననుమతిని బడయుచు వేదములో వర్షమునకై విధింపఁబడిన "కారీరి" యనుఇష్టిని యేకకుండమందుజేయుటకు సంకల్పించెను 7(2)

నేర్పుగల జీయర్స్వామి నిత్యాగ్నిహోత్రనిరతులై వేదములోఁ బ్రవీణులైన నలుగురు ఋత్విజుల నాహ్వానించి శ్రీవేంకటాచలపతి కృపవలన వర్షమునకై కారీరికేష్టిని మూడుదినము లొనరించెను. 7(3)

కారీరికేష్టివిధిప్రకారము చివరదినమున సకలాగమకార్యదక్షులైన ఋత్విజులు వేరురంగులేక కేవలము నల్లగానున్న గుడ్డమునుసంపాదించి దానిపై పూర్ణకలశములోని తీర్థమును జల్లిరి. అదివాటిని దులుపుకొనకముందే మేఘము వర్షించెను 7(4)

పిమ్మట నాక్రతురాజ ప్రభావమువలన శ్రీ వేంకటేశునికృపచేత నావర్షము లక్ష్మీనారాయణ క్రతువునకై నిర్మించిన గడ్డికప్పుగల యజ్ఞశాలలను హరించుటకు సిద్ధమైనట్లు తిరుమలయందు మితిమీరెను 7(5)

పిదప నాసమయమున యజ్ఞవిధానమునెఱింగిన యొకఋత్విజుఁడు గోపాలాచార్యుల సన్నిధానమున శ్రీజీయర్స్వామి యాజ్ఞగొంది వర్షప్రతిబంధకమునొనరించెను 7(6)

యతిరాజులైన శ్రీజీయరుస్వామిగారు పూజ్యమైన పాంచ
రాత్రాగమమునఁజెప్పఁబడిన లక్ష్మీనారాయణక్రతువును శ్రీవేంకటా
చలమందుఁ జేయుటకు సంకల్పించి 5

వేయియెనిమిది కుండములలో హవనము చేయుటయు
అటులనేశాస్త్రవిధానమున లక్ష్మీనారాయణప్రతిష్ఠయుచేయదగినది
మూడువేలమంది ఋత్విగ్వరులు కావలయునని మొదటనే ప్రచార
మొనరించిరి. 6+7

ఈక్రతువు పరిధావి సంవత్సర జ్యేష్ఠ కృష్ణ పంచమినాడు
వేంకటాచలమున పెదపారగులైనవారిచే నారంభింపబడినది. 8

శ్రేష్ఠమైన యీలక్ష్మీనారాయణ క్రతువునందు హిమాచలము
మొదలుకొని సేతువువరకు మధ్యననున్న శ్రీశ్రీశ్రీ జీయరుస్వాము
లందఱు బ్రహ్మచారులు గృహస్థులు కలసి సంతుష్ట మానసులై
శ్రీవేంకటాచలమును జేరుకొనిరి. 9

ఆ క్రతువున యజ్ఞాధిపతి లక్ష్మీనారాయణుండుకదా! చేయిం
చువారు యతిసార్వభౌములైన శ్రీ జీయరుస్వామివారు. శ్రీవేంక
టాచలమందీక్రతు వపూర్వమైనది. దానిలోనేమి లోపముకలదు!
సేవించుటకక్కడికి వెళ్ళనివారిదే లోపము. 10

ఆ వేంకటాచలమందు సమానమైన ప్రదేశమందు ననేకమైన
శాలములైనయజ్ఞశాలలు మధ్యభాగములక్ష్మీనారాయణులచేనాశ్ర
యింపఁబడి యనేకకుండములతో నలుప్రక్కల ప్రకాశించెను. 11

కూపంచ తత్ర ఖనితం సుదృఢం నిబద్ధం
ప్రక్షాళనాయ పదయో శ్శుచయే జనానామ్
పానీయ యంత్రకగణాః పరితో నిబద్ధాః
పానాయ చామల జలస్య తదాఽఽగతానామ్ 12

తస్మిన్ క్రతౌ చలతి సంయమినాథశక్త్యా
వర్షాగమస్య సమయేఽపి న వర్షపాతః
యావత్క్రతోః పరిసమాప్తి బభూవ తస్మా
త్సంతత స్త్వతర్క్య విభవాః ఖలు మాదృశానామ్॥ 13

తస్మిం స్థలే తృణవినిర్మితమంటపానా
మగ్ని ప్రమాద మతిశంక్య కృతావ్యవస్థా
నాసీత్ప్రమాదక లవోఽపి యతిప్రభావాత్
సంకల్ప ఏవ హి సతాం సకలార్తిగోప్తా 14

ఋత్విజాం ప్రాతరేవాసా । శ్రీవేంకటగిరిశితుః
దర్శనాయ వ్యవస్థాఽఽసీ । త్పశ్చాదధ్వరసేవనమ్ 15

సహస్రకుండేష్వపి హవ్యవాహో
జ్వలంస్తదానీం వృషభాభిధాద్రేః
ఫణామణివ్రాతమయూఖవిస్ఫుర
చ్ఛేషాచలాఖ్యాం ప్రకటీచకార ॥

ఏకైకకుండే క్రమశశ్చలక్ష్మీ
నారాయణస్య ప్రతిమాం నిధాయ
యాగః కృత స్తత్ప్రతిమా చ హోత్రే
దత్తా మహాయాగసమాప్తి కాలే॥

వచ్చినజనులు పరిశుద్ధికొరకు పాదప్రక్షాళనముఁ జేసుకొనుటకై చేదుడుభావిత్ర వ్యబడి గట్టిగాకట్టఁబడినది. దర్శనార్థమువచ్చినవారికి స్వచ్ఛమైన నీరులభించుటకై కొళాయిలు పెట్టింపఁబడినవి. 12

ఆలక్ష్మీనారాయణక్రతువుజరుగుచుండగ వర్షములుపడవలసిన సమయమైనను శ్రీజీయరుస్వామిశక్తి చేఁగ్రతుసమాప్తియయ్యేంతవరకు వర్షముపడలేదు. అందువలన సత్పురుషులుమావంటివారి కూహింపశక్యముగాని వైభవము కలవారైయుందురుకదా? 13

ఆక్రతుస్థలమందు పూరితోనిర్మింపఁబడిన మంటపములకగ్ని ప్రమాదము కలుగునేమోయనిశంకించియగ్నిమావకయంత్రములు సిద్ధముగానుంచఁబడినవి. కాని శ్రీజీయరుస్వామి ప్రభావమువల నఁగొంచెమైన యేూలాటి ప్రమాదముకలుగలేదు. సజ్జనుల సంకల్పమే యన్నియాపదలవలన రక్షించునదికదా? 14

ఋత్విక్కులకు ప్రొద్దున మొదట శ్రీవేంకటేశ్వరదర్శనము పిదప యజ్ఞమునకు సన్నాయించుటకేర్పాటుచేయఁబడినది. 15

ఆసహస్రకుండ లక్ష్మీనారాయణ క్రతుసమయమందు అగ్నిహోత్రుడు సహస్రకుండములలోనుండుచు వృషభాచలమను పేరుగల యాపర్వతమునకు ఫణములయందున్న మణిసముదాయము యొక్కకిరణములచే ప్రకాశించుచున్న శేషుడే పర్వతమను పేరును అనగా శేషాచలమను పేరును ప్రకటింపజేసెను, 16

ఒక్కొక్క కుండసమీపమున క్రమముగా లక్ష్మీనారాయణ ప్రతిమనుంచి యాగమొనర్చఁబడినది. ఆ ప్రతిమ మహాయాగ సమాప్తికాలమున హోమమొనర్చిన హోతకొసంగఁబడినది. 17

భగవద్విషయస్య శ్రీ, భాష్యగ్రంధస్య సేవనమ్
బహుభిః పండితైస్తత్ర, కారితం తద్విదాంవరైః॥ 18

వేంకటేశ్వర మాహాత్మ్య, ముఖ్యగ్రంథచయస్య చ
పారాయణం కృతం తత్ర, ద్వైతాద్వైతస్థపండితైః॥19

దివ్యప్రబంధాధ్యయనస్యపశ్చా
దణ్ణంగరాచార్యవరశ్చ నిత్యమ్
సత్సంప్రదాయార్థగణస్య చర్చాం
గద్యాం కరోతిస్మ విదాంసుఖాయ॥ 20

తస్మిన్ క్రతౌ సకలపూజ్యతమేన తేన
నారాయణాఖ్యయతినాఽఖిల పండితైశ్చ
దేవాలయస్యపురతస్థితమంటపాన్త
ర్నిత్యం కృతాని వరధార్మికవాఙ్మఖాని॥ 21

ప్రత్యహం రాత్రికాలే తు। శ్రీపతేర్వేంకటేశితుః
వీథీసేవాకారితాఽత్ర। భక్తప్రీత్యైర్యతీందునా॥22

సర్వత్రతదర్శనసముత్సుకభక్తబృందై
శ్శేషాచలోఽప్యజనిమానవశైలరాజః
రాత్రిందివం విచరద్భిరపూర్వలక్ష్మీ
నారాయణక్రతువరే నయనాభిరామః॥ 23

మఠేషు సర్వేషు వసంతకూటే
సత్రేషు సర్వేషు మహాన్నదానమ్
చక్రుస్తదాఽఽసీన్న చ భోక్తృసంఖ్యా
న భోజ్యలోపోఽప్య భవత్ప్రధానీమ్॥ 24

భగవద్విషయముయొక్క శ్రీభాష్యగ్రంథముయొక్క సేవనము (పారాయణ) శ్రీభాష్య భగవద్విషయములఁ జక్కగా నెఱింగిన యనేక మంది పండితులచే నా యజ్ఞసమయమునఁ జేయఁబడినది— 18

వేంకటేశ్వరమహాత్మ్యము మొదలగు సమస్తపురాణేతిహాసముల పారాయణము ద్వైతాద్వైతమత పండితులచేఁ జేయింపఁబడినది— 19

దివ్యప్రబంధానుసంధానానంతరము ప్రతినిత్యము శ్రీఅణ్ణంగరాచార్యస్వామివారు పండితానందము కొఱకు సత్సంప్రదాయార్థముల చర్చనొనర్చుచుండిరి- 20

ఆ క్రతువునందు సర్వపూజ్యతములైన శ్రీమన్నారాయణ జీయరుస్వామివారిచేతను సమస్త పండితులచేతను శ్రీ వేంకటేశ్వరదేవాలయము ముందరనున్న మంటపములో నిత్యము శ్రేష్ఠమైన ధార్మికోపన్యాసము లొనర్పఁబడినవి. 21

ప్రతిదినము రాత్రికాలమున భక్తుల సంతోషము కొఱకయి శ్రీ వేంకటేశ్వరస్వామివీథిసేవ శ్రీయతీంద్రులైన జీయరుస్వామిచే నచ్చటఁ జేయింపఁ బడినది 22

అపూర్వమైన లక్ష్మీనారాయణ క్రతువునందు నంతట రాత్రింబవళ్ళు తిరుగుచున్న యజ్ఞదర్శన మహాకాంక్షల భక్తబృందములచేత వేంకటాచలము మానవపర్వత రాజమయి నేత్రముల కానందకరమాయెను- 23

ఆ యజ్ఞసమయమున అన్ని మఠములందు వసంతమంటపమున, నన్ని సత్రములందును మహాన్నదాన మొనర్చిరి- అప్పుడు భుజించువారి సంఖ్యలేకుండనుండెను. భుజింపఁ దగిన యన్నలోపముకాలేదు- 24

వేంకటాచలమందు లక్ష్మీనారాయణ క్రతువునందు రాత్రి సమయమున భక్తబృందమువచ్చినజన సంఘముల సంతోషము నకై హరిభజనాదులచేత సేవించు రామాయణాది నటనము గావించెను. 25

ఆ వేంకటాచలమున లక్ష్మీనారాయణ క్రతురాజమందు చాల దూరదేశమునుండి వెచ్చేసినవారికి- రానుపోను మార్గపుఖర్చు లును నూరురూపాయిలునునీయఁ బడినవి. దక్షిణోత్తరముల నుండి వేంచేసిన శ్రీజీయరుస్వాములకంతకన్న యధికముగా సమర్పింపఁబడినది 26

శ్రీభాష్యపారాయణ మొనర్చిన విద్వాంసులకు వారి యోగ్యతను పరిశీలించి యోగ్యతాపత్రములు, నారాయణమంత్ర ముగల రక్షావతకములును మహాధ్వరమున నొసంగఁబడినవి 27

పరమపదనివాసులైన నిత్యసూరులచే సేవింపఁదగిన వేంక టాచలమందు లక్ష్మీనారాయణ క్రతుసమావేశమున సకల దేశము లందున్న విద్వాంసుల కలయిక వలన కలిగిన యదృష్టమువలన పదిరోజులు క్షణమువలె గడచినవి. 28

ఆక్రతుసమయమున శ్రీవేంకటేశ్వర దేవస్థానమునుండి ద్రవ్యముగాని, వస్తువుకాని యేదియు యాచింపఁబడలేదు. సర్వముఁ యజ్ఞమునకై భక్తులచేతఁ బంపఁ బడిన, వచ్చి సమ ర్పింపఁ బడినదానిచేతనే నిర్వహింపఁ బడినది. దర్శనార్థులైవచ్చిన వారిచేతనే దేవస్థానమునకు మూడుకోట్లరూప్యముల యాదాయ మేర్పడినది. 29

క్రతుప్రతిష్ఠాపితదివ్యలక్ష్మీ-
నారాయణంశ్రీయతిసార్వభౌమః
దేగామితిఖ్యాత షరే స్వశిష్య
కృతాలయే ఒస్థాపయ దాదరేణ 30

త్రిసత్తనవ చక్రాఖ్యాన్యుతే హూణశకేతథా
ప్రమాదీచాబ్దచైత్రేచ।శ్రీరామనవరాత్రిషు 31

ఇంద్రప్రస్థపురఖ్యాత, ఢిల్లీనగరసంస్థితే
"రామలీలాస్థలే శ్రీమన్నారాయణ యతీశ్వరః॥
భారతాఖిలసద్వేదవిద్వత్సమ్మేళనం బుధః
కరోత్తిస్మ సమాహూయ సర్వదిగ్భ్యో విదాం వరాన్ ॥ 32

సమాగతా వేదవిదాంవరిష్ఠా
స్సహస్రయుగ్మ ప్రమితాస్తదానీమ్
సమాగతం ద్రావిడవేదవిజ్ఞ
శతద్వయం దివ్యతలేషు సంస్థమ్ 33

కాంచీపురాచ్ఛ్రీ మదనంగరార్యో
విమానయానా దధిగమ్య తత్ర
వేదార్థ చర్చామకరోత్సభాయాం
విద్వద్వరేణ్యైరభినన్ద్యమానః 34

ఆహూతారంగనగరాచ్ఛ్రీ రంగాధిపవాహకాః
తదా షోడశ సంఖ్యాకాః వేదవిన్మేళనే తతః 35

ఆరామమందిరాద్రామం సంవాహ్య శ్రీశవాహకాః
లీలావిహారగతయో రామలీలాస్థలావధి 36

యతిసార్వభౌములైన శ్రీజీయరుస్వామి యాత్రకతువునందు ప్రతిష్ఠింపఁబడిన లక్ష్మీనారాయణుని దేవగామను, గ్రామము నందు శిష్యుఁడగు గంగారెడ్డి చేనిర్మింపబడిన దేవాలయమందు స్థాపించిరి- 30

విద్వాంసులైన శ్రీమన్నారాయణ జీయరుస్వామి క్రీ. శ॰ 1973 కి సరియగు ప్రమాదీచ నామసంవత్సర చైత్రమాసమున శ్రీరామ నవరాత్రులందు ఇంద్రప్రస్థపురమను ప్రసిద్ధిగాంచిన ఢిల్లీనగరముననున్న రామలీలామైదాన్‌లో నావిధముగా సమస్త దిక్కులనుండి వేదవిద్వాంసులనాహ్వానించి అఖిలభారతవేదవిద్వ త్సమ్మేళనము నొనరించెను. 31,32

ఆ సమయమున నిపుణులైన వేదవేత్తలు రెండువేలమంది అరుదెంచిరి. ద్రావిడవేత్తలు దివ్య దేశములయందుండువారు రెండువేలమంది వేంచేసిరి. 33

శ్రీమదణ్ణంగరాచార్యస్వామి కాంచీపురము నుండి విమాన మున వేంచేసి విద్వద్వరేణ్యులచే నభినందింపబడుచు ఆ మహాసభ యందు వేదార్థచర్చ నొనరించెను. 34

పిమ్మట అప్పుడు వేదవిద్వత్సమ్మేళనమందు శ్రీరంగము నుండి పదహారు మంది రంగనాయక వాహకులు ఆహ్వానింపబడిరి.

వీధ్యుత్సవములందా శ్రీరకగవాహకులు శ్రీరాముని సేవను వహించి రామమందిరమునుండి రామలీలామైదాన్‌వరకు ఒయ్యారి నడకలు కలవారై వచ్చిరి. ఆసమయమున శ్రీమన్నారాయణ జీయర్ స్వాములవారు ముక్తులతో కూడియున్న శ్రీమన్నాయ ణునివలె ప్రకాశించిరి. 36,37

వీధ్యుత్సవేషు చాజగ్ముశ్శ్రీమన్నారాయణో యతిః
రేజే ముక్తైస్సమాకీర్ణశ్శ్రీమన్నారాయణో యథా॥

ప్రధానమంత్రీ సర్వస్య । శ్రీమతీ భారతస్యచ
ఆయాతా సేన్దిరాగాంధీ । సేవితుంప్రై భవంతదా 38

వేదై శ్చతుర్భి ర్హరితోషణేచ్ఛు
స్స్వాధ్యాయక జ్ఞానమయంచ యజ్ఞమ్
విధాతుకామశ్చ స సంయమీంద్రో
బభూవ సర్వత్ర చ భారతేస్మిన్ 39

స్వాధాయజ్ఞానయాజ్ఞానాం సాష్టోతర శతంతదా
సంకల్పితం యతీశేన ప్రారబ్ధం బదరీతలే। 40

క్వచిచ్చ పంచభిః కుండైః క్వచిరష్టాభిరద్భుతైః
క్వచిత్సాష్టశతైఃకుండై ర్యజ్ఞోఽయం సాధిత స్తదా 41

శ్రీనారాయణ భట్టవంశతిలక శ్శ్రీకృష్ణశాస్త్రిస్స్వయం
శ్రీమద్భాగవతస్య సప్తదివసీయ జ్ఞానయజ్ఞం పఠదా
కర్తుంసాష్ట సహస్రపండితవరై రిచ్ఛన్న శక్తస్తదా
ప్రాప్తస్సంయమి సార్వభౌమ మతులం నారాయణాఖ్యంశ్రితః
42

ప్రోవాచ స్వమనస్థితం సువిహితం సంకల్పమత్యాదరాత్
తత్సంకల్పమవేత్య సంయమివరస్స్వాధ్యాయయజ్ఞేన వై
తత్కర్తుం సమవేక్ష్య భాగ్యనగరే భక్తైర్జనైస్సంయుత
స్తత్రత్యైస్సు విచార్యదాతృభిరసౌ తత్రాకరోన్నిశ్చయమ్
43

(1) అంకానాం వామతోగతిః అనున్యాయమున శతాంతములు క్రిందనుండి గ్రహింప వలయును

ఆ సమయమున అఖిలభారత ప్రధానమంత్రియగు శ్రీమతి ఇందిరాగాంధి ఆవైభవమును సేవించుటకు విచ్చేసెను. 38

సంయమీంద్రులైన శ్రీజీయరుస్వామి నాలుగువేదములచేత హరిని సంతోషపెట్టనెంచుచు స్వాధ్యాయజ్ఞానయజ్ఞమునీ భారతదేశమందంతటఁజేయగోరిరి. 39

నూటయెనిమిది స్వాధ్యాయజ్ఞానయజ్ఞములఁ జేయ సంకల్పింపఁబడినది. బదరీక్షేత్రమందారంభింపబడినది. 40

ఒకచోటనైదు కుండములచేత మఱియొకతావున నెనిమిది కుండములచేత నింకొకస్థలమున నూటఎనిమిది కుండములచేత నీయజ్ఞము సాధింపఁబడినది. 41

శ్రీమన్నారాయణభట్లవంశమునకు తిలకమువంటి కృష్ణశాస్త్రి తాను సంతోషముతో భాగవత సప్తాహమును జ్ఞానయజ్ఞమునువేయిపైయెనిమిది పండితులతో జేయనిచ్ఛకలవాడైయటులఁజేయ నశక్తుఁడై యవ్వుడు వచ్చి శ్రీమన్నారాయణ జీయరుస్వామి నాశ్రయించెను. 42

తనమనస్సులోనున్న బాగుగానేర్పరచుకొన్న సంకల్పము నత్యాదరణతో మనవిఁజేసుకొనెను. శ్రీజీయరుస్వామి యాసప్తాహజ్ఞానయజ్ఞమును తమస్వాధ్యాయజ్ఞానయజ్ఞముతోఁగలిపి భాగ్యనగరమందుఁ (హైదరాబాదునందు) జేయుటకుఁజూచి దాతలైన భక్తజనులుగూడి బాగుగా విచారించి యచ్చటనే చేయనిశ్చయించెను 43

సత్సంకల్ప స్సకలవిదుషాం మాననీయ స్త్రిదండి
శ్రీమన్నారాయణయతిపతి ర్యద్యదిచ్ఛేద్విధాతుమ్
సర్వైర్భక్తైరపి చ తదనుష్ఠీయతే దివ్యశక్తిః
వక్తుంశక్యా న భవతియతేః కార్యతోఽభ్యూహనీయా 44

వస్తుప్రదర్శనస్థానే మంటపాశ్చవినిర్మితాః
నలవర్షే శుచౌ శుక్లే తృతీయా కుజవాసరే 45

అష్టోత్తరశతైః కుండై స్స్వాధ్యాయజ్ఞానయజ్ఞకమ్
అష్టోత్తరసహస్రేణ పండితానాం మహాత్మనామ్ 46

సప్తాహయజ్ఞ ఆరబ్ధో భక్తబృంద సహాయతః
సర్వేఽపి పండితాః ప్రాప్తా యావద్భారత సంస్థితాః

నాన్నదానస్యలోపోవా నద్రవ్యస్యచ తత్రక్వతా
ప్రభావాత్సంయమీంద్రస్య లోకవిజ్ఞానశాలినః 48

హింద్వ్యాంధ్రభాషాయుగళే సమర్థౌ
కథాం బ్రువన్తౌ ఘనపండితౌ ద్వౌ
భక్తాననేకాన్ పరితోషయన్తౌ
స్థితావభూతాం శుకయోగిపీఠే 48

పారాయణాని చ కృతాని విదాం వరిష్ఠై
స్స్వాష్టోత్తరం దశశతం నియమేన తత్ర
స్వాధ్యాయ భాగవత నామకయజ్ఞయోర్ద్వే
భాగీరథీయమునయో రివ సంగమోఽభూత్ 50

సత్సంకల్పముగల, విద్వాంసులకుగౌరవింపఁదగిన త్రిదండి శ్రీమన్నారాయణ జీయరుస్వామి దేనిదేని జేయుటకుఁగోరునో, అయ్యది భక్తులందరిచే ననుష్ఠింపబడుచున్నది శ్రీజీయరుస్వామి యొక్క దివ్యశక్తి చెప్పుటకు సాధ్యముకాదు. కార్యమువలన నూహింపఁదగినది 44

హైదరాబాదులో వస్తుప్రదర్శన స్థలమున మంటపములు నిర్మింపఁబడినవి. నలవర్షమున జ్యేష్ఠశుక్లతృతీయ కుజవాసరమున

నూటయెనిమిది కుండములచేత స్వాధ్యాయజ్ఞానయజ్ఞమును మఱియు మహాత్ములైన పండితులయొక్క వేయి యెనిమిళింటిచేత భాగవత సప్తాహయజ్ఞము భక్తబృందముల సహాయమువలన నారంభింపఁబడినది. భారతమునందంతటనున్న సకల పండితులు సేవించిరి. 46,47

ఆయజ్ఞమందులోకవిజ్ఞానముగల శ్రీజీయరుస్వామి ప్రభావమువలన నన్నదానమునకుగాని ద్రవ్యమునకుగాని లోపముకలుగలేదు. 48

హిందీభాషయందు నాంధ్రభాషయందు సమర్థులైనయిద్దరు మహాపండితులు భాగవతకథనువన్యసించుచు ననేకభక్తుల సంతోషపెట్టుచు శ్రీశుకయోగి పీఠమున కూర్చుండియుండిరి. 49

ఆయజ్ఞమున విద్వద్వరిష్ఠులచేత వేయియెనిమిది శ్రీభాగవత పారాయణములు నియమముగా జేయబడినవి. స్వాధ్యాయజ్ఞానయజ్ఞమునకు శ్రీభాగవత సప్తాహయజ్ఞమునకు గంగాయమునలకువలె సంగమమేర్పడెను. 50

శ్రీభాష్యాదిమహాగ్రంథ । పఠనం సూరిభిఃకృతమ్
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాంగం । సర్వశాస్త్ర ప్రవర్తితమ్ 51

శ్రీభాగ్యనగరే తాదృగ్వైభవో నాభవత్పురా
యథా స్వాధ్యాయసప్తాహ జ్ఞానయజ్ఞభవోఽభవత్ 52

పారాయణం విదధతాం విదుషామమీషాం
మార్గవ్యయస్తదనురూప్యశతం చ దత్తమ్
వస్త్రద్వయం సకలవస్తు సమృద్ధియోగాత
సప్తాహయజ్ఞసమయే న చ కోఽపి లోపః 53

స్వాధ్యాయజ్ఞానయజ్ఞేషు । శ్రీమన్నారాయణో యతిః
అనేకాన్ స్వాశ్రితాన్ చక్రే । పంచసంస్కారసంస్కృతాన్ 5.

ఉపనయనవిహీనబాలకానా
ముపనయనస్య విధానతస్సమష్ట్యా
శ్రుతివిహితగతిం రరక్ష భూయః
క్రతుషు మహాయతిసార్వభౌమ ఏషః 55

స్వాధ్యాయజ్ఞానయజ్ఞే సకలనిగమ సంపాఠకా వైదికాగ్ర్యాః
శ్రీమద్దివ్యప్రబంధాధ్యయనకరణసంసక్త సద్వైష్ణవాద్యాః
సర్వత్రాంధ్రప్రదేశే తదితరవిషయేయాగయోగ్యే త్రిదండి
శ్రీమన్నారాయణాఖ్యవ్రతయతి పతినా సాకమాసన్సదాఽపి 56

సప్తసప్తనవేంద్వాఖ్యే, యుతే హాయనకే తథా
జనవర్యాఖ్యమాసే తు, వత్సరే నళనామని ॥
శ్రీమన్నారాయణో యోగీ సర్వవేదవిదాం వరైః
కర్నాటకేయాదవాద్రౌ, చక్రే స్వాధ్యాయయజ్ఞకమ్॥ 57

స్వాధ్యాయజ్ఞానయజ్ఞాంగమై సర్వశాస్త్రములచే ప్రవర్తింప బడిన శ్రీభాష్యాదిమహాగ్రంధపారాయణము విద్వాంసులచే చేయ బడినది. 51

స్వాధ్యాయ సప్తాహ యజ్ఞములవలన కలిగిన వైభవము భాగ్యనగరములో బూర్వమెన్నడు కాలేదు. 52

శ్రీభాగవతపారాయణ మొనర్చిన విద్వాంసులకు ఋత్విక్కులకు మార్గవ్యయము రెండుదీక్షావస్త్రములు నూరురూప్యములు సమర్పింపబడినవి. సకలవస్తువులు సమృద్ధిగానుండుటవలన నీసప్తాహయజ్ఞసమయమున నేలాటిలోపము కలుగలేదు. 53

శ్రీమన్నారాయణజీయరుస్వామి స్వాధ్యాయజ్ఞానయజ్ఞము నందు తమనాశ్రయించిన యనేకులను పంచసంస్కారపరులను గావించిరి. 54

యతిసార్వభౌములైన శ్రీజీయరుస్వామివారు ఉపనయన సంస్కారహీనులైన బాలురకు సముష్ట్యుపనయనములనొనర్చి మరల శ్రుతివిహితమైన మార్గమును రక్షించిరి. 55

స్వాధ్యాయజ్ఞానయజ్ఞమందు యాగయోగ్యమైన యాంధ్ర ప్రదేశమునను తదితర ప్రదేశములందును సకల వేదపాఠకులైన వైదికాగ్రగణ్యులు, దివ్య ప్రబంధాధ్యయనపరులైన శ్రీవైష్ణవాదులు త్రిదండి శ్రీమన్నారాయణ జీయరు స్వాముల వెంబడే యొప్పుచుండిరి. 56

శ్రీమన్నారాయణజియ్యర్‌స్వామి క్రీ. శ. 1977టికి సరియగు నళనామసంవత్సరమున జనవరి మాసమున కర్ణాటక దేశములోఁ జేరిన యాదవాద్రి (మేల్కోట) యందు సకల వేదవేత్తలతోడ స్వాధ్యాయజ్ఞానయజ్ఞమునొసరించెను. 57

శ్రీమద్రామానుజమునివరో యత్రపూర్వంప్రవిశ్య
శ్రీశఠారిపునరపిసముద్ధృత్య జీర్ణం తదానీమ్
దేవం నారాయణమపి చ సంస్థాప్య తం శ్రీవదాదిం
దివ్యైర్భోగై రభజత ముదా నిత్యమస్యార్చనేషు 58

శ్రీమన్నారాయణయతివరోత్రతత్రైవేద్యలోపం
పశ్యన్ విశ్వాఖిల బుధగణోదివ్యదేశే చ తస్మిన్
శ్రీమద్రామానుజమునివరప్రీతిపాత్రేతదానీ
మిచ్ఛాం చక్రే కలయితు మసౌ నిత్యభోగ వ్యవస్థామ్59

శ్రీనారాయణనిత్యా, రాధనసమితిం చ తత్ర సంస్థాప్య
భక్తైభ్యస్సర్వేభ్యోద్రవ్యం సంపాద్యసుస్థిరంకర్తుమ్॥ 60

ప్రభుత్వకోశే ప్రణిధాయతద్ధనం
వృద్ధ్యా సదా యాదవశైలనేతుః
భోగవ్యవస్థామకరోద్యతీశః
నారాయణాఖ్యో నయవిద్వరిష్ఠః 61

శ్రీశైలమిశావణ్యతలే విశాలే
స్వాధ్యాయవిజ్ఞానమయం హియజ్ఞమ్
విధాతుమిచ్ఛన్ విదుషాంసమూహై
ర్జగామ నారాయణ సంయమీంద్రః 62

పురాసూతముఖాద్యత్ర శౌనకాదిమహర్షిభిః
అష్టాదశపురాణాని।శ్రుతాని నియతాత్మభిః 63

స్వాధ్యాయజ్ఞానయజ్ఞేన। సాకంతత్రైవశైలమిశే
అష్టాదశపురాణానాం। సమగ్రపఠనంకృతమ్ 64

పూర్వకాలమున శ్రీమద్రామానుజులు వీతావునఁబ్రవేశించి జీర్ణమైపోయినభగవత్థ్సానమును మరలనుద్ధరించి ఆతిరునారాయణ స్వామిని ప్రతిష్ఠింపఁజేసి సంతోషముతో ప్రతిదినమీతిరునారాయణ సామ్వియారాధనలందు దివ్యభోగములతో సేవించుచుండిరో. 58

అచ్చట శ్రీమన్నారాయణజీయర్‌స్వామి నైవేద్య(ఆరగింపు) లోపమును జూచుచు స్వాధీనమైన సకల పండిత సముదాయముకల వారై మహావైభవముజరిగిన శ్రీభగవద్రామానుజుల ప్రీతిపాత్రమైనదివ్యదేశమందు నిత్యముభోగమునేర్పాటుచేయుటకు సంకల్పించిరి. 59

అచ్చట "తిరునారాయణ నిత్యారాధన సమితి" అనుదానిని స్థాపించి సకలభక్తజనము లనుండి ద్రవ్యమును సంపాదించి దాని సుస్థిరమొనర్చుటకై. 60

ప్రభుత్వ ద్రవ్యాగారమున (బ్యాంకులో) నాద్రవ్యమును స్థిరముగానుంచి దాని వడ్డితో నెల్లప్పుడు తిరునారాయణ స్వామికి నయికోపిదులైన శ్రీమన్నారాయణజీయర్‌స్వామి నిత్యభోగవ్యవస్థను కలిగించిరి. )అదియిప్పటికి జరుగుచున్నది. 61

శ్రీమన్నారాయణజీయరుస్వామి విశాలమైన శ్రీనైమిశారణ్యమున ౪౪వ స్వాధ్యాయజ్ఞానయజ్ఞమును చేయనిచ్ఛకలవారై విద్వాంసుల సమూహములఁడ్కొని వెళ్ళిరి. 62

ఏ నైమిశారణ్యమున పూర్వమున నిశ్చలమనస్సుగల శౌనకాది మహర్షులచేత సూతునిముఖమువలన నష్టాదశ పురాణములు వినఁబడినవో. 63

ఆ నైమిశారణ్యమున స్వాధ్యాయజ్ఞాన యజ్ఞముతోఁగూడ యష్టాదశపురాణములసమగ్రపఠన మొనర్పఁబడినది. 64

పురాణపాఠకానాంతు । నారాయణయతీందునా
జ్ఞానయజ్ఞప్రదత్తా౽సీ । ద్విదుషాంభూరిదక్షిణా 65

ఆంధ్రప్రదేశాదితరప్రదేశా
దనేకభక్తాః ప్రదదుర్ధనాని
శ్రీనైమిశారణ్యకృతే౽పియజ్ఞే
న కో౽పి లోపోయతిరాణ్మహిమ్నా 66

ఆంధ్రప్రదేశే బహుషుస్థలేషు
గ్రామేషు యోగ్యేషు చ పట్టణేషు
దేవప్రతిష్ఠాసు చ సంయమీశా
స్వాధ్యాయ సంవిత్తుక్కతురాడకారి 67

సర్వత్ర దత్తం ఖలు భూరి విత్తం
తేన ద్విజాం వైదికపాఠకానామ్
దివ్యప్రబంధాధ్యయనేరతానాం
యతీశ్వరేణా ఖిలపండితానామ్ 68

అనేకదేవాలయసంప్రతిష్ఠా
కృతాయతీశానవరేణ తేన
బహూనిజీర్ణోద్ధరణాని విష్ణో
ర్దేవాలయానాం పరితఃకృతాని 69

పూర్వంహరిజనోద్ధర్తా । శ్రీమన్నారాయణోయతిః
జీర్ణోద్ధార ప్రతిష్ఠాభ్యాం । హర్మ్యేద్ధర్తా౽భవత్తతః 70

---

సంయమీశా — సంయమీశ్వరేణ — ఈట్ శబ్ద తృతీయైక వచనమ్

స్వాధ్యాయజ్ఞానయజ్ఞమందు నష్టాదశపురాణములను సమగ్రముగా (బఠించిన విద్వాంసులకు శ్రీమన్నారాయణజీయరుస్వామిచే విశేష దక్షిణయొసంగబడినది.

నైమిశారణ్యయాగమున నాంధ్రప్రదేశమునుండి యితర ప్రదేశములనుంచి యనేకభక్తులు ధనములనొసంగిరి. శ్రీజీయరుస్వామి మహిమచేనేలాటిలోవముకలుగలేదు. 66

ఆంధ్రప్రదేశముననేకస్థలములందు గ్రామములందుయోగ్యమైన పట్టణములందు దేవతాప్రతిష్ఠలందును శ్రీజీయరుస్వామిచే స్వాధ్యాయజ్ఞానయజ్ఞ మొనర్పబడినది. 67

అన్ని స్వాధ్యాయజ్ఞానయజ్ఞములందునుపరమోదారులైన శ్రీజీయరుస్వామిజీ ఋత్విక్కులకు వేదపాఠమొనర్చువారికి శ్రీభాష్యాదిపారాయణమొనర్చు పండితులకు గొప్పధన మొసంగబడినది. 68

సమర్థులైన శ్రీజీయరుస్వామిచే ననేకవిష్ణుదేవాలయ ప్రతిష్టలు జీర్ణోద్ధరణములు గావింపబడినవి. 69

శ్రీమన్నారాయణజీయరుస్వామి పూర్వమున హరిజనోద్ధర్తలయి తరువాత దేవాలయ జీర్ణోద్ధరణను ప్రతిష్టలజేయుటచే పునరుద్ధర్తలయిరి. 70

యత్రప్రతిష్ఠాం కృతవాన్యతీశ
స్స్వాధ్వర్యత స్తత్రహరిః ప్రసన్నః
దదాతిభ క్తేప్సితసతఫలాదీన్
యంత్రప్రభావస్సయతీశ్వరస్య 71

(1) క్వచిత్క్వచిద్గూఢతయాస్థితానాం
విద్వద్వరాణాం సమయోజనేన
ప్రకాశిత స్త త్ప్రతిభావిశేష
స్సభాసు నారాయణసంయమీశా 72

శ్రీమన్నారాయణాభిఖ్య । త్రిదండియతి నామునా
వేదాన్తయుగ్మ విద్వద్భ్యో । తదాచార్య ఇతిక్రమాత్ 73

సువర్ణలిప్త పత్రస్థ బిరుదాని సభాతలే
యోగ్యతాం పరిశీల్యైవ ప్రదత్తాని సమంతతః 74

శ్రీమద్యతీశా నదిగస్థవల్ల్యాం
శ్రీవాసుదాసాశ్రమ ఏవదివ్యా
సంస్థాపితా సంస్కృత పాఠశాలా
వేదాన్తయుగ్మాగమ వర్ధనాయ 75

తే. కం. గోపాలవర్యోఽసౌ పాఠశాలాం వివర్ధయన్
వేదాన్తయుగ్మ దక్షాన్ తాన్ బాలకాన్కురుతే స్వయమ్ 76

సంయమీశా—సంయమీశ్వరేణ—ఈట్చర్థః

శ్రీజీయరుస్వామి యేస్థలమున తమయాధ్వర్యమున ప్రతిష్ఠ నుగావించిరో యచ్చట హరి ప్రసన్నుండై భక్తులు కోరినసత్ఫలములనొసంగుచున్నాడు, అది శ్రీస్వామివారు పెట్టిన యంత్రప్రభావము. 71

శ్రీమన్నారాయణ జీయరుస్వామిచే నెచ్చటో మూలలోఁదెలియకనున్న విద్యద్వరుల సమావేశమొనర్చి సభలలో వారి ప్రతిభావిశేషము ప్రకాశింపఁజేయఁబడినది. 72

ఈ త్రిదండి శ్రీమన్నారాయణ జీయరుస్వామిచేత నుభయ వేదాన్త విద్వాంసుల కొఱకు క్రమముగా మొదట సభలలో యోగ్యతను పరీక్షించి "యుభయవేదాన్తాచార్య"యనుబిరుదము నుబంగారుపూతవేయఁబడిన రాగిపత్రములలో చెక్కించి యందరకు నొసంగఁబడినవి. 73

శ్రీజీయరుస్వామిచే నడిగడ్డపాలెం వాసుదాసాశ్రమమున నుభయవేదాన్తములయొక్కయు ఆగమశాస్త్రము యొక్క యు యభివృద్ధికై దివ్యమైన సంస్కృత పాఠశాల స్థాపింపబడినది. 74

శ్రీమాన్ తే. కం. గోపాలాచార్యులుగారు పాఠశాలనభివృద్ధిఁజేయుచు నాబాలురనుభయవేదాన్తదక్షులనుగా స్వయముగా నొనరించుచున్నారు 75

శ్రీజీయరుస్వామి వేదవేద్యుండైన శ్రియఃపతి ప్రీతికై యంతట పండితవరులతో స్వాధ్యాయజ్ఞానయజ్ఞముచేయుచు చిపరినూటయొనిమిదియవ యజ్ఞమును తిరుమలయందు వేయియొనిమిది కుండములతోఁచేయఁ దలచి భారతదేశమందు మూలమూలలోఁగరపత్రములచేఁ ప్రచారమొనరించుచుండిరి. 76

స్వాధ్యాయజ్ఞానయజ్ఞం సకలబుధవరైస్సర్వతస్సంప్రకుర్వన్
శ్రీశ్రీప్రీత్యై యతీశో వృషభగిరితలే చాన్తిమంకర్తుకామః
యజ్ఞంచాష్టాధికైశ్శ్రీనిగమపరిహుతైర్హోమకుండైస్సహస్రైః
ఊర్ధ్వైస్స్నాన ప్రచారం దిశి విదిశి తథా భారతే హస్తపత్రైః 77

వర్గస్సంస్థాపితోఽభూద్వృషగిరిశిఖరే యజ్ఞనిర్వాహకాణాం
దేవస్థానానుమత్యా క్రతువరసమయే సర్వవిద్వత్సభాశ్రీః
కార్యైశ్చాలోచ్య పశ్చాదనుమతివిషయే పత్రికాః ప్రేషితాశ్చ
ప్రత్యేకం సర్వదిక్షు ప్రథితతరమహావిశ్వవిద్వద్వరాణామ్ 78

సంప్రేష్య చానుమతిమాశు విదాంవరేణ్యా
స్సర్వర్త్విజశ్చ వృషశైలమథాభిగంతుమ్
స్వాహ్వానపత్రనిచయంచ నిరీక్షమాణా
శ్చంద్రాగమం ప్రతిచకోరగణా యథాఽఽసన్ 79

అథర్త్విజాం పంచసహస్రకేణ
క్రతుస్ససాధ్యో వృషశైలమూర్ధ్ని
సప్తాహ్నికస్సర్వజనైకసేవ్య
స్స్వాధ్యాయ విజ్ఞానమయాభిధానః 80

భక్త్యాత్వనేకే వసువస్తుజాతం
సంప్రేష్యగంతుం పరితస్సముత్కాః
స్వాధ్యాయ సంవిత్క్రతురప్యపూర్వ
స్సర్వప్రసిద్ధస్తిథివారలగ్నైః 81

స్వాధ్యాయజ్ఞానయజ్ఞానాం పంచోత్తరశతంకృతమ్
సంయమీంద్రేణ సంకల్పపరిశిష్టాస్త్రయస్స్థితాః 82

సర్వత్రైవం క్రతుగణమహాసంభ్రమే సంస్థితస్య
శ్రీమన్నారాయణయతిపతే రేవదేహావరోధః
జాతోదివ్యాధ్వరగతహృదాం కర్మణోదుర్విపాకాత్
భాగ్యాయత్తం శ్రితజనతతేర్జ్ఞానినాం జీవితంస్యాత్ 83

తిరుమలయందు యజ్ఞనిర్వాహకవర్గమేర్పరచబడినది దేవస్థానానుమతితో యజ్ఞసమయమున నఖిలభారత విద్వత్సభగావింపవలయునని యన్నిదిక్కులలో ప్రసిద్ధిచెందిన గొప్పవారైన సకలవిద్వద్వరులకు ప్రత్యేకముగా పత్రికలు పంపంబడినవి. 77

ఆవిద్వద్వరులు సకలఋత్విక్కులు తొందరగా తమయనుమతిపత్రమునుబంపి వేంకటాచలమును గురించి వెళ్ళుటకు చకోరపక్షిగణములు చంద్రాగమమునువలె తమకాహ్వాన పత్రములరాక నెదురుచూచుచుండిరి. 78

వేంకటాచలముపై నాయజ్ఞము స్వాధ్యాయజ్ఞానయజ్ఞమని పేరుకలిగి యేడుదినములవఱకు జరుగనున్నదై జనులందఱిచే సేవింపఁదగి యైదువేల ఋత్విక్కులచే సాధింపఁదగినది. 79

అనేకభక్తులు భక్తితో ద్రవ్యమును వస్తుజాతమునుపంపి యన్నిదిక్కులవారు వెళ్ళుటకుత్సాహవంతులై యుండిరి. అపూర్వమైన యీస్వాధ్యాయజ్ఞానయజ్ఞము తిథి వారలగ్నములచే నందఱికి దెలుపబడినది. 80

శ్రీజీయరుస్వామిచే నూటయైదు స్వాధ్యాయజ్ఞానయజ్ఞములొనరింపఁబడినవి. వారుసంకల్పించిన నూటయెనిమిదింటిలో మూడుమిగిలియున్నవి. 81

ఈవిధముగా నంతట స్వాధ్యాయజ్ఞానయజ్ఞముల నొనరించు తొందరతోఁబర్యటించుచున్న శ్రీమన్నారాయణ జీయరుస్వామి శరీరమునకే తిరుమలలో జరుగఁబోవు దివ్యాధ్వరదర్శనమందు మనస్సుగల తమ ఆశ్రితులయొక్క పూర్వకర్మదుర్విపాకమువలన, నవరోధమేర్పడినది. జ్ఞానులజీవన మాశ్రితుల భాగ్యమునకాయత్తమైనదికదా? 82-83

గోపాలాచార్యవర్యాద్యాస్సంయమీంద్రానుయాయినః
చికిత్సాం కారయామాసు ర్వైద్యాబాదపురేతదా 84

ప్రత్యేకవైద్యశాలాయాం చికిత్సాం చక్రురాదరాత్
నిపుణాభిషజోప్యైవ ఫలితా సా విధేర్బలాత్ 85

(1)చంద్రవ్యోమాంకచంద్రే విలసతి చ శకే శాలివాహస్య వర్షే
సిద్ధార్థాఖ్యే తు పుష్యే సధనుషి మిహిరే కృత్తికర్క్షాన్వితాయామ్
ద్వాదస్యాం శుక్లపక్షే ఖరకరదివసే ప్రాతరేవ త్రిదండీ
శ్రీమన్నారాయణాఖ్యో యతిపతిరభజత్స్వార్యపాదాబ్జయుగ్మం 86

శ్రీమన్నారాయణయతిరవౌ స్వార్యపాదాబ్జయుగ్మ
వ్యాజాత్స్వాద్రింగతవతి తమశ్శోకజన్యం శ్రితేషు
వ్యాప్తం కోవాపునరిహ వేద్వైష్ణవశ్రీసుగోప్తా
శీతాహార్యప్రభృతి విలసత్సేతు పర్యంతభూమౌ 87

లక్ష్మీభర్తుశ్చరితమనిశం వక్రమేవ ప్రభాతి
శ్రీమన్నారాయణయతిపతిం జ్ఞానరత్నం తు దత్వా
లీలాభూతి ప్రశమస భయాదాహరచ్ఛ్రీఘ్రమేవం
శ్రీవైకుంఠే వసతి వితతే నిత్యముక్తాత్మసంఘే 88

స్వాధ్యాయజ్ఞానయజ్ఞం వృషభగిరితటే దివ్యకుండైస్స్వహస్తైః
కుర్యాత్కోవాఽధునా శ్రీవృషభగిరిపతేః ప్రీతయే వందితార్యైః
శ్రీమన్నారాయణాఖ్యే యతికులతిలకః ప్రాప్తవాన్ వ్యోమ దివ్యం
హా! హంతాస్మాదృశానాం పరిణతిరియమప్యాశు దౌర్భాగ్యభూమ్నః 89

---

చంద్ర = 1 వ్యోమ—0, అంక—9, చంద్ర—1— (1901)

ఆసమయమున శ్రీజీయరుస్వామియను యాయులైన శ్రీగోపాలాచార్యులు మొదలగువారు హైద్రాబాదునగరమున చికిత్సను జేయించిరి. 84

ప్రత్యేకవైద్యశాలయందావ్యాది నివారణమందు నిపుణులైన వైద్యులు మహాదరణతో చికిత్సనొనరించిరి కాని విధిబలము వలన నాచికిత్స ఫలించలేదు- 85

శ్రీమన్నారాయణజీయరుస్వామి ౧౯౦౧శాలివాహనశకమున సిద్ధార్థినామసంవత్సర పుష్యశుక్లద్వాదశీ రవివారమున ప్రాతఃకాలమందు - సూర్యుడుధనస్సు నందుండగ శ్రీస్వాచార్య శ్రీపాదయుగ్మమును జేరుకొనిరి- 86

(30-12-1979 ఉదయం గం॥8-00 దాటగనే.)

శ్రీమన్నారాయణజీయరను సూర్యుడు స్వాచార్యపాదయుగ్మమను వ్యాజముగఁ అస్తాద్రిని జేరుచుండగ ఆశ్రితులందఱియందు శోకజన్యమైన తమస్సువ్యాపించినది - మరల యీలోకమందు హిమాచలము మొదలుకొని సేతువరకుగల భూమియందు వైష్ణవశ్రీని కాపాడువారు ఎవరుందురు- 87

లక్ష్మీపతి చరిత్రమెప్పుడు వక్రముగానే కనఁబడుచున్నది. ఎందుకనగా - శ్రీమన్నారాయణజీయరను జ్ఞానిరత్నమునొసంగి లీలావిభూతిలుప్తమై పోవుననుభయముచే వైకుంఠమున నిత్యముక్తాత్మసంఘముండగా నిట్లు శ్రీఘుకుగా హరించినాడు- 88

శ్రీమన్నారాయణజీయరుస్వామివారు పరమపదమును జేరుకొనిరి. ఇప్పుడు శ్రీనివాసుని ప్రీతికై సహస్రకుండములతోస్వాధ్యాయ జ్ఞానయజ్ఞము నెవరు చేయఁగలరు? అయ్యయ్యో? ఇయ్యది మావంటివారి దురదృష్టవిశేషము యొక్క తొందరగాగలిగిన పరిణామము. 89

ఏవంప్రతప్యవిబుధాః పరితస్తదానీ
మూమశ్చభాగ్యనరీమపి భాగ్యహీనామ్
యాసంయమీశితురభూన్నిజముక్తి సౌధ
సోపానమాద్యమనుభావ్యగుణోన్నతస్య 90

గోపాలాచార్యవర్యప్రముఖబుధగణాస్సంయమీంద్రానుగాస్తా
మార్తింప్రాప్తాంనియమ్యాద్భుత తనుమమలాంనిన్యురాడొయ
తీందోః
భక్త్యాసర్వైకసేవ్యాం సకలసుజన సంసేవనాయాశు సీతా
రామారామ ప్రదేశంవరదహరిపదం వైష్ణవాణాంనివాసమ్ 91

అనేకభక్తాస్త్వరితాస్సమంతా
దాదగత్యమాల్యాని సమర్ప్య తస్మిన్
శ్రద్ధాంజలిం చక్రు రతీవభక్త్యా
త్రిదండినారాయణసంయమీందోః 92

ఆంధ్రప్రదేశవిఖ్యాత కీర్తినా ముఖ్యమంత్రిణా
శ్రద్ధాంజలిః ప్రదత్తాఽఽసీ చ్ఛ్రీ జీయర్స్వామినే తదా 93

శ్రీరామదూతే వినివేశ్యపుణ్యం
తద్విగ్రహం సర్వజనైకసేవ్యమ్
నిన్యుస్తదాతాంనడిగడ్డపల్లీం
శ్రీసంయమీంద్రాశ్రమశోభమానామ్ 94

ఈవిధముగ నంతట విద్వాంసులు పరితపించి యిప్పుడుభా గ్యనగరిని భాగ్యహీనురాలినిగా నుడివిరి. ఎందుకనగ అనుభవింపఁ డగిన సుగుణములచే గొప్పవారైన శ్రీమన్నారాయణ జీయరుస్వా మికి పరమపదసౌధమునకు మొదటమెట్టుగా మారినది. 90

శ్రీగోపాలాచార్యులు మొదలగు విద్వద్గణములు శ్రీజీయరు స్వామియనుయాయులు స్వామివియోగమువలన గలిగిన యార్తిని యాపుకొని పరిశుద్ధమై యాశ్చర్యకరమై భక్తితో నందఱిచే ముఖ్య ముగాసేవింపఁడగిన శ్రీజీయరుస్వామి చరమ విగ్రహము నచ్చటి సుజనులు దర్శించుటకై మొదట శీఘ్రముగా శ్రీవరదరాజు నివాస మైశ్రీవైష్ణవ స్థానమైన సీతారాంబాగ్ స్థలమునకు వేంచేపిం చిరి. 91

అనేకభక్తులంతటినుండి తొందరగావచ్చి దానియందనేక మాలికలు సమర్పించి శ్రీత్రిదండి శ్రీమన్నారాయణజీయరునకు శ్రద్ధాంజలి ఘటించిరి. 92

ఆంధ్రదేశమున ప్రఖ్యాతకీర్తికలిగి ముఖ్యమంత్రియైన శ్రీ డా॥ మర్రి చెన్నారెడ్డి గారిచే శ్రీజీయరుస్వామి కొఱకు శ్రద్ధాంజలి సమర్పింపబడినది. 93

పవిత్రమైనసకలజనులచే ముఖ్యముగా సేవింపఁదగిన యా చరమవిగ్రహమును శ్రీరామదూతయగు వారివాహనమైన మోటా రుకారునందు వేంచేపించి శ్రీజీయరుస్వామి యాశ్రమముచే భాసి చుచున్న నడుగడ్డపాలెమను పల్లెకు చేర్చిరి. 94

పూర్వానుష్ఠానదేశే చరమతను ముపావేశ్యతాంసర్వపూజ్యాం
శ్రీమన్నారాయణాఖ్యావిదితయతిపతేః లోకవిఖ్యాతకీర్తేః
ఆనీతైః పూర్వమార్యైర్వ్విలసదలకసందాదిముఖ్యప్రవంతీ
తీర్థైః కృత్వాభిషేకంయతివరవిధితో బ్రహ్మమేధంప్రచక్రుః 95

అనేకదివ్యదేశేభ్య స్త్వర్చితాస్సముపాగతాః
శిరోవేష్టనమాలాభి రలంచక్రుర్యతీశ్వరమ్ 96

సమాధిదర్శనౌత్సుక్యా త్సమాయాతాస్సహస్రశః
భక్తాశ్శిష్యాశ్చతత్రైవ బద్ధాంజలిపుటాస్థ్సితాః 97

యత్యంత్యేష్టివిధానజ్ఞాః నిపుణాఃవందితాస్త్రయః
యథాశాస్త్రంయతీశస్య కర్మచాన్త్యమకారయన్ 98

ద్వాదశేదివసేరాత్రా వారభ్య చ పలేఽఽపని
ప్రబంధాధ్యయనంకృత్వా సమాప్తిః క్రియతేబుధైః 99

తథాపినక్రసంక్రాంతి ప్రతిబంధాదినాక్రమమ్
త్యక్త్వావిలక్షణత్వేన భక్తప్రార్థనయాతతః 100

ఆరభ్యవింశతిం తత్ర । దివసం కార్యకర్తృభిః
పంచాహ్నికవిధానేన । వైకుంఠోత్సవ అద్భుతః 101

అచ్చట లోకవిఖ్యాతకీర్తులైన శ్రీమన్నారాయణజీయర్ స్వామివారి సర్వపూజ్యమైన చరమవిగ్రహమును వారుపూర్వము నుష్ఠాన మొనర్చుకొను కుటీర ప్రదేశమున వేంచేపించి అంతకు పూర్వమే పెద్దలచే దీసుకురాబడిన యమునగంగాకావేరి మొదలగు ముఖ్యములైన మహానదుల పుణ్యతీర్థములచేత యతీశ్వర విధానముగా మంత్రములతోనభిషేక మొనర్చి బ్రహ్మమేధ విధాన మొనర్చిరి. 95

శ్రీరంగాద్యనేక దివ్యదేశములనుండి యర్చకులు వేంచేసి తిరుపరివేష్టములచేతను భగవన్మాలికలచేతను శ్రీజీయరుస్వామి చరమదేహము నలంకరించిరి. 96

సమాధిదర్శనమందువేడుకతో విచ్చేసిన వేలమందిభక్తులును శిష్యులునచ్చటనే బద్ధాంజలిపుటులై నిలచియుండిరి. 97

అంత్యేష్టి విధిని బాగుగాతెలిసిన సమర్థులైన ముగ్గురు పండితులు యథాశాస్త్రముగా శ్రీజీయర్‌స్వామి కంత్యకర్మను చేయించిరి. 98

సామాన్యముగా బదిరెండవనాడు సాయింత్రము విద్వాంసులచేతఁ దివ్యప్రబంధమారంభింపబడి పదమూడవనాడు సమాప్త మొనరింపఁబడుచుండును. 99

అట్లయినను మకరసంక్రాంతి ప్రతిబంధాధులేర్పడుట వలన భక్తులప్రార్థనచేత విలక్షణ విషయమగుటచేత నాతరువాత 100

కార్యకర్తలచేత నిరువదియవదివసము మొదలుకొని యైదు దినములు వైకుంఠోత్సవమేర్పాటు చేయబడినది. 101

12)

శ్రీరంగకాంచీముఖదివ్యదేశ
నివాసినస్సర్వవిదాంవరిష్ఠాః
శ్రీవాసుదాసాశ్రమమాగతాశ్శ్రీ
యదీశవై కుంఠమహోత్సవాయ. 102

అష్టోత్తరశతంబుత్వి । గ్వరాణాంవిదుషాం వృతమ్
సూరిదివ్యప్రబంధాది । పారాయణకృతేతదా 103

ఉచ్చైస్స్వరేణ పఠితుం చతురోఽపివేదాన్
తత్రోత్సవే చ విదుషాందశకంనియుక్తమ్
దివ్యప్రబంధపఠనాయ చ దివ్యదేశ
సంప్రాప్తసప్తదశకం విదుషాంనియుక్తమ్ 104

శ్రీభాష్యపారాయణసిద్ధయే ష
ణ్ణియోజితాస్తత్రవిదాంవరిష్ఠాః
ఉచ్చారణాయోపనిషద్విశేషాన్
పంచాపివిద్వత్ప్రవరా నియుక్తాః 105

భగవద్విషయాసాంత । పఠనాయదశర్త్విజః
విద్వద్వరానియుక్తాశ్చ । తస్మిన్నధ్యయనోత్సవే 106

గీతాభాష్యస్యపఠనే । త్రయోవిద్వద్వరాస్తథా
అష్టాదశరహస్యానా । మష్టాదశనియోజితాః 107

ఏవంపురాణరత్నాది । గ్రంథానాంపఠనాయచ
నియుక్తాఃపండితా । స్సర్వేవైకుంఠాఖ్యమహోత్సవే 108

శ్రీజీయరుస్వామి వైకుంఠోత్సవము కొఱకు శ్రీరంగముఁ గాంచిమొదలగు దివ్యదేశములలో నివసించిన సకల విద్వాంసులు శ్రీ వాసుదాసాశ్రమమునకు వేంచేసిరి. 102

అప్పుడు నాలాయిర దివ్యప్రబంధాది పారాయణమునకై నూటయెనిమిదిమంది విద్వాంసులైన ఋత్విక్కులు వరింపఁబడిరి. 103

అవైకుంఠోత్సవమందు నాలుగువేదములుచైచ్చస్వరముగాఁ బఠించుటకై పదిమందివేదపండితులు నియమింపఁబడిరి. నాలాయిరదివ్య ప్రబంధానుసంధానమునకై దివ్యదేశములనుండి వేంచేసిన పదినేడుమంది విద్వాంసులు నియమింపఁబడిరి. 104

శ్రీభాష్యపారాయణమునకై యాయుత్సవమున నాలుగురు విద్వచ్ఛ్రేష్ఠులు నియమింపఁబడిరి ఉపనిషత్పారాయణమునకై ఐదుగురు విద్వద్వరులు నియమింపఁబడిరి. 105

ఆయధ్యయనోత్సవమునందు భగవద్విషయము పూర్తిగ సేవించుటకై పదిమందిపండితఋత్విక్కులు నియమింపఁబడిరి. 106

శ్రీగీతాభాష్యపారాయణకు ముగ్గురు పండితులు నియమింప బడినారు. అటులనే యష్టాదశరహస్యముల సేవించుటకై పదునెనిమిది మంది పండితులు నియమింపబడినారు. 107

ఈవిధముగ శ్రీజీయరుస్వామి వైకుంఠ మహోత్సవమున శ్రీవిష్ణుపురాణము మొదలగు మహాగ్రంథముల పారాయణములకై సకలపండితులు నియమింపబడిరి. 108

ప్రాతస్త్వనేక సుజనాః పురుషాస్త్రియశ్చ
స్నాత్వాఽఽహ్నికం పరిసమాప్య సహస్రశస్తే
ప్రాప్యాక్రమం యతివరాధ్యయనోత్సవంతం
దృష్ట్వా సనందు రమితామలభక్తియుక్తాః 109

సర్వేపరిక్రమ్య సమాది మేతం
సమర్చ్యమాల్యాని యతీశ్వరస్య
దినేదినే చాంజలి బద్ధహస్తాః
వీధ్యుత్సవేసమ్మిళితా భవేయుః 110

వీధీసేవాహరేర్నిత్యం ప్రాతర్భోగాదనంతరమ్
కృతా సూరైర్విద్వాంశ్రేష్ఠైః। భక్తైర్భాగవతైస్సహ 111

(1) తత్రలక్ష్మీపతీ రేజే। నిత్యముక్తసమావృతః
వాసుదేవఇవానంతే। ఃరమేసంస్థిత స్స్వయమ్ 112

హరిసేవాం వహన్తస్తే। దాక్షిణాత్యాశ్చవైష్ణవాః
గజాశ్వసింహశార్దూల। గతిం ప్రాదర్శయన్ క్రమాత్ 113

తదుత్సవే పంచదినేషు తత్ర
న కేవలం సంయమినాయకస్య
మోక్షప్రమోదానుభవోజనానా
మపి శ్రితానా మభవత్తదానీమ్ 114

1] లక్ష్మీపతిః + రేజే—లక్ష్మీపతిరేజే—అనంతే—ఆకాశే, పరమేఽనంతె—
పరమపద ఇత్యర్థః—

ప్రాతఃకాలమునసే వేలకొలది సుజనులై నపురుషులు స్త్రీలు స్నానమొనర్చి తమ యనుష్ఠానముల దీర్చుకొని యాశ్రమమున కరుదెంచి యట్టి వైభవోపేతమైన శ్రీజీయరుస్వామి యధ్యయనోత్సవమును మితిలేని భక్తికలవారై సేవించి సంతసించిరి. 109

ప్రతిదినము శ్రీజీయరుస్వామి సమాధికి ప్రదక్షిణమొనర్చి మాలికల సమర్పించి యంజలిబద్ధహస్తులై శ్రీవీథ్యుత్సవమున జేరుకొనియుండెడివారు. 110

ప్రతినిత్యము ప్రాతఃకాలమున బాలభోగమైనపిమ్మట సకల పండితులతో భక్తులతో భాగవతోత్తములతో పెరుమాళ్ళ వీధిసేవ యొనర్పబడినది. 111

ఆ వీధిసేవలోనర్చారూపుడైన లక్ష్మీపతి పరమపదమందు నిత్యముక్తులతోగూడిన సాక్షాద్వాసుదేవునివలె భాసించెను. 112

దక్షిణాదినుండి వేంచేసిన శ్రీవైష్ణవులు పెరుమాళ్ళనెత్తుకొని క్రమముగ గజగమనమును, అశ్వయానమును, సింహగతిని, శార్దూలగమనమును ప్రదర్శించిరి. 113

ఆ వైకుంఠోత్సవమందైదుదివసములు పరమపదమందు శ్రీజీయరుస్వామికిమాత్రమే మోక్షానందానుభవము కాలేదు. ఆ యాశ్రమమున సేవించుకాలమున వారినాశ్రయించిన భక్తజనులకును మోక్షానందమేర్పడినది. పరమపదములోనున్నంతటియానందము కల్గినది. 114

తత్రాగతానామపిభోజనాయ
నచాస్తిసంఖ్యా న పదార్థలోపః
శ్రీవాసుదాసాశ్రమసర్వభాగా
స్త్వాసన్ తదా భోజనదివ్యశాలాః 115

అథర్త్విజాంతత్రతతుదక్షిణాఽపి
శ్రీసంయమీంద్రాధికతానురూపా
విద్వద్వరాణాంవినయేనదత్తా
తత్కార్యనిర్వాహకవర్గదక్షైః 116

ఆంధ్రప్రదేశమంత్రీచ హయగ్రీవార్య ఆగతః
తదుత్సవాగతానాంతు సహాయమకరోద్గతేః 117

శ్రీమద్యతీంద్ర విరహానలతప్యమానా
శ్శిష్యాశ్చ భక్తసుజనాస్సహితాస్సమంతాత్
తథ్యానయోగ్య మనఘం యతిమర్థినస్తే
తస్థు స్తదా జనితబాష్పనిరుద్ధనేత్రాః 118

అయం విచారోఽభవదేకదా తు
శ్రీమద్యతీశానవరస్య పూర్వమ్
గంభీరభావాద్హృదయస్థమేనం
ప్రకాశితం నైవ కదాఽపిలోకే 119

పూర్వాశ్రమీయపౌత్రస్తు। శ్రీమన్నారాయణభిధః
తేజస్వీ సర్వకార్యజ్ఞో। వర్తతే సంయమీశితుః 120

ఆ యాశ్రమమున భోజనమునకై వచ్చినవారికి సంఖ్యయే లేదు. అన్నాదిపదార్థములం లోపము కలుగలేదు. వాసుదాసాశ్రమము సర్వభాగములు భోజనశాలలుగా మారినవి. 115

పిమ్మట ఋత్విక్కులైన విద్వాంసులకు నా వైకుంఠోత్సవ కార్యనిర్వాహకులచె శ్రీ జీయరుస్వామి యధికారానుగుణముగా విశేషదక్షిణ వినయముగా నొసంగబడినది. 116

ఆంధ్రప్రదేశమంత్రియైన శ్రీహయగ్రీవాచార్యులు విచ్చేసి యుత్సవములోబాలుగొని యా యుత్సవమున కరుదెంచినవారు వెళ్ళుటకు బస్సు మొదలగు ప్రయాణసౌకర్యముల గలిగించిరి. 117

ఆసమయమున శ్రీజీయరుస్వామివారి విరహానలముచే బాధపడుచున్న వారిశిష్యులు సుజనులైన భక్తులు వారందరును కలిసి శ్రీ జీయరుస్వామి స్థానము నకుయోగ్యుడైన నిర్దోషుడైన జీయరును కోరుచున్నవారై యాసమయమున కన్నీరుతోనిండిన నేత్రములు కలవారగుచు నిలచియుండిరి. 118

ఈలాటివిచారము శ్రీమన్నారాయణజీయరుస్వామికి పూర్వమందొకనాడు కలిగినది కానిగంభీరస్వభావము కలవాడగుట వలన హృదయమందున్నవిషయము లోకమందెప్పుడు ప్రకటింపలేదు. 119

శ్రీజీయరుస్వామికి పూర్వాశ్రమ సంబంధమైన ద్వితీయ పుత్రునికుమారుఁడు (మనుమడు) శ్రీమన్నారాయణాచార్యుఁడను పేరుకలిగి తేజోవంతుఁడై సర్వకార్యముల నెఱింగినవాడుకలడు. 120

(1) పౌత్రం క్వచి త్స్వపదదక్ష మవేక్ష్య దూరా
న్నారాయణాభిధయతిర్నిజనామ యుక్తమ్
మోదాన్వితోఽభవ దహీన గుణానుషక్తం
రామానుజార్యమివ యామున సంయమీంద్రః 121

వాచా జగాద న చ తం నవయౌవనాఢ్యం
స్వీకర్తు మాశ్రమ మముం పురతస్తురీయమ్
పశ్చాత్తథైవ భవితేతిచ నిశ్చికాయ
సంకల్ప ఏవహి సతాం సకలార్థకారీ 122

శ్రీమన్నారాయణాఖ్యః ప్రథితయతివరో లోకరక్షైకదీక్షః
గోపాలాచార్య మేవం రహసి కథ యతి స్మాత్మ సంస్థంవచభావమ్
తం శ్రుత్వాఽసౌ బభాషే భవతు, సునియమస్త్వాశ్రమోఽయం
తురీయః
శ్రీభాష్యాది ప్రబంధాధ్యయన విధిపరస్యాస్య పశ్చాత్తథేతి 123

శ్రీమద్యతిర్విజయవాడపురే సభాయాం
శ్రీభాష్యమాశ్రితపతే నిజపౌత్రకాయ
ప్రారభ్యశిష్టమవబోధయ చేతి తత్ర
గోపాలవర్య మవదత్కరుణార్ద్రదృష్టిః 124

శ్రీమన్నారాయణార్యేణ గోపాలాచార్యసన్నిధౌ
పఠితాని చ కావ్యాని న్యాయశాస్త్రవిశేషతః 125

అష్టాదశరహస్యాని పఠితానిచ ధీమతా
గీతాభాష్యమధీతంచ శ్రీభాష్యంసేవ్యతేఽధునా 126

(1) అహీనగుణానుషక్తమ్—అధికగుణానుషక్తమ్—శేషగుణానుషక్తమ్

శ్రీమన్నారాయణజీయరుస్వామి తమ నామముతో గూడి యున్న గొప్పగుణములుగలిగిన శేషుని గుణములతోగూడిన తమ పౌత్రుని యొకసారి దూరము నుండియే శ్రీరామానుజాచార్యుని యామునము నింద్రుడువలె స్వీయపదవికి దక్షునిగా జూచి సంతోషమును కలిగియుండెను. 121

నవయౌవనముతో గూడిన యీపౌత్రుని తమముందు సన్యాసాశ్రమమును స్వీకరింపుమని నోటితోననలేదు. తమతరువాత తామనుకున్నట్లే కాగలదు- సన్యాసాశ్రమమును స్వీకరించగలడని నిశ్చయించెను. సత్పురుషుల సంకల్పమే సకలార్థముల జేయును గదా ! 122

శ్రీమన్నారాయణజీయరుస్వామి తమ మనస్సులోనున్న యీ భావమును రహస్యముగ గోపాలాచార్యులవారితో ననెను. వారు మంచినియమముగల యీ యాశ్రమము శ్రీభాష్య సేవనమైనతరువాత యతులనే కాగలడనిరి. 123

శ్రీమన్నారాయణజీయరుస్వామి విజయవాడలో నుభయ వేదాన్తసభయందు తమనాశ్రయించిన పౌత్రుడైన శ్రీమన్నారాయణాచార్యునకు దయాదృష్టి గలవారై శ్రీభాష్యమారంభించి మిగత శ్రీభాష్యమును మీరుసాయించుడని యచ్చట శ్రీగోపాలాచార్యులతో నుడివిరి. 124

శ్రీగోపాలాచార్య సన్నిధిలో శ్రీమన్నారాయణాచార్యునిచే కావ్యములు విశేషముగా న్యాయశాస్త్రము చదువబడినవి. 125

బుద్ధిమంతుడైన యీ శ్రీమన్నారాయణాచార్యునిచే అష్టాదశరహస్యములు సేవింపబడినవి. గీతాభాష్యము సేవింపబడి యిప్పుడు శ్రీభాష్యము సేవింపబడుచున్నది. 126

ఆచార్యపదయోగ్యోఽపి తురీయాశ్రమ మాశ్రితుమ్
శ్రీమన్నారాయణాచార్య స్స్వందేహవిషయోఽభవత్ 127

గోపాలాచార్యముఖ్యై రనుమతవిభవో బుద్ధిమాన్ కార్యదక్ష
శ్శ్రీమన్నారాయణార్యోనవయువకవరోఽప్యాశ్రమం తం తురీయమ్
స్వీకర్తుం సంశ్రితానాం యతివరవిరహాదార్తిమాలోక్య హృష్టః
స్వాత్మన్యాలోచ్య చక్రే మతి మనఘధియ స్స్వార్థసంత్యాగినస్స్యః 128

శ్రీవేంకటాద్రిశిఖరస్థయతిః కనీయా
నాగత్యబాలక మముం పరితోఽభివీక్ష్య
శాటీంత్రిదండకమదాత్కరయోస్స్వకీయం
శ్రీమద్యతీంద్రపదవీ పరిపోషణాయ 129

మహాభూతపురింగత్వా శ్రీరామానుజసన్నిధౌ
శాస్త్రప్రోక్తవిధానేన స్వీకుర్యాదాశ్రమం యతేః 130

యతిరాజయతిస్తత్ర దద్యాదాశ్రమమాదరాత్
ఇత్యుక్త్వా స యతి ర్ధ్యాయః ప్రాప తం వేంకటాచలమ్ 131

ఆకర్ణ్యతద్వచనమాశ్రితభక్తవర్గాః
హర్షధ్వనిం సదసిచక్రురనేకవారమ్
వర్షాగమే జలదనిస్వనమాకలయ్య
కేకారవం ప్రముదితాశ్చ యథా మయూరాః 132

శ్రీమన్నారాయణాచార్యులవారాచార్యపదవికి యోగ్యుడై
నను తురీయాశ్రమమును స్వీకరించుటకు (నవయువకుడగుటచే)
సందేహస్పదుడయ్యెను. 127

శ్రీగోపాలాచార్యులు మొదలగు పెద్దలచే సమ్మతింపబడిన
వైభవముగలిగి బుద్ధిగలిగిన కార్యదక్షుడైన శ్రీమన్నారాయణా
ఛార్యుడు శ్రీజీయరుస్వామి విరహమువలన బాధపడుచున్న
శిష్యులయార్తి నవలోకించి సంతోషించి తన మనస్సులో నాలో
చించి సన్యాసస్వీకారమునకు నిశ్చయించుకొనెను. నిర్దోషమైన
బుద్ధికలవారు స్వార్థత్యాగులయ్యెదరు — 128

తిరుమలలో వేంచేసియున్న చిన్నజీయరుస్వామివారు
వచ్చి యీ బాలకుని యన్నివిధముల విచారించిచూచి శ్రీజీయరు
స్వామి వారి మార్గమును పోషించుటకై శ్రీమన్నారాయణా
చార్యుని హస్తములకు తమశాటిని త్రిదండము నొసంగిరి. 129

శ్రీ పెరుంబూదూరుకి వెళ్ళి భగవద్రామానుజ సన్నిధిలో
శాస్త్రోక్తవిధానముగా సన్యాసాశ్రమము స్వీకరింపవలయును.
130

అచ్యుతయతిరాజజీయరుస్వామి యాదరణతో సన్యాసాశ్రమ
మొసంగగలరని పలికి శ్రీతిరుమలకు వేంచేసిరి. 131

శిష్యులైన భక్తవర్గములావాక్యమునువిని వర్షాకాలమందు
మేఘధ్వనిని విని సంతోషించిన నెమళ్ళ కేకారవమునువలె సభ
యందనేకమారులు హర్షధ్వనినొనరించిరి. 132

శ్రీవాసుదాసాశ్రమభూమిభాగే
స్థలం గృహీతం సువిశాల మేవం
బృందావనం తత్ర వినిర్మితుం హా
సద్భక్తవర్గై ర్ధనసంచయేన 133

శ్రీమద్యతీంద్రపద సంశ్రితదాసవర్గాః
తదీయగ్రహద్వయ వినిర్మితయే చ సిద్ధాః
దాతుం ధనం పరమభక్తజనా స్తదీయం
దివ్యాలయం రచయితుం కుతుకాత్ప్రవృత్తాః 134

నారాయణార్యో నవయౌవనాఢ్య
శ్రీమన్మహాభూత పురీ మవాప్య
యతీంద్రకారుణ్యవశా త్తదానీ
మవాప దివ్యాశ్రమ మంతిమం తమ్ 135

స్వీకృత్య భక్త్యా విధినాతురీయం
దివ్యాశ్రమం స్వార్థ మపోహ్య హృష్టః
శ్రీమత్పదాఢ్య శ్రితభాగధేయః
నారాయణార్య స్తరుణోఽపి ధీరః 136

కాషాయశ్రీవిలసితతనుం హస్తసక్తత్రిదండం
కంబుగ్రీవం కమలనయనం దీప్యమనోర్ధ్వపుండ్రమ్
దృష్ట్వా సర్వే తమితి గణయంతిస్మ భూయ స్త్రిదండీ
శ్రీమన్నారాయణయతివరః ప్రాప్తవాన్ కిం యువత్వమ్ 137

అప్పుడు భక్తవర్గముచే ప్రోగుచేయబడిన ధనముచే వాసుదాశ్రమమునకు సమీపముగానున్న విశాలమైన స్థలము ★బృందావన నిర్మాణమునకై స్వీకరింపబడినది. ఆశ్చర్యము కదా ! 133

శ్రీమన్నారాయణజీయరుస్వామి శ్రీపాదము లాశ్రయించిన దాసవర్గములు శ్రీమన్నారాయణజీయరుస్వామివారి మూలవిగ్రహమును, ఉత్సవవిగ్రహమును చేయింయిచుటకు దివ్యాలయ నిర్మాణమునకును ద్రవ్యమొసంగసిద్ధపడిరి. 134

నూత్నయవ్వనముగల నారాయణాచార్యులు శ్రీపెరంబూదూరునకువెళ్ళి ఆసమయమున శ్రీరామానుజుల కృపవలన నట్టి నాలుగవదియైన దివ్యాశ్రమమును (సన్యాసాశ్రమమును) పొందెను. 135

శ్రీమన్నారాయణాచార్యుఁడు యువకుండైనను ధైర్యము కలవాడుకావున నాశ్రితులయదృష్టమువలన భక్తిచే శాస్త్రవిధిగ సన్యాసాశ్రమమును స్వీకరించి సంతసించెను. 136

కాషాయకాంతిచేబాసిల్లుచున్న శరీరముకలిగి, చేతితోబట్టుకొనిన త్రిదండముకలిగి, శంఖమువంటికంఠము, కమలములవంటినేత్రములుకలిగి, విలచిల్లుచున్న నూర్ధ్వ పుండ్రమునుగలయువకుఁడైన యా శ్రీమన్నారాయణాచార్యుని జూచియందరూ శ్రీమన్నారాయణజీయరుస్వామిమరల యౌవనము నొందినాదా యని యనుకొనిరి. 137

---

★శ్రీవైష్ణవజీయరుల దివ్యశరీరమును జాగ్రత్త పరిచెడి స్థానమును బృందావనం అంటారు, అదే వారి ఆలయం.

శ్రీమన్నారాయణరామా
నుజయతిస్థానగతోయతిప్రవరః
అభినవతన్నామకోఽయం
దీపాదుత్పన్నదీపవ ద్భాతి 138

కాషాయచేలాంచితదివ్యగాత్రో
త్రిదండహస్తోలసదూర్ధ్వపుండ్రః
పితామహస్యా పరరూప మాయయా
నారాయణశ్రీపదపూర్వకోఽయమ్ 139

శ్రీమన్నారాయణార్యోవిధిప దథ తురీయాశ్రమం ప్రాప్య సద్భ్యో
శ్రీమన్నారాయణాఖ్యాన్వితయతిలకస్థాన ఆదిష్టమూర్తిః
తత్తుల్యం రూపమాప ప్రకటితవిభవస్సర్వలోకస్య తస్మా
దాదేశస్థానివత్వాదితిహినయ మిమం శబ్దశాస్త్రం బ్రవీతి140

శ్రీమద్విశాలహృదయాద్యతిసార్వభౌమా
దేశాంతరే తరుణసంయమినాయకేఽస్మిన్
శాంత్యాదిసద్గుణగణాఃపరితోవిరేజుః
కార్యే తు కారణగుణాః ఖలు సంక్రమన్తే 141

శ్రీమన్నారాయణాభిఖ్య । యతిసంకల్పితాః ఖలు
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాస్తు । త్రయశ్శిష్టాస్తదాఽభవన్ 142

స్వాధ్యాయజ్ఞానయజ్ఞస్తు । షడుత్తరశతాన్వితః
వేంపాడుపురమధ్యేతు । వైభవేన కృతోఽభవత్ 143

శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వామి స్థానమునొంది యది యేనామము కలిగిన యీ శ్రీమన్నారాయణాచార్యుఁడు దీపమువలన బుట్టినదీపమువలె భాసించుచున్నాడు 138

కాషాయవస్త్రముచేనలంకరింపఁబడిన దివ్యశరీరము కలిగి త్రిదండము హస్తమునఁగలవాడయి ఏలసిల్లుచున్న నూర్ధ్వపుండ్రములుగల యే శ్రీమన్నారాయణాచార్యుఁడు పితామహుఁడైన శ్రీమన్నారాయణజీయరుస్వామి రెండవరూపమునొందెను. 139

శ్రీమన్నారాయణాచార్యుఁడు తరువాత తురీయాశ్రమము నొంది యండజీచే శ్రీమన్నారాయణజీయరు స్థానమందు నియమింపఁబడినవాడై సకలలోకమునకు వెల్లడింపబడినవైభవముకల వాడై శ్రీమన్నారాయణజీయరుస్వామితోసమానరూపమునొందెను అందువలన నొంయక్షరస్థానమందాదేశముగా వచ్చినయక్షరము దానితోసమానయోగ్యతకలదని శబ్దశాస్త్రమునుడువుచున్నది 140

శ్రీకరమైవిశాలహృదయముగల జీయరుస్వామికి నొకరంతరము కలిగినఁ (పుత్రునికుమారుఁడైన) ఈయువకుండైనజీయరుస్వామియందు శాంత్యాదిసద్గుణములంతట ప్రకాశించినవి. కారణగుణములు కార్యమందు సంక్రమించునుకదా? 141

శ్రీమన్నారాయణజీయరుస్వామి సంకల్పించిన స్వాధ్యాయజ్ఞానయజ్ఞములు మూడుమిగిలియుండెనుకదా? 142

నూటయాఱవ స్వాధ్యాయజ్ఞానయజ్ఞము వేంపాడనే గ్రామములో వైభవోపేతముగా నొనరింపఁబడినది 143

వేంకటాద్రియతీశస్య । మశేతత్పర్యవేక్షణాత్
ఋత్విగ్భిః పండితై స్స్వరై వ । స్వప్రాహ్నికవిధానతః 144

సప్తోర్ధ్వ శతసంఖ్యాక । స్వాధ్యాయజ్ఞానయజ్ఞకః
కృతశ్చ వైభవేనైవ। క్షేత్రే శ్రీపతినామకే 145

శ్రీవేంకటాద్రిశిఖరేచరమోఽపియజ్ఞః
ప్రారబ్ధసర్వవిభవోఽభవదార్యమిత్రైః
సిద్ధార్థిఫాల్గుణవళక్షదశే ప్రమోదాత్
సత్పంచమీతిథియుతే బుధవాసరే చ 146

పూర్వంయథాయతిపతౌసతితత్రలక్ష్మీ
నారాయణక్రతువరే విభవోబభూవ
తస్మా ద్విశేషవిధినా కరణే ప్రవృత్తా
స్వాధ్యాయయజ్ఞవిధినిర్వహణే నియుక్తాః 147

సమప్రదేశే దృఢలోహపత్రై
శ్శాలావిశాలా రచితా స్సమంతాత్
కుండై రనేకైః పరిశోభమానాః
యజ్ఞాన్వితం వ్యంజతి వైభవం తత్ 148

వృషాద్రినాథంక్రతుమేతమద్భుతం
దిదృక్షవోఽనేకజనా స్సమాయయుః
యతీశసంకల్పితపూర్తయేక్రమా
దుపస్థితాః పంచసహస్రఋత్విజః 149

నూటయేడవ స్వాధ్యాయజ్ఞానయజ్ఞము తిరుపతిక్షేత్రమున శ్రీతిరుమల చిన్నజీయరుస్వామి మఠమున వారియధ్వర్యమున సప్తాహ్నికవిధానముగా ఋత్విక్కులచే పండితులచే మహావైభవముగా నొనరింపఁబడినది. 144

కొనసాగిన నూటయెనిమిదవ స్వాధ్యాయజ్ఞానయజ్ఞము తిరుమలపైన పెద్దలందఱిచేత పార్థివనామ సంవత్సర ఫాల్గుణశుక్ల పంచమీ బుధవారమందు నారంభింపఁబడి సకలవైభవములు కలదాయెను. 145

స్వాధ్యాయజ్ఞానయజ్ఞ కార్యనిర్వహణమునందు నియమింపబడిన పెద్దలు పూర్వము శ్రీజీయరుస్వామివారు వేంచేసియుండఁగా లక్ష్మీనారాయణ క్రతువునందేవిధమైనవైభవము జరిగియుండెనో దానికంటెవిశేషవైభవమొనరింప సిద్ధపడిరి 146

సమప్రదేశమున దృఢమైనటిన్‌రేకులచే విశాలమైన యజ్ఞశాలలు నిర్మింపఁబడినవి. అవి యంతట హోమకుండములచేఁ బ్రకాశించుచున్నవై యజ్ఞమునకుసంబంధించిన వైభవమును ప్రకటింపజేయుచున్నవి. 147

శ్రీవేంకటేశ్వరుని మఱియుయద్భుతమైన యీయజ్ఞమును సేవించకోరికగలిగిన యనేకజనులు విచ్చేసిరి క్రమముగ శ్రీజీయరుస్వామిచే సంకల్పింపబడిన స్వాధ్యాయజ్ఞానయజ్ఞపూర్తికై యైదువేలఋత్విక్కులుపస్థితులైరి 148

ఆస్వాధ్యాయజ్ఞానయజ్ఞసమయమందుకార్యకర్తలందరిచేత శ్రీజీయరుస్వామి ఛాయాపటమునుముందుంచుకొని తమతమ పారాయణహవన నిర్వహణాదికార్యమంతయు భరతునిచే శ్రీరామపాదుకలముందు రాజ్యకార్యమువలె నిర్వహింపఁబడెను. 149

ఛాయాపథంయతిపతేః పురతో నిధాయ
స్వంస్వంవిధాన మఖిలంక్రియతేస్మ సర్వైః
స్వాధ్యాయయజ్ఞసమయే భరతేనరామ
శ్రీపాదుకాగ్రఖవరాజ్యవిశేషకార్యమ్ 150

సర్వం కార్యం హవనసమయే వీక్ష్యతన్నిర్వహన్తం
తస్మిన్ యజ్ఞే త్వభినవయతిం మేనిరేప్రేక్ష్య కేచిత్
శ్రీమన్నారాయణయతివరః ప్రాప్యవై కుంఠదేశం
ప్రాప్తోద్రష్టుం తరుణితతను స్స్వస్యతంకిన్ను యజ్ఞమ్ 151

పూర్వంప్రభాతాద్వృషభాద్రినాథం
సంసేవ్యయజ్ఞం ప్రవిశన్తి నిత్యమ్
సర్వర్త్విజో యాజ్ఞిక దీక్షితాస్తే
వేదాదిపారాయణ దీక్షితాశ్చ 152

దివ్యప్రబంధాధ్యయనేరతానాం
శ్రీవేంకటాద్రిః ప్రతినిస్వనేన
సమ్మోదమావేదయతీవనిత్యం
స్వాధ్యాయ విజ్ఞానమయే చ యజ్ఞే 153

అఖండనామస్మరణం చ భక్తైః
కృతంచ సప్తాహ్నికదీక్షయాత్ర
మఠేషు సత్రేషు చ భోజనస్య
వ్యవస్థితి స్తత్రకృతాఽఽదరేణ 154

తిరుపతి తిరుమలదేవా
స్థానిక నిర్వాహకీయవర్గోఽయమ్
అష్టోత్తరశతేయజ్ఞే
సహాయ మకరోత్సర్వతోముఖేన 155

ఆయజ్ఞమందు హవనసమయమున సర్వకార్యములఁ జూచి నిర్వహించుచున్న నూతనజీయరునుగాంచి కొందఱు శ్రీమన్నారాయణ జీయరుస్వామియే వైకుంఠ ప్రదేశముచేరి యౌవనమునొందిన శరీరముకలవారై తమయజ్ఞము నవలోకించుటకై విచ్చేసినారా? యేమియని తలంచిరి- 150-51

యజ్ఞదీక్ష నొందిన యాఋత్విక్కులు పారాయణదీక్షనొందిన పండితులును నిత్యము ప్రభాతకాలమునకుఁ బూర్వమే శ్రీవేంకటేశుని సేవించుకొని యజ్ఞములో ప్రవేశించుచుండిరి. 152

ఉచ్చైస్స్వరముగా దివ్యప్రబంధానుసంధానముఁ జేయువారి, ప్రతిధ్వనిచే శ్రీ వేంకటాచలము స్వాధ్యాయజ్ఞానయజ్ఞమందు సంతోషమును దెలుపుచున్నదానివలెనుండెను- 153

ఆయజ్ఞమున భక్తులచే నేడురోజుల దీక్షగా నఖండ నామసంకీర్తనము గావింపఁబడినది - యజ్ఞమున మఠములందు సత్రములందు వచ్చినవారందరికి భోజనవ్యవస్థ యాదరణతోఁ జేయఁబడినది- 154

తిరుపతి తిరుమల దేవస్థాన నిర్వాహక వర్గము శ్రీజీయరు స్వామి యీయజ్ఞమందు అన్నివిధముల సహాయమొనర్చెను 155

ఆంధ్రప్రదేశాప్పక మేళనంచ
విదాంసభా భారత రాష్ట్రగాణామ్
సంకల్పితం యద్యతి శేఖరేణ
నిర్వర్తి తంత ద్వృషశై లయజ్ఞే 156

వీధ్యుత్సవేషు వృషశైల పతేర్విలాస
మాలోక్య యజ్ఞ సమయాగత భక్తవర్గాః
సమ్మోదమాపు రనవద్య గుణత్రిదండి
శ్రీమద్యతీంద్ర విభవం మనసా స్మరన్తః 157

ఋత్విగ్వరాణామపిపండితానాం
మార్గవ్యయం రూప్యశతం తదానీమ్
దదుస్తథా యజ్ఞ సమాప్తి కాలే
తద్యజ్ఞ నిర్వాహక వర్గముఖ్యాః 158

సంకల్పితం యత్సకలం తదాసీత్
శ్రీసంయమీంద్రేణ హరింగతేన
నకోఽపిలోపోఽభవ దత్ర యజ్ఞే
ఏకో హి లోపో యతిశేఖరస్య 159

గోపాలాచార్యముఖ్యాస్సవనకరణినిర్వాహకాః శ్రీత్రిదండి
శ్రీమన్నారాయణాఖ్యాన్వితయతివరసంప్రీతయే యజ్ఞమేవం
కృత్వాసర్వం సమాప్య ప్రథిత వృషభశైలేశపాదాబ్జయుగ్మం
నత్వా ప్రీత్యాచ జగ్ముర్నిజనిజ నిలయానార్యసంశ్లాఘ్యమానాః
160

శ్రీవేంకటాచలమున జరిగిన యీయజ్ఞమందు నాంధ్రప్రదేశార్చక సమ్మేళనము, అఖిలభారత విద్వత్పరిషత్తు, మొదలైనది యేదియేది శ్రీజీయరుస్వామిచేత సంకల్పింపఁబడెనో నయ్యది నిర్వహింపఁబడినది. 155

వీధ్యుత్సవములందు శ్రీవేంకటేశుని విలాసము నవలోకించి యజ్ఞసమయమున వచ్చిన భక్తులందఱు నిర్దోషమైన గుణములుగల త్రిదండి శ్రీమన్నారాయణ జీయరుస్వామి వైభవమును మనస్సుతో స్మరించుచున్నవారై సంతోషమునొందిరి. 156

యజ్ఞనిర్వాహకవర్గములో ముఖ్యులైన పెద్దలు యజ్ఞసమాప్తికాలమున - ఋత్విక్కులకు పండితులకునుమార్గవ్యయమును ప్రతివారికి నూరురూపాయిలు దక్షిణ నొసంగిరి. 157

పరమపదములో శ్రియఃపతినిజేరిన శ్రీజీయరుస్వామిచే నేది సంకల్పింపఁబడినదో యదియంతయు యజ్ఞసమయమందు జరిగెను. ఏదియులోపముకాలేదు. శ్రీజీయరుస్వామి వేంచేసియుండకపోవుటమేలోపము— 158

ఈవిధముగ శ్రీగోపాలాచార్యులు మొదలగు యజ్ఞనిర్వాహకులు శ్రీమన్నారాయణజీయరుస్వామి ప్రీతికై యజ్ఞమొనరించి సత్త్వము సమాప్తిచేసి లోకప్రసిద్ధమైన శ్రీవేంకటేశునిపాదారవిందయుగళమును నమస్కరించి యాదృలచే నభినందింపబడుచున్నవారై తమతమగృహములగురించి వెళ్ళిరి. 159

బాలత్రిదండియైన శ్రీమన్నారాయణ జీయరు నడిగడ్డపాలెం వాసుదాసాశ్రమమును ప్రవేశించి సంతోషముకలవారై మతల పితామహులైన శ్రీమన్నారాయణ జీయరుస్వామివారి పాదయుగ్మమందు కైంకర్యసక్తులయ్యెను. 160

బాలత్రిదండీ నడిగడ్డపాలెం
శ్రీవాసుదాసాశ్రమమేత్యహృష్టః
పితామహశ్రీపదపద్మయుగ్మ
కైంకర్యసక్తో విరరాజ భూయః 161

శ్రీమన్నారాయణ రామా
నుజ సంయమినాయకోఽధునానిత్యే
పరమే వ్యోమ్ని స్వార్త్యే
శ్రీపతి పాదాబ్జసేవనా జ్జయతు 162

శ్రీమన్నారాయణయతివరో వ్యోమ్ని దివ్యేస్థితోఽపి
స్వార్చారూపే ప్రథితవిభవః పాలయేద్దాసవర్గమ్
తత్తైంకర్యప్రణిహితధియాం నైవ లోపోఽస్తి లోకే
ముక్తాస్సర్వే బహుతనుభృతస్సత్యకామాభవేయుః 163

శ్రీమచ్ఛబ్దవిశేషపూర్వవిలసన్నారాయణాఖ్యో యువా
భూయస్తాం స్వపితామహస్సపదవీ మాశ్రిత్య నూత్నో యతిః
వేదాన్తద్వయ విస్తృతిం ప్రకురుతా దాసేతుశీతాచలం
శ్రీమన్నాథమునే రనంతర మపిశ్రీయామునార్యో యథా 163

ఆంధ్రప్రదేశే నడిగడ్డపాలెం
యతీశ్వరాచార్యపరంపరేణ
శ్రీవైష్ణవశ్రీవిభవాభివృద్ధ్యై
బోభూయతాం భారతభూమిభాగే 164

సిద్ధార్థివర్షవరఫాల్గుణ కృష్ణపక్షే
సత్వంచమీభృగుదినే సుజనైక మాన్యమ్
శ్రీమత్త్రిదండియతివర్య చరిత్రమేతత్
భక్త్యాఽలిఖత్స్వరసకృష్ణ శతావధానీ 165

ఇతి శ్రీమత్సదాచార్యకృపాలబ్ధసారస్వతస్య శ్రీకృష్ణమాచార్య శతావధానినః కృతిషు గురువంశమహాకావ్యేషు షష్ఠసర్గ ద్వితీయ భాగః సమాప్తః

ఓం తత్సత్ కృష్ణార్పణమస్తు

శ్రీమన్నారాయణజీయరుస్వామి యిపుడునిత్యమైన పరమ పరమపదమందు స్వాచార్యులతో కలసి శ్రియఃపతి పాదాబ్జముల యందుకైంకర్యపరులై విజయమునొందుదురుగాత! 161

శ్రీమన్నారాయణజీయరుస్వామి పరమపదమందు వేంచేసి యున్నను లీలావిభూతితో దమ యర్చారూపమందు ప్రకటింప బడిన పై భవముగలవారై దాసవర్గమును రక్షించగలరు. ఆస్వామి కైంకర్యము నందుంచిన మనస్సుగలవారికి లోకమున నేలాటిలోప ముండదు. ఎందుకనగా ముక్తులందరు ననేకశరీరములు కలవారై సత్యసంకల్పులయ్యెదరు కదా? 162

యువకుడైన శ్రీమన్నారాయణ నామముగల నూతన జీయరుస్వామి మళ్ళియట్టి తమపితామహులమార్గమునాశ్రయించి సేతువుమొదలుకొని హిమాచలమువరకు శ్రీమన్నాథముని యనంతరము శ్రీయామునాచార్యులవలె నుభయవేదాన్తవ్యాప్తిని జేయుగాత! 163

భారతభూమిభాగమైన యాంధ్రప్రదేశమందు నడిగడ్డ పాలెము యతీశ్వరాచార్యపరంపరచేత శ్రీవైష్ణవ సంపదయొక్క యభివృద్ధికై విశేషముగానగుగాత! 164

సరస కవియైన కృష్ణమార్యశతావధాని సిద్ధార్థినామసంవత్సర ఫాల్గుణకృష్ణపంచమీ శుక్రవారమున సుజనులచే ముఖ్యముగా గౌరవింపదగిన శ్రీమత్త్రిదండి శ్రీమన్నారాయణరామానుజజీయరుస్వామి పవిత్రజీవితచరిత్రను భక్తితో వ్రాసెను. 165

ఇది శ్రీమత్పదాచార్యకృపాలబ్ధసారస్వతుడగు శ్రీకృష్ణమాచార్య శతావధాని కృతులందు గురువంశమహాకావ్యమున నారవ సర్గము ద్వితీయభాగము.

## శ్రీ జీయరు స్వామి వారి తనియన్

శ్లో॥ వేదాంతద్వయ తత్త్వజ్ఞం మంత్రమంత్రార్థదం గురుం।
శ్రీమన్నారాయణాచార్య రామానుజ యతిం భజే॥

## తిరునక్షత్ర తనియన్

శ్లో॥ ఉత్తరాభాద్ర నక్షత్రే శ్రావణే సౌమ్యవత్సరే।
ఆవిరాసీద్గురు శ్శ్రీమన్నారాయణ యతీశ్వరః॥

## తీర్థ తనియన్

శ్లో॥ అబ్దే సిద్ధార్థ్యభిఖ్యే వింశతి దినమణౌ చాపరాశిం సితాయాం।
ద్వాదశ్యాం పుణ్యతిథ్యాం దినకరదివసే కృత్తికాతారకాయాం।
శ్రీమద్వేదాద్వ సంస్థాపన పటుధిషణః సర్వశాస్త్రార్థవేత్తా।
శ్రీమన్నారాయణార్యో యతిపతి రతులః ప్రాప నిత్యాం విభూతిమ్॥

## మంగళశ్లోకము

శ్లో॥ విశిష్టాద్వైత సిద్ధాన్త ప్రచారైక విహారిణే
శ్రీమన్నారాయణాచార్య స్వామినే నిత్యమంగళమ్॥
శ్లో॥ యావద్భారత సంపూజ్య చరణాయ మహాత్మనే
శ్రీమన్నారాయణాచార్య యతిరాజాయ మంగళమ్॥

ఓం తత్సత్

Accn. No. 5592